PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 42 | విజయవాడ, గురువారం 12 సెప్టెంబర్ 2024 | 10 + 8 పేజీలు : 5.50

Vol No | Vijayawada, Thursday 12 September 2024 | Rs

ఉధృతంగానే గోదావరి

- భద్రాచలం వద్ద 48.4 అడుగులు
- ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

3

రాజ్ కుమార్ పాల్ హ్యాట్రిక్

- ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో భారత్

10

ఎకరాకు రూ.పది వేలు

- కౌలు రైతులకూ నష్టపరిహారం • 17లోగా విధివిధానాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు • ఏలేరు, కొల్లేరు ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి- ఏలూరు, కాకినాడ ప్రతినిధులు

వరద ముంపునకు గురై నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ఆదుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వరికి ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. కౌలు రైతులకూ పరిహారం అందజేస్తామని ప్రకటించారు. వరద ముంపునకు గురైన ఏలూరు జిల్లాలోని కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు ప్రాంతాలను బుధవారం ఆయన హెలికాప్టర్ నుంచి ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. కాకినాడ జిల్లాలో ఏలేరు ముంపునకు గురైన కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో పర్యటించారు. వరద నీటిలో జెసిబిపై ప్రయాణించి బాధితులు, రైతులను పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా వరద నీటిలో మునిగిపోయిన గణేశుల బాబూరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఏలూరులోని సిఆర్‌రెడ్డి కాలేజీ ఆడిటోరియంలో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద బాధితులతో ఏర్పాటు చేసిన ముఖాముఖీలో పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామన్నారు. వరికి ఎకరాకూ రూ.10 వేల పరిహారం అందిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ సాగులో 70 శాతం మంది కౌలురైతులే ఉన్నారని తెలిపారు. కౌలు రైతులపై గతంలో మంత్రి మండలి సమావేశంలో చర్చించామన్నారు. పెట్టుబడి పెట్టిన కౌలురైతులకే పంట నష్టపరిహారం అందిస్తామని, వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని అన్నారు. దెబ్బతిన్న పంటలకు, పశువులకు, ఉద్యాన పంటలకు, ఇళ్లకు నష్టపరిహారానికి సంబంధించిన విధివిధానాలు ఈ నెల 17వ తేదీలోపు ప్రకటిస్తామన్నారు. కృష్ణా నదికి ఊహించని వరద వచ్చిందని,గత ప్రభుత్వ తప్పిదాల వల్ల బుడమేరు ఉప్పొంగి ప్రజలు కష్టాలు పాలయ్యారని తెలిపారు. ఒకవైపు బుడమేరు ఆక్రమణలు, మరోవైపు గడిచిన ఐదేళ్లలో డ్రెయిన్ల మరమ్మతులు, కాల్వలు తవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. వైసిపి నాయకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే ఇంత పెద్ద ఎత్తున వరద వచ్చిందని తెలిపారు. తాను బురదలో దిగాను కాబట్టే అధికారులు దిగారని, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని పేర్కొన్నారు. పరదాలు కట్టుకునే వ్యక్తి కూడా మనల్ని చూసి బురదలో దిగారని, ఒక్కరోజు తిరిగి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు.

కాకినాడ జిల్లా రాజుపాలెంలో జెసిబిపై చంద్రబాబు

పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో కొత్తవి నిర్మిస్తాం

పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో కొత్తవి నిర్మిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. వరదల్లో నష్టపోయిన ఇంటికి, వంట సామగ్రికి కలిపి రూ.10 వేలు, కొత్త బట్టలు ఇస్తామని తెలిపారు. తోపుడు బండ్లు, ఆటోలకు, రిక్షాలకు రూ.10 వేల చొప్పున సాయం అందిస్తామని ప్రకటించారు. పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు అవసరమైతే ఎరువులను ఉచితంగా అందిస్తామన్నారు. ఏలేరు ఆధునీకరణను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఏలేరు కాలువ అభివృద్ధికి తమ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటివరకు 65 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని తెలిపారు. ఉప్పుటేరుపై రెగ్యులేటర్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

100 % విద్యుత్ పునరుద్ధరణ : మంత్రి గొట్టిపాటి రవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను 100 శాతం పునరుద్ధరించినట్లు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సహాయక చర్యల్లో విద్యుత్ సంస్థల సిబ్బంది అవిశ్రాంత కృషి ప్రశంసనీయమన్నారు. విద్యుత్‌శాఖపై బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ వరదల వల్ల ప్రభావితమైన 2,49,825 విద్యుత్ సర్వీస్ కనెక్షన్లను బాగుచేసినట్లు చెప్పారు. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌లో అన్ని యూనిట్లు విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. వరద బాధితులకు ఒక రోజు వేతనాన్ని విద్యుత్ ఉద్యోగులు అందించారని చెబుతూ వారిని అభినందించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ విటిపిఎస్‌లో కోల్‌ప్లాంట్ కార్యకలాపాలు పునరుద్ధరించినట్లు చెప్పారు. ఆర్‌టిపిపి 6 యూనిట్లు, కృష్ణపట్నం 3 యూనిట్లతో అన్ని జల విద్యుత్ యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎపిసిపిడిసిఎల్ పరిధిలో 28 సబ్‌స్టేషన్లు, 120 ఫీడర్లు, 10910 డిటిఆర్‌లు, 2,49,825 విద్యుత్ కనెక్షన్లను సరిచేసినట్లు చెప్పారు. వరద నీటిలో ఉండటం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్లు, స్విచ్ బోర్డులు, మీటర్లు పూర్తిగా పాడైపోయాయని, రూ.600 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు.

బ్లాక్‌లోకి ఇసుక!

- వరదలతో విధివిధానాల్లో జాప్యం
- ట్రక్కు రూ.6 వేల నుంచి రూ.7 వేలకు అమ్మకం
- అక్రమ తవ్వకాలకు తెరలేపిన 'తమ్ముళ్లు'

చినగంజాంలో ఆక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కోసం వచ్చిన ట్రాక్టర్లు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

వరదల కారణంగా సిఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, అధికారులు అందరూ సహాయక చర్యల్లో ఉన్నారు. ఇప్పుడు ఇతర అంశాలపై దృష్టి సారించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. దీన్ని అదునుగా తీసుకుని కొందరు 'తమ్ముళ్లు' ఇసుకను బ్లాక్‌లో అమ్మకాలకు తెరలేపారు. ఇసుకపై పలుసార్లు సిఎం స్థాయిలో చర్చ, సమీక్షలు సాగినా విధివిధానాలు ఖరారు కాలేదు. పాత నిల్వలు అయిపోయాయి. ఆన్‌లైన్‌లో బుకింగులు లేవు. మైనింగ్ శాఖాధికారులు కూడా కొత్త విధానాల కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు రీచ్‌ల్లోకి వరద నీరు చేరింది. ఇప్పుడు ఇసుక ఎక్కడా దొరకడం లేదు. అధికారికంగా తెచ్చుకోవడానికి అవకాశం లేదు. ఇప్పటికే నిర్మాణాలు కూడా నిలిచిపోయాయి. నిర్మాణదారుల ఇసుక అవసరాలను ఆసరాగా తీసుకుని కొందరు పాలకపక్ష కార్యకర్తలు, కాంట్రాక్టర్లు, రవాణా నిర్వాహకులు ఏకమయ్యారు. ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాకు తెరలేపారు. దళారులు కూడా తెరపైకి వచ్చారు. నిర్మాణ కార్మికులు ఉండే చోటకు వీరు చేరుతున్నారు. ఇక్కడికి నిర్మాణదారులు వస్తే 'ఇసుక కావాలా?' అంటూ దళారులు బేరసారాలు సాగిస్తున్నారు. ఇప్పట్లో ఇసుక రాదంటూ భయపెడుతున్నారు. దీంతో, నిర్మాణ పనులను ఆపుకోలేక వారు చెప్పిన ధరకు నిర్మాణదారులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ట్రక్కు ఇసుకకు రూ.6 వేల నుంచి రూ.7 వేలకు, లారీ ఇసుకను రూ.20 వేల నుంచి రూ.25 వేలకు సమర్పించుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ నిర్దేశాలు, నిబంధనల ప్రకారం ట్రాక్టర్ ట్రక్కు ఇసుక రూ.2 వేలకే వినియోగదారులకు చేరాలి. జిల్లాలో పలుచోట్ల అనధికారికంగా నిల్వలు పెట్టుకున్నారు. సెబ్‌ను కూడా రద్దు చేసినందున దాడులు లేవు. ఇసుక అక్రమ రవాణా వ్యవహారం కూడా స్థానిక పోలీసులకు అప్పగించారు. ఇటీవల కొందరు పోలీసు అధికారులు నేతల సిఫార్సులతో వచ్చిన వారు కావడంతో దీనిపై పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇసుక పెద్ద ఎత్తున అక్రమ రవాణా సాగుతోంది. ఒంగోలులో ట్రక్కు ఇసుక రూ.6 వేలు పలుకుతోంది. చీరాల ప్రాంతంలో ప్లాస్టింగు ఇసుక లారీ రూ.25 వేలకు అమ్ముతున్నారు. చినగంజాం ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. దర్శి నియోజకవర్గంలో ముండ్లమూరు మండలం పోలవరం వద్ద నుంచి, చిలకలేరు నుంచి భారీగా తరలిస్తున్నారు. ఇక్కడ పాలకపక్ష నేతలే ఈ వ్యవహారం చూస్తున్నారని, వాళ్లే లారీలు, ట్రాక్టర్లకు ఎత్తి పంపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. గిద్దలూరు, వైపాలెం, మార్కాపురం నియోజకవర్గాల నుంచి, గుండ్లకమ్మ, ఇతర వాగులు వంకల నుంచి ఇసుకను గుట్టుగా తెచ్చి నిల్వలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. పనులు అత్యవసరంగా ఉన్న నిర్మాణదారులు ధర ఎక్కువగా పెట్టి తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం విధివిధానాలు ఖరారు చేస్తామని చెప్పడంతో పెద్దపెద్ద నిర్మాణదారులు కొంతకాలం వేచిచూద్దామనే భావనలో ఉన్నారు. ప్రభుత్వం విధివిధానాలు రేపోమాపో ఇస్తుందని భావిస్తున్నామని బిల్డర్ల అసోషియేషన్ నాయకులు నాతాని రఘురామయ్య చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఇసుకపై విధివిధానాలు ఖరారు చేయాలని ఆయన కోరారు.

మృతిచెందిన కూలీలు

'తూర్పు'లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఏడుగురు కూలీలు దుర్మరణం

ప్రజాశక్తి- దేవరపల్లి, నిడదవోలు, అమరావతి బ్యూరో

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం శివారు చిలకవారిపాకలు గ్రామం వద్ద బుధవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు కూలీలు మృతి చెందారు. వీరిలో ఆరుగురు నిడదవోలు మండలం తాడిమళ్లకు, ఒకరు కాట కోటేశ్వరం గ్రామానికి చెందిన వారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం నుంచి జీడి గింజల లోడుతో డిసిఎం లారీ మంగళవారం రాత్రి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్లకు బయలుదేరింది. లోడుతోపాటూ పది మంది కూలీలు ఈ లారీలో వస్తున్నారు. చిలకవారి పాకలు గ్రామానికి చేరుకునే సరికి లారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో, లోడుపై కూర్చున్న కూలీలపై జీడిపిక్కల బస్తాలు పడిపోయాయి. ఊపిరాడక ఏడుగురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. వారిలో దేశాబత్తుల బూరయ్య (40), తమ్మిరెడ్డి సత్యనారాయణ (45), కత్తవ సత్తిపండు (40), కత్తవ కృష్ణ (40), తాడి కృష్ణ (45), బి.ప్రసాద్ (40), పెనుగుర్తి చినముసలయ్య (35) ఉన్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని బస్తాల కింద చిక్కుకున్న మృతదేహాలను స్థానికుల సాయంతో వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని కొవ్వూరు డిఎస్‌పి దేవకుమార్ పరిశీలించారు.

న్యాయం చేయాలని ధర్నా

తమకు న్యాయం చేయాలని కోరుతూ కొవ్వూరు ప్రభుత్వాస్పత్రి వద్ద బాధిత మిగతా5లో

విషమంగానే ఉన్నా.. నిలకడగా ఏచూరి ఆరోగ్యం

న్యూఢిల్లీ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్యం విషమంగానే వున్నా నిలకడగా వుందని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయనకు ఐసియులో వెంటిలేటర్ సపోర్ట్‌తో చికిత్స చేస్తున్నారు. నిష్ణాతులైన వైద్య బృందం ఆయన పరిస్థితిని 24 గంటలూ పర్యవేక్షిస్తున్నది. ఏచూరి ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో ఆగస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు.

70 ఏళ్లు దాటినవారందరికీ ఆయుష్మాన్ భారత్

- రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా
- 4.5 కోట్ల కుటుంబాలకు లబ్ధి
- రూ.3,435 కోట్లతో 38 వేలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు
- కేంద్ర మంత్రి మంత్రివర్గ నిర్ణయాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన మంత్రి అధ్యక్షతన బుధవారం నాడిక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం 70 ఏళు పైబడినవారందరికీ ఆదాయంతో నిమిత్తం లేకుండా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా వర్తింపజేయాలని నిర్ణయించింది. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఎబి పిఎం జెఎవై) కింద రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. దీనివల్ల 4.5 కోట్ల కుటుంబాలకు, 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించనున్నామన్నారు. ప్రభుత్వ రవాణా సంస్థల ద్వారా ఎలక్ట్రిక్ బస్సుల సేకరణ, నిర్వహణ కోసం ప్రత్యేకంగా పిఎం ఇ-బస్, సేవా-చెల్లింపు భద్రతా యంత్రాంగం (పిఎస్ఎం) పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదముద్ర వేసిందన్నారు. రూ.3,435 కోట్ల వ్యయంతో 38,000కు పైగా ఇ-బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల కోసం 2024-25 నుండి 2031-32 వరకు రూ.12,461 కోట్ల వ్యయం చేయనున్నట్లు తెలిపారు. 31,359 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్లలో రూ.రెండు వేల కోట్లతో వాతావరణ అనుకూల స్మార్ట్ భారత్‌ను రూపొందించడానికి 'మిషన్ మౌసం'కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. విపత్తులను ఎదుర్కొనేందుకు అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను సమకూర్చుకునేందుకు ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 2024-25 నుండి 2028-29 వరకు ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రూ.70,125 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. 25,000 అనుసంధానం లేని ఆవాసాలు, కొత్త కనెక్టివిటీ రోడ్లపై వంతెనల నిర్మాణం, అప్‌గ్రేడేషన్ చేయనున్నట్లు అన్నారు. రెండేళ్ల వ్యవధిలో రూ.10,900 కోట్లతో ఇన్నోవేటివ్ వెహికల్ ఎన్‌హాన్స్‌మెంట్ (పిఎం ఇ-డ్రైవ్) పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ ముగ్గురు ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో బుధవారం భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. జిల్లాలోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు ప్రారంభించారు. భద్రతా సిబ్బందిని చూసిన ఉగ్రవాదులు వారిపై కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ఎదురు కాల్పులు ప్రారంభించారని అధికారులు తెలిపారు. సిబ్బంది కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఉగ్రవాదుల మృతదేహాలను డ్రోన్ల దారా అధికారులు కనుగొన్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి మరికొంత మంది ఉగ్రవాదులు పారిపోయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు నిర్వహి స్తున్నారు. ఈ నెల 18న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ తొలి దశ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో ఉగ్రవాదుల కదలికలు అధికారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. దాదాపు 50 మంది ఉన్న విదేశీ ఉగ్రవాదుల బృందం ఈ ప్రాంతంలో దాడులకు పాల్పడుతుందని నిఘా అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పర్వత యుద్ధంలో శిక్షణ పొందిన 4 వేలమంది సైనికులను ఈ ప్రాంతంలో మోహరించారు.

ఎవరిని కదిలించినా కన్నీటి కష్టాలే

- ఎటు చూసినా మురుగు కూపాలే
- సిపిఎం రాష్ట్ర బృందం పర్యటనలో కళ్లకు కట్టిన దృశ్యాలు

ప్రజాశక్తి - విజయవాడ

ఏ ఇంట విన్నా, ఏ వీధిలో చూసినా, ఏ కుటుంబాన్ని కదిలించినా... అన్ని కష్టాలే... అంచనాలకు మించిన నష్టం... ఏనాడూ లేని విపత్తు... బుడమేరు ఉగ్రరూపంతో మిగిల్చిన కష్టాల నుంచి వరద బాధితులు ఇంకా తేరుకోలేదు. ఇప్పుడిప్పుడే ఇళ్లకు చేరుకుంటున్న ప్రజలు.. జరిగిన నష్టాన్ని చూసి బోరుమంటున్నారు. కట్టుబట్టలతో మిగిలామని తల్లడిల్లిపోతున్నారు. ఇదీ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందానికి కనిపించిన దృశ్యాలు. విజయవాడలోని బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నేతలు పర్యటించి బాధితుల ఆవేదనను తెలుసుకున్నారు. ముంపు నష్టాలను పరిశీలించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు, డి.రమాదేవి, కె.ప్రభాకర్ రెడ్డి తదితర నేతలతో కూడిన బృందం వరద ప్రభావిత ప్రాంతాలైన అజిత్ సింగ్‌నగర్, వాంబే కాలనీ, వడ్డెర కాలనీ, ఎల్‌బిఎస్ నగర్, పటేల్‌నగర్, రాజీవ్ నగర్, అంపాపురం ప్రాంతాల్లో పర్యటించింది. బాధితులను నేతలు కలుసుకొని వారి కష్టాలు తెలుసుకున్నారు. ఇంట్లో అన్నీ కొట్టుకుపోయాయని, చేతిలో చిల్లిగవ్వ లేదని, ఒంటిపై ఉన్న బట్టలతోనే ఉంటున్నా ఎవరూ ఆదుకోలేదని, సుందరయ్య కట్టపై ఉన్న ఇల్లు పూర్తిగా దెబ్బతిని చెట్టు కిందే ఉంటున్నామని ఎల్‌బిఎస్ నగర్‌కు చెందిన 70 ఏళ్ల వృద్ధురాలు మందా లక్ష్మీ కన్నీటి మిగతా5లో

అజిత్‌సింగ్ నగర్ డాబాకొట్లు సెంటర్ వడ్డెర కాలనీలో బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర నేతలు

రాష్ట్రానికి అపార నష్టం

- 10.63 లక్షల మంది ప్రజలపై వరదలు, వర్షాల ప్రభావం
- కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ద్వారా వివరించిన సిసోడియా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రాథమిక అంచనాల ప్రకారం భారీ వర్షాలు, వరదల వల్ల రూ.6,880 కోట్లు నష్టం వాటిల్లిందని, 10.63 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారని రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందానికి ఉన్నతాధికారులు వివరించారు. నష్టం అంచనా వేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని బృందం సభ్యులతో రాష్ట్ర ఉన్నతాధికారులు బుధవారం సమావేశమయ్యారు.రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా, జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు నివేదిక రూపేణా కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం ఎపి ఎస్‌డిఎంఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. వరద పరిస్థితి, నష్టం అంచనా, ప్రధానంగా వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధకశాఖ, మత్స్య, పంచాయతీరాజ్‌శాఖ,ఆర్‌అండ్‌బి రోడ్లు, నీటి వనరులు, గ్రామీణ తాగునీటి సరఫరా, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల్లో సంభవించిన నష్టాలపై కేంద్ర బృందానికి రాష్ట్ర ఉన్నతాధికారులు సుదీర్ఘంగా వివరించారు. వరదల వల్ల రాష్ట్రానికి అపార నష్టం వచ్చిందని, నగరంలో వర్షాల దాటికి 32 వార్డులు, 2 గ్రామాలు, 161 సచివాలయాల పరిధిలో సుమారు 10.63లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారని తెలిపారు. రాష్ట్రంలో ఏలూరు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలు, 108 మండలాలు, 337 గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యాయని వివరించారు. విజయవాడ బ్యారేజ్‌కు రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కులు వరద నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రహదారులు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక, పునరావాస చర్యలు, సిఎంతోపాటు మంత్రులు, అధికార యంత్రాంగం అహర్నిశలు పనిచేసిన విధానాన్ని కేంద్ర బృందానికి వివరించారు.

రైతాంగాన్ని ఆదుకోండి

- వరికి ఎకరాకు రూ.25వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు పరిహారం
- కేంద్ర బృందానికి రైతు సంఘాల వినతి

మద్దూరులో కేంద్ర బృందానికి వినతిపత్రం అందజేస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వరద తీవ్రతను అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందానికి రైతు సంఘాల సమన్వయ సమితి, ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీల తరపున బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వై కేశవరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబులు నష్ట తీవ్రతను కేంద్ర బృందానికి వివరించారు. భారీ వర్షాలతో కృష్ణానది, బుడమేరు వాగులకు వచ్చిన వరదలతో ఉమ్మడి కష్ణా జిల్లా, గుంటూరు, బాపట్ల, పశ్చిమగోదావరి జిల్లాలలో లక్షలాది ఎకరాలలో వేసిన వరి, కంద, పసుపు, అరటి, చెరుకు, మినుము, మొక్కజొన్న, కూరగాయలు లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. అలాగే వందల సంఖ్యలో పశువులు, గొర్రెలు, మేకలు వరదలో కొట్టుకుపోయాయని తెలిపారు. దాదాపు 50 మందికి పైగా వరదలతో మతి చెందారని చెప్పారు. పంటను బట్టి ఒక్కొక్క పంటకు ఎకరాకు రూ 25,000 నుండి రెండు లక్షల రూపాయల దాకా రైతులు పెట్టుబడులు పెట్టారని తెలిపారు. పంటలు చేతికి వచ్చే దశలో ఉన్న అరటి, కంద, తమలపాకు వంటి పంటలతో సహా అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. రైతులు, కౌలు రైతులు కోలుకోవడం సాధ్యం కాని రీతిలో నష్ట పోయారని తెలిపారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం ఈ వరదలు, భారీ వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం ఉన్న నిబంధనలను సడలించి, ఉదారంగా నిధులు ఇచ్చి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ వత్తిదారులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తక్షణ సహాయం కింద రూ.10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే లంక గ్రామాలలో పంటలను కాపాడేందుకు డ్రైనేజి వ్యవస్థను అభివద్ధి చేయాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వరదలతో దెబ్బతిన్న వరికి ఎకరాకు రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇ- క్రాప్ తో సంబంధం లేకుండా వరదలకు పోయిన ప్రతి పంటకు నష్టపరిహారాన్ని వాస్తవ సాగుదారు అయిన కౌలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకులలో ఉన్న రైతులు, కౌలు రైతుల రుణాల వడ్డీ మాఫీ చేయాలని, రుణాలు వసూలు వాయిదా వేసి రీ షెడ్యూల్ చేయాలని కోరారు. తిరిగి పంటలు వేసేందుకు అవసరమైన పెట్టుబడికి బ్యాంకుల నుండి కొత్తగా రుణాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కృష్ణా నదికి ఇరువైపులా కరకట్టలను పటిష్ట పరచాలని డిమాండ్ చేశారు. సొసైటీ భూములు, దేవాదాయ భూములు, చుక్కల భూములు, బంజరు భూములు, సాగుదారులందరినీ పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కోతకు గురైన, ఇసుకమేటతో సాగు స్వరూపం కోల్పోయిన భూములను ఉపాధి హామీ పథకం కింద పూర్వపు స్థితికి తెచ్చుకునేందుకు సహాయం అందించాలని కోరారు.

కృష్ణా, బాపట్లలో కేంద్ర బృందం పర్యటన

- ముంపునకు గురైన పంటల పరిశీలన

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, కృష్ణానది, బుడమేరు వరదలకు కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రం నుంచి రెండు బృందాలు బుధవారం విజయవాడకు చేరుకున్నాయి. ఒక బృందం కృష్ణా జిల్లాల్లో, మరో బృందం బాపట్ల జిల్లాల్లో పర్యటించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణ్యం నేతృత్వంలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ ఇంజనీరు రాకేష్ కుమార్, హైదరాబాద్‌లోని ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాస్త్రజ్ఞులు డాక్టర్.ఎస్‌విఎస్‌పి శర్మ సభ్యులుగా ఉన్న బృందం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు, పెదపులిపాక, చోడవరం, కంకిపాడు మండలం మద్దూరు, తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామాల్లో పర్యటించింది. ముంపునకు గురైన వరి, పసుపు, అరటి, కంద తదితర పంటలను పరిశీలించింది. వరద బాధితులను కలిసి వివరాలు సేకరించింది. నందివాడ మండలంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. పంట నష్టంపై ఎపి రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ కార్యాలయ భవనంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బృందానికి కలెక్టర్ బాలాజీ వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, రహదారులు, ఇరిగేషన్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా తదితర రంగాలకు రూ.1200 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు.

బాపట్ల జిల్లా కొల్లూరు, భట్టిప్రోలు, చెరుకుపల్లి, రేపల్లె మండలాల పరిధిలోని గ్రామాల్లోనూ కేంద్ర బృందం పర్యటించింది. వరదల కారణంగా నీట మునిగిన పంట పొలాలు, దెబ్బతిన్న గృహాలు, కాలువలకు పడిన గండ్లు, ఇటుక బట్టీలు, కృష్ణానది కరకట్టలను పరిశీలించింది. ఈ బృందంలో కేంద్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ వాగ్మయి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టర్ ప్రదీప్ కుమార్,ఫైనాన్స్ సెక్రటరీ ఆర్మికౌల్, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బందానికి జిల్లాలో జరిగిన నష్టం వివరాలను నివేదించారు.

కనీస సౌకర్యాల కోసం మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ

వరద బాధితులకు సేవలందించేందుకు రాష్ట్రంలోని పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల నుండి వచ్చిన పారిశుధ్య కార్మికులు ఆందోళనకు దిగుతున్నారు. వరద వచ్చినప్పటి నుండి నిత్యం ఏదో ఒకచోట నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. భోజనంతోపాటు కనీస వసతి కల్పించడం లేదని, వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, సమయానికి టిఫిన్ కూడా పెట్టడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బుధవారం నెల్లూరు కార్పొరేషన్ నుంచి వచ్చిన 60 మంది కార్మికులకు ఉదయం 11 గంటలైనా టిఫిన్ ఏర్పాటు చేయలేదు. తమతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీసంగా టిఫన్ కూడా ఏర్పాటు చేయరా అంటూ కార్మికులంతా మూకుమ్మడిగా వాంబేకాలనీలోని హెచ్ బ్లాక్ వద్ద కొద్దిసేపు నిరసన తెలిపారు.

ప్రభుత్వం, విఎంసి అధికారుల వైఖరిని తప్పుబట్టారు. విధులను కొద్దిసేపు నిలిపివేశారు. కార్మికుల ఆందోళనకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మద్దతుగా మాట్లాడారు. వరద బాధితులకు సేవలందించేందుకు వచ్చిన మున్సిపల్ కార్మికులకు భోజనంతోపాటు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యం, భద్రతపై నిర్లక్ష్యం

- వరద వ్యర్థాల తొలగింపు కార్మికులకు విశ్రాంతినివ్వాలి
- ఐదు రోజుల వేతనంతో కూడిన సెలవులు, నెల బోనస్ ప్రకటించాలి
- అధికారుల తీరును నిరసిస్తూ పారిశుధ్య కార్మికుల ఆందోళనలు



కడప కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-యంత్రాంగం

బుడమేరు ముంపు వల్ల వచ్చిన వ్యర్థాలను తొలగించేందుకు రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలు, గ్రామాల నుంచి విజయవాడకు తీసుకొచ్చిన పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ సిఐటియు, మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు బుధవారం పలు జిల్లాల్లో ధర్నాలు, ఆందోళనలు చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. విజయవాడలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు సరైన వసతులు కల్పించలేదని తెలిపారు. అల్పాహారం, భోజనం బాగుండకపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. సకాలంలో టిఫిన్, భోజనం అందించడంలేదని తెలిపారు. కార్మికులు పడుతున్న ఇబ్బందులను మంత్రులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు జ్వరాల బారినపడుతున్నారని, ఎక్కువసేపు నీటిలో ఉండడం వల్ల కాళ్లు పాచి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్మికులకు కనీసం మెడికల్ క్యాంపు పెట్టలేదని, మందులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కార్మికులను దుర్భాషలాడుతున్నారని, పని చేయకపోతే పనిలో నుంచి నిలిపివేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. కార్మికులకు పూర్తి స్థాయిలో భోజన వసతి కల్పించాలని, లేకపోతే వారిని సొంత గ్రామాలకు పంపించాలని డిమాండ్ చేశారు.

అనంతపురం కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఐదు రోజుల వేతనంతో కూడిన సెలవులు, నెల బోనస్, ఇతర సదుపాయాలు కల్పించాలని కోరుతూ నగర పాలక సంస్థ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కడప నగర పాలక సంస్థ ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నా వద్దకు నగర మేయర్ సురేష్ బాబు, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక మోడల్ హౌసింగ్ కాలనీగా చట్రాయిపల్లి

- ఏజెన్సీ ప్రాంత వరద బాధితులకు తక్షణ సాయం
- ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటంతో ఇళ్లు ధ్వంసమై, నివాసానికి ప్రతికూలంగా మారిన చట్రాయిపల్లి గ్రామాన్ని ప్రత్యేక మోడల్ హౌసింగ్ కాలనీగా పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి బుధవారం లేఖ రాశారు. కొండ చరియలు విరిగిపడటంతో మరణించిన వారి కుటుంబాలకు తక్షణం పరిహారం చెల్లించాలని ఈ లేఖలో కోరారు తుపాన్ కారణంగా కొండవాలు ప్రాంతమైన చట్రాయిపల్లి గ్రామంలో కొండచరియలు విరిగిపడి దాదాపు ఆరు ఇళ్లు పూర్తిగా ధ్వంసం కావడంతోపాటు మరో నాలుగు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. మరో 21 ఇళ్లలో ఊటనీరు నీరు తేలి నివాసయోగ్యానికి పనికిరాకుండా పోయాయని పేర్కొన్నారు. ఈ ఘటనలో కొర్రా కుమారి (35) గల్లంతయ్యారని, అలాగే కొర్రా పండన్న, కొర్రా సుమిత్ర, కొర్రా సుబ్బారావులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వీరందరూ ఒకే కుటుంబానికి చెందినవారని పేర్కొన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కొండచరియలు విరిగిపడ్డ ఈ ఘటనలో 70 మేకలు, 60 కోళ్లు చనిపోయాయన్నారు. గెమ్మెలి చంద్రయ్యకు చెందిన కిరాణాషాపు, గెమ్మెలి ప్రసాద్, పాంగి శ్రీనులకు చెందిన రెండు మోటార్ సైకిళ్లు, ఒక ఆటో, రైస్‌మిల్లు షెడ్ ధ్వంసమైందని. 8 బస్తాల ధాన్యం, 16 బస్తాల తవుడు పూర్తిగా పనికిరాకుండా పోయాయని తెలిపారు.. కొండ శిఖరాగ్రాన ఉన్న గ్రామంలో 37 కుటుంబాల నుండి 133 మంది ఆదివాసీలు జీవిస్తున్నారని, గ్రామానికి రహదారి, కమ్యూనికేషన్ నేటికి ప్రభుత్వం కల్పించకపోవడం అన్యాయమన్నారు. గత ఆదివారం ఈ ప్రమాదం జరగ్గా ఇప్పటికీ రహదారి పునరుద్ధరణ చేయకపోవడం వల్ల సహాయ కార్యక్రమాలకు కూడా తీవ్రమైన ఆటంకం కలిగిందని పేర్కొన్నారు

ఏజెన్సీ ప్రాంతంలో

అలాగే జికె వీధి మండలంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని 11 మండలాల్లో సుమారు 6వేల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని, తెలిపారు. ఈ భారీ వర్షాలకు 10 పంచాయితీలు, 100కుపైగా వున్న నివాస ప్రాంతాలకు జికె వీధి మండల కేంద్రంతో అనుసంధానం తెగిపోయిందన్నారు. దీంతో దాదాపు 32వేల మంది ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సీలేరు రహదారికి మరమ్మతులు చేయాలని కోరారు. కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని విధంగా వంతెనలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత తుపాన్ బాధితులకు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో గత ప్రభుత్వం మైనింగ్ కార్యకలాపాల నిర్వహణకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడంతో పెద్ద ఎత్తున చెట్లు ధ్వంసంకావడంతో పర్యావరణం దెబ్బతిందని తెలిపారు. ఈ పర్యావరణ మార్పులు కూడా ఆదివాసీలకు శాపంగా మారాయని తక్షణం ప్రభుత్వం వరద సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

కష్టం చెప్పాం... నష్టం పూడ్చండి

- ఎన్యుమరేషన్ బృందాల వద్ద వరద బాధితుల గోడు

ఎన్యుమరేషన్ చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

'వరదకు ఇల్లు మునిగిపోయింది. 10 రోజులు గుణదల గుళ్లో తలదాచుకున్నాం. ఇప్పుడు వచ్చి చూస్తే నిత్యావసరాలు, టివితో సహా ఇతర సామగ్రి పనికి రాకుండా పోయాయి. పోయినవన్నీ సమకూర్చుకోవాలంటే రూ. 50 వేలు ఖర్చవుతుందని' సింగ్‌నగర్ లూనా సెంటర్‌కు చెందిన మామిళ్ల సుజాతమ్మ తన ఆవేదనను వెలిబుచ్చారు.

'టివి, ఫ్రిజ్, రెండు ద్విచక్ర వాహనాలు, డబుల్ కాట్ మంచం, దివాన్ కాట్, డ్రెసింగ్ టేబుల్, పరుపులు పనికిరాకుండా పోయాయి. మా కుటుంబానికి రూ. లక్షన్నరపైగా నష్టం వచ్చిందని' లూనా సెంటర్‌లోని బ్లాక్ 12 కు చెందిన వీర్ల సుశీల వాపోయారు. ఎన్యుమరేషన్ బృందాల వద్ద విజయవాడ వరద ముంపు బాధితులు ఇలా తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. కష్టం వినడం నమోదుతో సరిపెట్టకుండా మా నష్టాన్ని ప్రభుత్వం పూడ్చితేనే జీవితాలు కుదుటపడతాయని అంటున్నారు.

ఎన్యుమరేషన్ ఇలా

విజయవాడ అజిత్ సింగ్‌నగర్, గంగానమ్మగుడి, ఎఎస్ఎన్ అపార్టుమెంట్, చైర్ కాలనీ, లూనా సెంటర్ ఐదు సచివాలయాల పరిధిలో 6,232 గృహాలున్నాయి. 52 బృందాలు వరద నష్టంపై ఇంటింటికి వెళ్లి ఫ్లడ్ ఎన్యుమరేషన్ యాప్‌లో బాధితుల నష్టాలను నమోదు చేస్తున్నాయి. బుధవారం సాయంత్రానికి 4,280 గృహాలు ఎన్యుమరేషన్ నమోదు పూర్తి చేశారు. మరో 1952 గృహాలు ఎన్యుమరేట్ చేయాల్సి ఉంది. బృంద సభ్యుడు ఇంటికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న వ్యక్తి ఫొటోని యాప్‌లో అప్‌లోడ్ చేసి ఆ తర్వాత ఇంట్లో ఉన్న వ్యక్తులు పేర్లు, ఇల్లు ఎన్ని రోజులు నీటిలో మునిగి ఉంది. అద్దె ఇల్లా సొంత ఇల్లా, కుటుంబ ఆదాయం, ముంపుకు గురైన ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనం కంపెనీలు, ఫర్నీచర్ వివరాలను విడివిడిగా, బాధితుల ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు చేస్తున్నారు.

ఒక్కో బృందానికి 120 ఇళ్లు

ఒక్కో బృందానికి 120 గృహాలు వరకు ఎన్యుమరేట్ చేయాల్సి ఉంది. ఒక్క కుటుంబం డేటాను తీసుకుని నమోదు చేయడానికి ఏడు నుంచి పది నిమిషాలు సమయం పడుతోంది. రోజులో 50 నుంచి 70 కుటుంబాలకు సంబంధించిన డేటాను ఎన్యుమరేట్ చేస్తున్నారు. అద్దె ఇంట్లో ఉండే బాధితుని చిరునామా స్థానికంగా లేకపోయానా డేటాలో వివరాలను చేర్చుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఒకటి రెండు రోజుల్లోనే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.

62 వేల ఎకరాల్లో వరి నేలమట్టం

- 225 కిలోమీటర్ల మేర రహదారుల ధ్వంసం
- ఏలేరు మిగిల్చిన నష్టం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

ఏలేరు వరదలకు కాకినాడ జిల్లాలో భారీ నష్టం వాటిల్లింది. ఏలేరు రిజర్వాయర్‌లోకి దాదాపు 47 వేల క్యూసెక్కులు రావడంతో దిగువకు సుమారు 27 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో 10 మండలాల్లో 86 గ్రామాల ప్రజలు ముంపు బారిన పడ్డారు. వీటిలో 60 గ్రామాలను వరద పూర్తిగా ముంచేసింది. కాకినాడ జిల్లాలో 20 మండలాల పరిధిలో 234 గ్రామాల్లో 34,095 మంది సన్న, చిన్నకారు రైతులకు చెందిన సుమారు 62 వేల ఎకరాల్లో వరికి నష్టం వాటిల్లింది. 17 మండలాల్లో 14 నివాస గృహాలు పూర్తిగా, 35 పక్కా గృహాలు పాక్షికంగా, 63 కచ్చా గృహాలు మరమ్మతులకు గురయ్యాయి. 26 ప్రధాన సాగునీటి కాలువలు దెబ్బతిన్నాయి. 46 కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారులు, 179 కిలోమీటర్ల మేర ప్రధాన జిల్లా రహదారులు మొత్తంగా 225 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని ఆర్‌అండ్‌బి అధికారులు అంచనా వేశారు. ఈ రోడ్లను తాత్కాలికంగా పునరుద్ధరించేందుకు: రూ.5.03 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.77.90 కోట్లు అవసరమని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఎనిమిది మండలాల్లో 43 గ్రామాల్లో 44 చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1,209 కుటుంబాలకు చెందిన 3,536 మందిని ఈ కేంద్రాలకు అధికారులు తరలించారు. 12 మండలాల్లో 45 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచారు. 72 పడవల ద్వారా బాధితులను రెస్క్యూ బృందాలు సురక్షిత ప్రదేశాలకు తరలించాయి.

మృతదేహాన్ని పడవపై తరలిస్తున్న సూరిబాబు కుటుంబ సభ్యులు

పడవపై అంతిమయాత్ర

ఏలేరు వరద కారణంగా గొల్లప్రోలు మండలంలోని సూరంపేటకు చెందిన ఇ.సూరిబాబు(65) మంగళవారం అర్ధరాత్రి మృతి చెందాడు. చుట్టూ వరద నీరు ముంచేయడంతో అంత్యక్రియలకు ఆటంకం నెలకొంది. పడవపై మృతదేహాన్ని రైల్వేస్టేషన్ వరకు తీసుకొచ్చారు. అక్కడి నుండి శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

వరద నీరు బయటకు పంపేందుకు చర్యలు

- మంత్రి నారాయణ

ప్రజాశక్తి - విజయవాడ

వరద ప్రాంతాల్లో ఇంకా ఉన్న వరద నీరు బయటకు వెళ్ళేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ అంబాపురంలో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబాపురం పైపుల రోడ్డులో ఉన్న వరద నీటిని బయటికి పంపించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో మినహా దాదాపు అన్ని డివిజన్లలో వరద నీరు తగ్గిపోయిందన్నారు. మరో 24 గంటల్లో మొత్తం నీరు బయటికి వెళ్ళిపోయేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరద తగ్గిన అన్ని ప్రాంతాల్లో శానిటేషన్ పూర్తికావస్తుందన్నారు. కనీసం 10 శాతం సీట్లు రాని వ్యక్తి సిఎం చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారన్నారు. జైల్లో ఉన్న వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్లిన జగన్ వరద బాధితుల దగ్గర 5 నిమిషాలు ఉండలేకపోయారని, ఇప్పటికైనా ప్రజల సమస్యలపై దృష్టిపెట్టాలని అన్నారు. వరద నష్టం అంచనా పూర్తికావస్తుందని, ఈ నెల 17, 18 తేదీల్లో బాధితులకు పరిహారం అందిస్తామని తెలిపారు.

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఇబి)ని ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు డిజపి ,ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి సిహెచ్ ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సెబ్‌ను ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీఓలను వెనక్కి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్సైజ్‌శాఖ పునర్వ్యవస్థీకరణలో భాగంగా దీనిని రద్దు చేసినట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సెబ్‌లో పనిచేస్తున్న సిబ్బంది తక్షణం ఎక్సైజ్‌శాఖలో రిపోర్టుచేయాలని ఆదేశించారు. వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు వారి మాతృశాఖలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

బోట్ల తొలగింపు పనులు ముమ్మరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

ప్రకాశం బ్యారేజీలో గేట్లను ఢీకొన్న బోట్లను బయటకు తీసేందుకు ఇరిగేషన్ అధికారులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. బుధవారం విశాఖపట్నం నుండి సీ లయన్' సంస్థకు చెందిన పది మంది డైవింగ్ బృందాన్ని నగరానికి రప్పించారు. నది ప్రవాహం ఎక్కువగా ఉండటంతో బోట్లను బయటకు తీయటం కష్టతరంగా మారిన నేపథ్యంలో వాటిని గ్యాస్ కట్టర్లతో ముక్కలుగా చేసి తొలగించే పనులను ఈ బృందం చేపట్టింది. బ్యారేజీకి సంబంధించి 67, 69, 70 ఖానాల వద్ద గేట్లను 40 నుంచి 50 టన్నుల బరువు ఉన్న ఐదు బోట్లు ఢీకొనడంతో గేట్లు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. బోట్ల కటింగ్ పనులు గురువారంతో ముగుస్తాయని అధికారులు తెలిపారు. బోట్ల తొలగింపు ప్రక్రియను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు.

బిగ్‌బాస్ అశ్లీలతపై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

అశ్లీలత, అసభ్యత, అనైతిక, హింసాత్మకంగా బిగ్‌బాస్ షో ఉందంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. బిగ్‌బాస్ షోను నిలుపుచేస్తూ ఉత్తర్వులివ్వాలనే ప్రజాహిత వ్యాజ్యంపై ఇరుపక్షాల వాదనలు బుధవారం పూర్తయ్యాయి. తీర్పును తర్వాత వెలువరిస్తామని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రకటించింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల లోపు మాత్రమే బిగ్‌బాస్ ప్రసారం చేసుకునేలా ఉత్తర్వులివ్వాలని సామాజిక కార్యకర్త, సినీ నిర్మాత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి పిల్ దాఖలు చేశారు. ఆయన తరపున న్యాయవాది గుండాల శివప్రసాదరెడ్డి వాదిస్తూ, బిగ్ బాస్‌లో పాల్గొనే మహిళలకు ప్రెగ్నెన్సీ పరీక్షలు చేస్తున్నారని, షోలో అందరూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, షో చూసిన యువత పెడదారి పట్టే ప్రమాదం ఉందని చెప్పారు.

బిగ్ బాస్ షోను హీరో నాగార్జున నిర్వహిస్తున్నారని, ఈ కేసులో ఆయన ప్రతివాదిగా ఉన్నప్పటికీ కనీసం వకాలత్ వేయలేదని చెప్పారు. స్టార్ ఇండియా తరపున సీనియర్ న్యాయవాది ఒ.మనోహర్‌రెడ్డి వాదిస్తూ, రూల్స్‌కు లోబడే బిగ్‌బాస్ షో ఉందని, అసభ్యత లేదని అన్నారు.

ఐదేళ్లకు ఎన్‌ఒసి

జగన్‌కు పాస్‌పోర్టు కేసులో హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

తనకు ఏడాది కాల పరిమితితో కూడిన పాస్‌పార్టు ఇవ్వాలని విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేసిన కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లండన్ వెళ్లేందుకు వీలుగా రెగ్యులర్‌గా ఇచ్చే ఐదేళ్ల గడువు గల పాస్ పోర్టును జారీ చేయాలన్న ఆయన వినతిని హైకోర్టు ఆమోదించింది. విజయవాడ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఏడాది కాలానికి కాకుండా ఐదేళ్ల గడువుతో ఇచ్చేందుకు ఎన్‌ఒసి ఇవ్వాలని ఆ కోర్టును జస్టిస్ విఆర్ కపాసాగర్ బుధవారం ఆదేశించారు. లండన్లో ఉన్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు జగన్‌కు హెదరాబాద్ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చింది.

వైద్య విద్యలో ఇన్‌సర్వీస్ కోటా తగ్గించొద్దు

- కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్య విద్య పిజి ప్రవేశాల్లో ఇన్‌సర్వీస్ కోటా సీట్ల కేటాయింపు తగ్గించొద్దని కెవిపిఎస్ కోరింది. ఇందుకు సంబంధించిన జివో 85ను రద్దు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబుకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి బుధవారం లేఖ రాశారు. ఇన్ సర్వీస్ కోటాలో క్లినికల్ బ్రాంచ్‌లో 30శాతంగా ఉన్న రిజర్వేషన్లు 15శాతానికి, నాన్-క్లినికల్ బ్రాంచ్‌లో 50శాతాన్ని 30కి కుదించారని తెలిపారు. దీనివల్ల దళిత, గిరిజన, బలహీన వర్గాలకు నష్టం ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి జివో 85ను రద్దు చేయాలని కోరారు.

బ్యారేజ్ విధ్వంసానికి వైసిపి కుట్ర

- టిడిపి నేతల విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి వైసిపి నేతలు కుట్ర చేశారని రవాణా శాఖా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఒకవైపు వరదల్లో ప్రజలకోసం టిడిపి నేతలు పనిచేస్తుంటే మరోవైపు ఇసుక పడవలతో బ్యారేజ్‌ను కూల్చేసేందుకు వైసిపి నేతలు కుట్రచేశారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్యారేజ్ మూడు కౌంటర్ వెయిట్ల డ్యామేజ్‌కు ప్రధాన కారణం వైసిపి నేతలే అని అన్నారు. నందిగం సురేష్‌ను వైసిపి అధినేత పరామర్శించడం సిగ్గుచేటని చెప్పారు. జగన్ అబద్ధాలతోనే పుట్టి పెరుగుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు జైలు వద్ద జగన్ తీరు చూసి ప్రజలు 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చామని బాధపడే పరిస్థితి కనిపించిందని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలించి కృష్ణానదిని కొల్లగొట్టిన బోట్లు వైసిపి వాళ్లవేనని, ఆ బోట్లతోనే ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరుపెట్టాలని చూశారని టిడిపి ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గల్లా మాధవి అన్నారు. టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వరదలపై జగన్ బురద రాజకీయం చేయటం సిగ్గుచేటని మరో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ అన్నారు. వరద బాధితులను జగన్ మొక్కుబడిగా పరామర్శించారని, నందిగం సురేష్ వద్దకు వ్యక్తిగత ఎజెండాతో వెళ్లారని చెప్పారు.

ఫ్రీ వర్ల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(ఇన్ లిక్విడేషన్)

రిజిస్టర్డు ఆఫీసు : నం. 45, మొదటి మెయిన్ రోడ్, గాంధీనగర్, ఆద్యార్, చెన్నై, తమిళనాడు - 600 020

CIN:U51420TN2004PTC052776
(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద అమ్మకం)

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా కార్పొరేట్ డెటర్ యొక్క లిక్విడేషన్ ఎస్టేట్ యొక్క దిగువ చర & స్థిరాస్తుల ఫార్మింగ్ పార్ట్ అమ్మకం లేదా దానికి సంబంధించి, ఫ్రీ వర్ల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అమ్మకం కొరకు బిడ్స్‌ను ఆహ్వానించబడుచున్నవి. అమ్మకం అనునది క్రింది సంతకందారుచేత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ నేషనల్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ఇఎస్ఎల్) (వెబ్‌సైట్: https://nbid.nesl.co.in/app/login) ద్వారా చేపట్టబడుతుంది.

1వ ఇ-వేలం తేది & సమయం :	సోమవారం, 14 అక్టోబర్, 2024, లాట్ 1 కొరకు – మ॥ 12:00గం.ల నుండి మ॥ 2:00గం.లు., లాట్ 2 కొరకు– మ॥ 3:30గం.ల నుండి సా॥ 5:30గం.లు
ఆసక్తిగల బిడ్డరుదారుచేత కెవైసి పత్రాలు, అర్హతా నియమావళి పత్రాలు మొ॥ వాటితో సహా ఈఓఐ దాఖలుచేయుట కొరకు చివరి తేది & సమయం :	శనివారం, 28 సెప్టెంబర్, 2024న సా॥ 5:00 గం.ల వరకు.
అర్హతగల బిడ్డరుదారు ప్రకటన తేది	సోమవారం, 30 సెప్టెంబర్, 2024 వరకు
అర్హతగల బిడ్డరుదారులచే వేలం క్రింద ఆస్తుల పరిశీలన / డెలిగేషన్ కొరకు తేది & సమయం	శుక్రవారం, 11 అక్టోబర్, 2024 వరకు (శ్రీ సుధన్షు పాండే కు ఒకరోజు ముందస్తు సమాచారంతో మొబైల్: 98219 16190, ఉ॥ 11:00 గం.ల - సా॥ 5.30 గం.లు మధ్య (శనివారం మరియు రాష్ట్ర సెలవుదినములు మినహాయించి)
డిక్లరేషన్ ఫారాలు & ధరావత్తు (ఇఎండి) దాఖలుచేయుట కొరకు చివరి తేది	శుక్రవారం, 11 అక్టోబర్, 2024, సా॥ 5 గం.ల వరకు.

వేలం అనునది రెండు లాట్స్‌తోకూడి ఉంటుంది మరియు బిడ్స్‌ను సిఫారసుచేసిన ఫార్మేట్‌లో లిక్విడేటర్ కు (ఆన్‌లైన్ లేదా హార్డ్ కాపీ)కు సమర్పించవలెను. కేవలం లాట్-1 కొరకు ఎవరైనా గెలుపొందిన బిడ్డరుదారు లేనట్లైతే మాత్రమే, లాట్-2 లో బ్లాకుల కొరకు వేలం మొదలగుతుంది, పూర్తి ఇ-వేలం ప్రక్రియ యొక్క వివరణాత్మక నియమాలు & షరతులతోపాటు బిడ్ ఫారంను వెబ్‌సైట్ https://nesl.co.in/auction-notices-under-ibc/ నుండి డౌన్‌లోడ్‌చేసుకోవచ్చును.

క్ర సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వు ధర (రూ. లక్షల్లో)	ధరావత్తు (రిజర్వు ధరలో 5%) (రూ. లక్షల్లో)
లాట్ 1	పూర్తిగా కార్పొరేట్ డెటర్ (ఆన్ గోయింగ్ సంబంధించిన ప్రాతిపదికన)	5315.99	265.80

లాట్ 2 లో బ్లాకుల వివరాలు :

క్ర సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వు ధర (రూ. లక్షల్లో)	ధరావత్తు (రిజర్వు ధరలో 5%) (రూ. లక్షల్లో)
బ్లాక్ 1	కొత్తగూడ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.553 లో 1.44 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	337.81	16.89
బ్లాక్ 2	కొత్తగూడ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం. 552 & 573 (18.269946ఎన్ & 79.32707ఇ) లో 1.80 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	421.01	21.05
బ్లాక్ 3	కొత్తగూడ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.499పి& 551 లో 3.33 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	782.11	39.11
బ్లాక్ 4	సంతోష్‌పూర్ పోస్టు, పత్రాపూర్ తహసిల్, గంజాం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) యొక్క బాబన్‌పూర్ (నం.186) & పితంబర్‌పూర్ (నం.230) గ్రామాలలో మైనింగ్ ఆఫీసర్, బెర్హంపూర్, ఒడిషా రాష్ట్రం నుండి 4.929 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ క్వారిస్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	1310.15	65.51
బ్లాక్ 5	ఒడిషా రాష్ట్రం యొక్క బాబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, గంజాం జిల్లా, ఒడిషా కట్టా నం.159/7 మరియు వివిధ కట్టా నం.లు (ఎక.6.886డెస్) వద్ద ఫ్రీహోల్డ్ ల్యాండ్.	304.34	15.22
బ్లాక్ 6	చెంబబరంక్కం గ్రామం, పూనమల్లె తాలూక, తిరువల్లూరు జిల్లా, తమిళనాడు లో సర్వే నం.184/1ఎ1 వద్ద 2.43ఎకరాల ఫ్రీహోల్డ్ ల్యాండ్.	1226.00	61.30
బ్లాక్ 7	మజ్‌హీగాం గ్రామం & మౌజా, తహసిల్‌కొనిసి, గంజాం జిల్లా, బెర్హామోర్, ఒడిషా (ఎక.2.130 డెస్)లో సర్వే నం.లు 119, 130, 155, 169, 181, 352లోని ఫ్రీ హోల్డ్ ల్యాండ్ ఫ్యాక్టరీ భవనముతోసహా, వివిధ కట్టా నం. ల్లోకి వచ్చు ప్లాట్ నం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840, ల్యాండ్ & ఫ్యాక్టరీ భవనము.	176.14	8.81
బ్లాక్ 8	దిగువ ఇచ్చుటగల ప్లాంట్ & మిషనరీ : ఎ. కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.553లో 1.44 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజింగ్. బి. కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.552 & 573 (18.269946ఎన్ & 79.32707ఇ)లో 1.80 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజింగ్. సి. తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామం యొక్క ఎస్‌వై.నం.499పి మరియు 551 లో కలర్ గ్రానైట్ కొరకు లీజుకు తీసుకున్న క్వారీ పరిధి 3.33 హెక్టార్లు.	51.10	2.55
బ్లాక్ 9	దిగువ ఉన్న ప్లాంట్ & మిషనరీల వద్ద : ఎ. బబన్‌పూర్ (నం.186)& పితంబర్‌పూర్ (నం.230), సంతోష్‌పూర్ పోస్టు, పత్రాపూర్ తహసిల్, గంజాం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) గ్రామాలలో మైనింగ్ ఆఫీసర్, బర్హాంపూర్, ఒడిషా రాష్ట్రం నుండి లీజ్, 4.929 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ ఖారీస్ & స్టీడ్ కొరకు ఖ్వారీ లీజ్. బి. బాబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, గంజాం జిల్లా, ఒడిషా, కట్టా నం.159/7 & వివిధ కట్టా నం.లు (ఎక.6.886డెస్) ఒడిషా రాష్ట్రం. సి. మజ్‌హిగాం గ్రామం& మౌజా, తహసిల్‌ఒనిషి, గంజాం జిల్లా, బెర్హామోర్, ఒడిషా (ఎక.2.130డెస్), సర్వే నం. 119, 130, 155, 169, 181, 352లోకి వచ్చు ప్లాట్ నం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840, ల్యాండ్ & ఫ్యాక్టరీ భవనము, వివిధ కట్టా నం.లు సర్వే నం.లు 119, 130, 155, 169, 181, 352లలోకి వచ్చు ప్లాట్ నం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840, ల్యాండ్ & ఫ్యాక్టరీ భవనము.	117.18	5.86
బ్లాక్ 10	దిగువ ఉన్న వద్ద ప్లాంట్& మిషనరీ : ఎస్‌ఎఫ్ నం.27, మీలిసాతివాడ గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర.-532 201.	34.26	1.71
బ్లాక్ 11	దిగువ ఉన్న వద్ద ప్లాంట్ & మిషనరీ : హనకాడపుర గ్రామం, కనకపుర తాలూక, రామనగర జిల్లా, కర్నాటక-562 117.	37.80	1.89
బ్లాక్ 12	దిగువ ఉన్న వద్ద స్టాక్ / ఇన్వెంటరీ (ఖ్వారీలో గ్రానైట్ స్లాబ్స్ / బ్లాక్స్ / స్టోన్స్ యొక్క మెజార్లి కలిగియుంది) : ఎ. కొత్తగట్టు గ్రామం, శంకర పట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.553 లో 1.44 హెక్టార్ల విస్తీర్ణంపై కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్. బి. కొత్తగట్టు గ్రామం, శంకర పట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.552 & 573 (18.269946ఎన్ & 79.32707ఇ)లో 1.80 హెక్టార్ల విస్తీర్ణంపై కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్. సి. కొత్తగట్టు గ్రామం, శంకర పట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.499పి& 551 లో 3.33 హెక్టార్ల విస్తీర్ణంపై కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్.	414.25	20.71
బ్లాక్ 13	దిగువ ఉన్న వద్ద స్టాక్ / ఇన్వెంటరీ (ఖ్వారీలో గ్రానైట్ స్లాబ్స్ / బ్లాక్స్ / స్టోన్స్ యొక్క మెజార్లి కలిగియుంది): ఎ. బాబన్‌పూర్ (నం.186) & పితంబర్‌పూర్ (నం.230, సంతోష్‌పూర్ పోస్టు, పత్రాపూర్ తహసిల్, గంజాం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) గ్రామాలలో 4.929 హెక్టార్ల విస్తీర్ణంపై వ్యాప్తితో కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్. బి. బబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, జిల్లా గంజాం, ఒడిషా, కట్టా నం.159/7 మరియు వివిధ కట్టా నం.లు (ఎక.6.886డెస్) ఒడిషా రాష్ట్రం.	69.09	3.45
బ్లాక్ 14	హనకదాపూర గ్రామం, కనకపూర తాలూక, రామానగర జిల్లా, కర్నాటక-562117 వద్ద స్టాక్ / ఇన్వెంటరీ (గ్రానైట్‌స్లాబ్స్/ బ్లాక్స్/ స్టోన్స్ యొక్క మేజర్లీ కలిగియుంది)	27.97	1.40
బ్లాక్ 15	ఇచ్చుట దిగు ఆఫీసు ఇక్విప్మెంట్ : నం.45, మొదటి మెయిన్ రోడ్, గాంధీనగర్, అద్యార్, చెన్నై-600020.	1.88	0.09
బ్లాక్ 16	కార్ (వెహికల్-స్కార్పియో : కెఎ-05-ఎంఎ-7287 - చాసిస్ నంబరు - ఎంఎ1టిఎ2డబ్ల్యుజియక్స్‌హెచ్2ఎఫ్16647 - రిజిస్ట్రేషన్ తేది- 14 జులై 2017	4.90	0.25

బిడ్డరుదారులు వివరణాత్మక నియమాలు & షరతులను మరియు టెండరు పత్రాలు (ఇ-వేలం ప్రక్రియ మెమోరండం)ను వెబ్‌సైట్: https://nbid.nesl.co.in/app/login ద్వారా పరిశీలించవచ్చును మరియు వేలం అమ్మకం ప్రకటన కొరకు www.ibbi.gov.in ను కూడా దర్శించవచ్చును. వారు ఇమెయిల్ : araventhanse@nesl.co.in, ipsupport@nesl.co.in, sankar@nesl.co.in, ద్వారా సంప్రదించచ్చును లేదా క్రింది సంకతందారున్ని freeworldliquidation@gmail.com వద్ద వ్రాయవచ్చును, సంప్రదించు నంబర్లు : శ్రీ అరవెంతం ఎస్ఇ +91-9384676709, లేదా సంప్రదించండి: శ్రీ సుదంషు పాండే, మొబైల్ నం. +91-98219 16190. వడ్డీ, చార్జీలు లేదా వర్తించునట్లుగా పన్నులుతోపాటు బిడ్ ధరను చెల్లింపులు గెలుపొందిన బిడ్డరుదారుచేత ఇ-వేలం అమ్మకం ప్రక్రియ మెమోరండంలో ఇచ్చిన కాలవ్యవధిలోగా పూర్తిచేయవలెను మరియు అలా చేయుటలో విఫలం చెందిన అతనికి పెనల్ వేలం కొరకు ఆస్కారం ఉండదు, మరియు డిపాజిట్‌చేసిన మొత్తాలు పరిమితి లేకుండా జప్తుచేయబడుతుంది. మరియు అమ్మకం అమ్మకంను రద్దుచేసుకోవచ్చును. ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులర్ 31ఎ(1)(హెచ్) అనగా., స్టాక్‌హోల్డర్స్ కన్సల్టేషన్ కమిటీ తో సంప్రదింపుల్లో, లిక్విడేటర్ అనుకూలమైన కాలవ్యవధి కొరకు చెల్లింపుల కాలవ్యవధిని తొంభై రోజులకు పొడిగించుటకు ఆమోదించవచ్చును. లిక్విడేటర్ ఏదేని స్థాయిలో వేలం ప్రొసిడింగ్ నుండి ఏదేని ఆస్తిని తీసివేయు లేదా భాగంను తీసివేయు లేదా ఇ-వేలంను నిలిపివేయు/రద్దుచేయు లేదా ఏదేని లేదా అన్ని ఆఫర్లను / బిడ్స్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు సరైన హక్కును కలిగియుంటారు. అమ్మకపు ప్రకటనలో ఏవేని ఆధునీకరణలను వెబ్‌సైట్ https://nbid.nesl.co.in/app/login పై అప్‌లోడ్ చేయబడుతాయి, బిడ్డరుదారులందరూ దయచేసి నిరంతరాయంగా వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రదేశం : చెన్నై
తేది : 12.09.2024

సం/- ఎంజి చంద్రశేఖరన్
ఫ్రీ వర్ల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్ (ఇన్ లిక్విడేషన్)
ఐబిబిఐ రిజిస్టరింగ్ నం. : ఐబిబిఐ/ఐపిఎ-003/00337/2021-2022/13620
ఎఎఫ్ఎ వాలిడిటీ తేది : 30.06.2025
చిరునామా : ఫ్లాట్ నం.104, తియానా, హీరానందని ఇల్లు, 5/63, పాత మహబలిపురం రోడ్ (ఓఎంఆర్), ఇగట్టూర్ గ్రామం, నావలూర్ పోస్టు ఆఫీసు, మరిన మాల్ దగ్గర, చెంగల్‌పట్ జిల్లా, తమిళనాడు-600130.

ఉద్ధృతంగానే గోదావరి

సఖినేటిపల్లి లంకలో నీట మునిగిన ఇళ్లు

- భద్రాచలం వద్ద 48.4 అడుగులు
- ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

ప్రజాశక్తి - యంత్రాంగం

గోదావరి ఉధృతి కొనసాగుతోంది. భద్రాచలం బుధవారం ఉదయం 50.3 అడుగులకు చేరిన నీటిమట్టం సాయంకాలానికి 48.4 అడుగులకు చేరింది. ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతూనే ఉంది. శబరి కొంత తగ్గింది. చింతూరు వద్ద 44 అడుగుల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద గడిచిన 24 గంటల క్రితం 12.20 అడుగులు ఉన్న నీటిమట్టం సాయంత్రానికి 15 అడుగులకు చేరింది. 13 అడుగుల నీటిమట్టం దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యారేజీకి చెందిన 175 గేట్లను ఎత్తి 14,82,519 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద స్వల్పంగా తగ్గి 49 అడుగులకు నీటి మట్టం చేరుకుంది. ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది.

చింతూరుకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

విలీన మండలాలైన విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలం - కుంట జాతీయ రహదారిపై పలు చోట్ల వరద నీరు చేరడంతో అంతర్రాష్ట్ర రవాణా నిలిచిపోయింది. డొంకరాయి రిజర్వాయర్ నుంచి నీటి విడుదలను నిలిపివేశామని, బలిమెల రిజర్వాయర్ నుంచి 20 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు చింతూరు మండల కేంద్రానికి చేరుకుని సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. విఆర్.పురం మండలంలోని పలు గ్రామాల వారు రేఖపల్లికి వచ్చి పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. ఈ మండలంలో శ్రీరామగిరి వాసులపై వరద తీవ్ర ప్రభావం చూపింది. వారంతా గుట్టలపైకి చేరి గుడారాలు వేసుకున్నారు.

రేఖపల్లిలో గుడారాలు ఏర్పాటు చేసుకుంటున్న వరద బాధితులు

కుక్కునూరు ఎ-బ్లాక్‌లోకి వరద

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని 25 గ్రామాలకు ఇప్పటికే రాకపోకలు నిలిచిపోయాయి. కుక్కునూరు ఎ-బ్లాక్ ఇళ్లలోకి వరదనీరు చేరడంతో బాధితులను కివ్వాక పునరావాస కాలనీకి, కౌండిన్యముక్తి గ్రామానికి చెందిన 60 కుటుంబాలు మర్రిపాడు పునరావాస కాలనీకి అధికారులు తరలించారు. పోలవరం ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో కడెమ్మ వంతెన పూర్తిగా నీటి మునగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పశ్చిమగోదావరి జిల్లాలోని వశిష్ఠగోదావరి ఉధృతికి లంక గ్రామాలు ముంపుటంచున ఉన్నాయి. ఆచంట మండలంలో లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

ముంపులో లంకలు

కాటన్ బ్యారేజీ నుంచి దిగువకు 14 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేయడంతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 36 లంక గ్రామాలు ముంపునకు గురయ్యాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నం లంక, అయినవిల్లి మండలం వీరవెల్లిపాలెం, మూలపాలెం, కొందుకుదురు, అయినవిల్లిలంక, పల్లపులంక, శానపల్లిలంక, అద్దంకి వారిలంక, పి.గన్నవరం మండలం శివాయలంక, గంటిపెదపూడి లంక, అరిగెల వారిలంక, ఊడిమూడిలంక, బూరుగులంక, పెదపట్నం లంకల్లో ఆవాసాల్లోకి వరదనీరు చేరింది. వరదలతో లంకల్లోని సుమారు 7,600 ఎకరాల్లో ఉద్యాన పంటలు ముంపునకు గురైనట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. తూర్పు గోదావరి జిల్లాలో కేతావారి లంక, వెదుర్లమ్మ లంక, గోదావరి గట్టు కింద బిడ్జి లంక నుంచి 204 మంది వరద బాధితులను రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

జి.మల్లికార్జున (ఫైల్)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. దయ్యాలకుంటపల్లి గ్రామానికి చెందిన జి.మల్లికార్జున (45)కు కెె.అగ్రహారం గ్రామంలో 3.50 ఎకరాల సొంత భూమి ఉంది. పంటల సాగు, బోర్లు వేసేందుకు దాదాపు రూ. ఎనిమిది లక్షల వరకు అప్పులు చేశారు. గత నాలుగేళ్లుగా ఆశించిన స్థాయిలో పంటలు చేతికందకపోవడంతో అప్పులకు వడ్డీ భారం అధికమైంది. అప్పులు తీరే దారిలేకపోవడంతో క్రిమిసంహారక మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సామ్‌సంగ్‌లో 200 మందిపై వేటు..!

న్యూఢిల్లీ : దిగ్గజ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇండియా తన 200 మంది ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో ఉంది. దేశంలో ఆ కంపెనీ వ్యాపారం మందగించడంతో కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్‌లుగా పని చేస్తున్న పలువురిపై వేటు వేయాలని నిర్ణయించుకుందని సమాచారం. ఆ సంస్థలో మొత్తంగా 2000 పైగా ఎగ్జిక్యూటివ్‌లు పని చేస్తున్నారు. ఇందులో 10 శాతం మందికి ఉద్వాసన పలకనుంది. ఇటీవల ఆ సంస్థ అమ్మకాల్లో పతనం చోటు చేసుకోవడంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.

దుగ్గిరాల మండలంలో వ్యవసాయ కార్మికులతో మాట్లాడుతున్న వి వెంకటేశ్వర్లు

వ్యవసాయ కార్మికులను ఆదుకోండి

- ప్రతి కుటుంబానికీ రూ.10 వేలు ఆర్థిక సాయం చేయాలి : వ్యకాస డిమాండ్

ప్రజాశక్తి - దుగ్గిరాల (గుంటూరు జిల్లా)

కృష్ణానది ముంపుతో కరకట్ట పరివాహక గ్రామాలు, పొలాలు నీట మునిగిపోవడంతో వ్యవసాయ కార్మికులకు పనుల్లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు తెలిపారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో ముంపునకు గురైన వీర్లపాలెం, పెద కొండూరు, గొడవర్రు గ్రామాలలో ఆయన బుధవారం పరిశీలించారు. వ్యవసాయ కార్మికులతో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరద వలన పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. గత పది రోజులుగా పనుల్లేక వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మికుల కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయాలని, రెండు నెలలపాటు కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా, ప్రయివేటు సంస్థలు ఇచ్చిన అప్పులను రెండు నెలలపాటు వాయిదా వేయించాలని, వడ్డీ మాఫీ చేయాలని, ఉపాధి హామీ పనులు కల్పించాలని, గతంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని, పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పంటల నష్టం అంచనా వేసి వెంటనే పరిహారం చెల్లించాలని, ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన పంటలకు విత్తనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, వ్యవసాయ కార్మికులు కర్రీ నాగేశ్వరావు, ఎస్ శ్యామల, బి పద్మజ, పి లలిత, పి కపాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిచ్చుమిల్లిలో రహదారిపై తగ్గని వరద

తగ్గిన ముంపు.. కదలని వరద

- శాంతించిన కొల్లేరు

ప్రజాశక్తి - మండవల్లి

తొమ్మిది రోజులుగా పెరుగుతూ వచ్చిన కొల్లేరు వరదకాస్త నెమ్మదించింది. మంగళవారం 3.5 మీటర్లకు చేరిన కొల్లేటి నీటిమట్టం బుధవారానికి 3.36 మీటర్లకు తగ్గింది. దీంతో అధికారులు, ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. లంక గ్రామాలు ఇంకా జల దిగ్బంధంలోనే కొనసాగుతున్నాయి. రోడ్లపైకి చేరిన వరద నీరు ఏమాత్రం తగ్గలేదు. దీంతో నిత్యావసర సరుకులు, తాగునీటి కోసం నాటు పడవలపై జనం రాకపోకలు సాగిస్తున్నారు.

ఇ-కామర్స్‌లోకి హస్తకళలు

- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లతో సంప్రదింపుల యోచన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో హస్తకళలకు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించేందుకు కసరత్తు జరుగుతోంది. ప్రధానంగా ఆన్‌లైన్ అమ్మకాలకు పెద్దపీట వేయడం, కళాకారులకు ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించడం, షో రూమ్‌లను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. దీనిలో భాగంగా ఆన్‌లైన్‌లో కూడా విక్రయించేందుకు ప్రతిపాదిస్తున్నారు. ముఖ్యంగా ఇ-కామర్స్ రంగాల్లో పేరెన్నికగన్న అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలతో సంప్రదింపులు చేయాలని యోచిస్తున్నారు. లేపాక్షికి ఉన్నట్లుగానే ప్రత్యేక వెబ్‌సైట్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. .మొత్తం మీద హస్తకళల ద్వారా ఏటా వంద కోట్ల వ్యాపారం జరిగేలా చూడాలన్నది లక్ష్యం. తిరుమల, విశాఖపట్నం, ఢిల్లీల్లో గతంలో ఉన్న షోరూమ్‌లను పునరుద్ధరించాలని, ఇటువంటివే రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అదే విధంగా హస్త కళలకు ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ఎక్కువ సంఖ్యలో క్రాఫ్ట్ బజార్లు, మేళాలను ఏర్పాటుచేయాలని సంబంధిత శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక కళాకృతిని గుర్తించి ప్రోత్సహించాలని, అద్భుత కళాకృతులు చేసిన వారికి రాష్ట్రస్థాయి అవార్డులు ఇవ్వాలని ఈ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	74832458	వెలిజాల వెంకటేష్	11-01-24	152000	0189-గుంటూరు	21-09-2024 3.30 PM
2	75014049	మంగ వెంకటేష్	13-02-24	28000	0189-గుంటూరు	21-09-2024 3.30 PM
3	72525452	మన్యం వినోద్ కుమార్	08-06-20	113865	0214-తిరుపతి	23-09-2024 3.30 PM
4	73609338	పువ్వలదాసు సత్యనారాయణ	12-07-22	128400	0215-రాజమండ్రి	21-09-2024 3.30 PM
5	74323649	సుక్కిరెడ్డి వెంకటేశ్వర్లు	28-06-23	34000	0215-రాజమండ్రి	21-09-2024 3.30 PM
6	75111266	సతీష్ కుమార్ అంగడి	22-03-24	95800	0473-నెల్లూరు	21-09-2024 3.30 PM
7	74560513	కోనూరు నాగ శేఖర్	25-09-23	90500	0473-నెల్లూరు	21-09-2024 3.30 PM
8	73589159	పవన్ కుమార్ మారం	28-06-22	200000	0568-వన్ టౌన్ విజయవాడ	21-09-2024 3.30 PM
9	73592399	మణికంఠ పసుపులేటి	29-06-22	141000	0568-వన్ టౌన్ విజయవాడ	21-09-2024 3.30 PM
10	74415753	ముబారక్ బాషా షేక్	31-07-23	162800	0704-కడప	25-09-2024 3.30 PM
11	75157656	నెట్టెం మహేశ్వర్ నాయుడు	15-04-24	400800	0705-అనంతపూర్	21-09-2024 3.30 PM
12	74247406	షేక్ ఫయాజ్	01-06-23	192000	0705-అనంతపూర్	21-09-2024 3.30 PM
13	74296573	నామాల రమేష్ బాబు	17-06-23	177000	1013-ప్రొద్దుటూరు	21-09-2024 3.30 PM
14	75016927	సిస్టా రామలక్ష్మి జ్యోతి	14-02-24	596000	1032-అనకాపల్లి	21-09-2024 3.30 PM
15	74756882	గుత్తా వెంకట బాలకృష్ణ	14-12-23	326000	1032-అనకాపల్లి	21-09-2024 3.30 PM
16	74298569	యక్కల సుబ్బమ్మ	19-06-23	30900	1624-పిడుగురాళ్ల	23-09-2024 3.30 PM
17	74278270	ఎస్ పారిజాతమ్మ	12-06-23	492000	1933-అదోని	21-09-2024 3.30 PM
18	75239917	జి సుధాకర్	15-05-24	354000	2025-రాయదుర్గం	24-09-2024 3.30 PM
19	74292266	ఉప్పర సీతారామప్ప	16-06-23	58000	2025-రాయదుర్గం	24-09-2024 3.30 PM
20	75081188	సొలమ్మగారి శివ ప్రసాదరాజు	12-03-24	405000	2057-రాజంపేట	21-09-2024 3.30 PM
21	73254371	దూదేకుల మునిబాషా	29-09-21	333000	2259-మాచెర్ల	23-09-2024 3.30 PM
22	74146921	అంబవరం ప్రతాప్ రెడ్డి	26-04-23	214500	2275-బద్వేల్	23-09-2024 3.30 PM
23	75212549	బసిరెడ్డి అంకిరెడ్డి	04-05-24	118600	2275-బద్వేల్	23-09-2024 3.30 PM
24	74290157	మన్నె రామాంజనేయులు	15-06-23	35000	2383-పాలకొల్లు	23-09-2024 3.30 PM
25	74256077	చోడిపిల్లి గంగరాజు	05-06-23	40900	2389-తుని	23-09-2024 3.30 PM
26	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	24-09-2024 3.30 PM
27	73558824	గుండ్రెడ్డి రామకోటేశ్వర రావు	07-06-22	1360000	2392-చీరాల	24-09-2024 3.30 PM
28	74288638	మాధవరం రమేష్	15-06-23	130000	2438-యెమ్మిగనూరు	23-09-2024 3.30 PM
29	74078441	దేవరకొండ వెంకటలక్ష్మి	24-03-23	43700	2477-తెనాలి	23-09-2024 3.30 PM
30	74360906	పందేనబోయిన రాజా భూపాల్	12-07-23	292558	2993-గిద్దలూరు	24-09-2024 3.30 PM
31	74291497	అన్నెం ఆగస్య	16-06-23	150500	2993-గిద్దలూరు	24-09-2024 3.30 PM
32	74286238	బారెడ్డి భరత్	14-06-23	82000	2993-గిద్దలూరు	24-09-2024 3.30 PM
33	74255211	గుల్లపూడి వెంకటరామారావు	03-06-23	63800	3034-జంగారెడ్డిగూడెం	21-09-2024 3.30 PM
34	74294756	దండు మధుసూదన్ రెడ్డి	17-06-23	43300	3035-కదిరి	24-09-2024 3.30 PM
35	74295671	విజయరాజు జూపూడి	17-06-23	109000	3975-ఎనికేపాడు	23-09-2024 3.30 PM
36	74324797	సింగసాని సోమశేఖర్ రెడ్డి	28-06-23	299000	4159-సి క్యాంప్ సెంటర్ కర్నూలు	25-09-2024 3.30 PM
37	74332203	ఈడిగ వెంకట్రాజా గౌడ్	01-07-23	50000	4159-సి క్యాంప్ సెంటర్ కర్నూలు	25-09-2024 3.30 PM
38	75149374	కట్టెర మనోహర్	10-04-24	70000	4503-రామలక్ష్మణ్ జంక్షన్	23-09-2024 3.30 PM
39	462857017	కట్టెర మనోహర్	02-05-24	45000	4503-రామలక్ష్మణ్ జంక్షన్	23-09-2024 3.30 PM
40	74188242	మందా చిన్నారావు	11-05-23	63500	4520-లంకెలపాలెం	24-09-2024 3.30 PM
41	74332533	కాకొల్లు వరుణ్ తేజ్ శెట్టి	01-07-23	71000	5869-అన్నమయ సర్కిల్-నెల్లూరు	21-09-2024 3.30 PM
42	74302997	చలపతిరావు చింతా	20-06-23	33000	5869-అన్నమయ సర్కిల్-నెల్లూరు	21-09-2024 3.30 PM
43	74628355	ఏర్వ శివలింగ రెడ్డి	21-10-23	150000	6895-ఆత్మకూర్-కర్నూలు	25-09-2024 3.30 PM
44	75337082	తిరుపతి వెంకటరావు	12-06-24	363000	7452- అత్తిలి	23-09-2024 3.30 PM
45	74336589	చికాలే చిరంజీవి	04-07-23	93000	7452-అత్తిలి	23-09-2024 3.30 PM
46	75034798	విజయకుమార్ సరెల్ల	20-02-24	67500	8155-జగ్గంపేట	24-09-2024 3.30 PM
47	74314179	పుట్టా దుర్గ బాబు	26-06-23	66300	8155-జగ్గంపేట	24-09-2024 3.30 PM
48	74332671	పల్లిబోయిన మణికంఠ	01-07-23	33000	8155-జగ్గంపేట	24-09-2024 3.30 PM
49	73954505	తరిమెళ్ల పరిసుధరావు	25-01-23	103000	8162-NGO కాలనీ కడప	25-09-2024 3.30 PM
50	74502726	తరిమెళ్ల పరిసుధరావు	02-09-23	40000	8162-NGO కాలనీ కడప	25-09-2024 3.30 PM
51	74639128	విశ్వనాధపల్లి కనకయ్య	31-10-23	30700	8200-అవనిగడ్డ	23-09-2024 3.30 PM
52	74123250	జంపాల ఉమా మహేశ్వరి	18-04-23	185000	8204-చెంచుపేట-తెనాలి	23-09-2024 3.30 PM
53	74874580	జంపాల ఉమా మహేశ్వరి	02-02-24	58000	8204-చెంచుపేట-తెనాలి	23-09-2024 3.30 PM
54	74657225	ఎస్ మహ్మద్ అఖిల్	04-11-23	75000	8282-చిత్తూరు పట్టణం	23-09-2024 3.30 PM
55	74309955	పెంటకోట తాతనాయుడు	22-06-23	173000	8294-S కోట	25-09-2024 3.30 PM
56	75179981	కర్నాటే జగదీశ్వర్ రెడ్డి	22-04-24	416700	8689-శ్రీశైలం	24-09-2024 3.30 PM
57	74346802	పోతుల హర్షవర్ధన్	06-07-23	76000	8689-శ్రీశైలం	24-09-2024 3.30 PM
58	75303410	మణికాల సత్యం	31-05-24	112000	9146-చింతలపూడి	25-09-2024 3.30 PM
59	74297718	కుప్పల రాతలు	19-06-23	51000	9146-చింతలపూడి	25-09-2024 3.30 PM
60	74317262	ముత్యం రామ శేషంరాజు	27-06-23	17000	9146-చింతలపూడి	25-09-2024 3.30 PM
61	74308735	సత్తెనపల్లి సత్యనారాయణ	22-06-23	16000	9146-చింతలపూడి	25-09-2024 3.30 PM
62	75099456	భూమా నాగరాజు	19-03-24	1193000	9396-నూనెపల్లి	23-09-2024 3.30 PM
63	74807948	భూమా నాగరాజు	04-01-24	538000	9396-నూనెపల్లి	23-09-2024 3.30 PM
64	74814637	భూమా నాగరాజు	06-01-24	517000	9396-నూనెపల్లి	23-09-2024 3.30 PM
65	74309793	పెరుమాళ్ల శ్యామ్ కుమార్	22-06-23	84000	9396-నూనెపల్లి	23-09-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్డు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-09-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

రెండు ప్రపంచాలు

నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూగోళాన్ని రెండు ప్రపంచాలుగా విడగొట్టిన తీరును, ధనిక-పేదల మధ్య అంతరాలను పెంచిన వైనాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) తాజాగా విడుదల చేసిన 'ప్రపంచ వాణిజ్య నివేదిక-2024' అద్దం పట్టింది. డబ్ల్యుటిఓ ఆవిర్భవించిన తరువాత గత 30 ఏళ్ల కాలంలో (1995-2023) సాధించిన అభివృద్ధిని వివరించడం ఈ నివేదిక లక్ష్యం! దానికనుగుణంగానే నివేదిక నిండా గణాంకాలను ఏకరవు పెట్టారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల మీద నయానా-భయానా రుద్దిన సరళీకరణ ఆర్థిక విధానాలు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, నిజాన్ని దాచిపెట్టలేకపోయారు. పెట్టుబడిదారీ విధానం అమలులో అనివార్యంగా మారే సంక్షోభాలు, అవి సృష్టించే సంక్లిష్ట పరిస్థితులను ప్రస్తావించక తప్పని స్థితి! దేశాల మధ్య అంతరాలనే కాదు, ఆ దేశాల్లోని ప్రజల మధ్య పెరుగుతున్న ఆర్థిక అసమానతల్ని పేర్కొనక తప్పలేదు! 'ద్రవ్యోల్బణాన్ని సవరించిన తరువాత ప్రపంచ తలసరి ఆదాయం ఈ 30 ఏళ్ల కాలంలో 65 శాతం పెరిగింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థల ఆదాయం రెండు నుండి మూడు రెట్లు పెరిగింది. ఇది వివిధ దేశాల్లో పేదరికాన్ని తగ్గించింది. విద్యను, ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది' అని ప్రారంభంలో నివేదిక పేర్కొంది. ఇటువంటి మాటల గారడితో నింపివేసినప్పటికీ, 'అనేక దేశాల్లో ఆదాయ పంపిణీలో తీవ్ర అసమానతలు ఉన్నాయి.' ప్రపంచ వ్యాప్తంగా 71.2 కోట్ల ప్రజానీకం ఇంకా తీవ్ర దారిద్ర్యంలో మగ్గుతున్నారు', 'కోవిడ్ సమయంలో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరిగింది' అన్న వ్యాఖ్యలు అసలు వాస్తవాన్ని బట్టబయలు చేస్తున్నాయి.

ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో తక్కువ, మధ్య ఆదాయ దేశాల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని చెప్పిన డబ్ల్యుటిఓ 2009వ సంవత్సరం తరువాత జిడిపి తగ్గుదల, నిరుద్యోగం, పేదరికం పెరగడం వంటి ప్రతికూల ఫలితాలకు మాత్రం తొలుత ఆర్థిక సంక్షోభాన్ని, ఆ తరువాత కరోనాను కారణంగా చూపింది. 'స్వేచ్ఛా వాణిజ్యం ప్రపంచ వ్యాప్తంగా సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించింది. పేదరికాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించింది. అయినా, అనేకమంది వ్యక్తులు, ప్రాంతాలు, వ్యవస్థలు ఈ విధానం నుండి ప్రయోజనం పొందలేకపోతున్నారు' అని పేర్కొంది. అంతేకాదు, ప్రపంచ జనాభాలో 13 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలను లీస్ట్ డెవలప్డ్ కంట్రీస్ (ఎల్.డి.సి)లుగా పేర్కొనడంతో పాటు ఈ దేశాల్లో అంతరాలు తగ్గడానికి బదులుగా మరింతగా పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. కొన్ని ఆసియా దేశాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని తెలిపింది. ఉన్న మాట అంటే ఉలుకెక్కువ అన్నట్టు ఈ విషయాలనే చెబుతూ, ప్రజల కష్టాలకు, కడగళ్లకు కారణం వివరిస్తూ, పరిష్కార మార్గాన్ని చూపుతున్న వారిని తప్పుడు ప్రచారం చేస్తున్నవారిగా చిత్రీకరించడానికి డబ్ల్యుటిఓ ప్రయత్నించింది. 'ఈ విధానాలు పేద దేశాలకు, పేద ప్రజలకు వ్యతిరేకం. ఇవి కొన్ని దేశాల, కొందరు వ్యక్తుల లాభాలను మాత్రమే పెంచుతాయి. కోవిడ్ సమయంలో అనుభవించిన కష్టాలకూ ఇవే కారణం' అని ప్రపంచీకరణను వ్యతిరేకించే కొందరు 'అదే పనిగా ప్రచారం చేస్తున్నారు' అని నివేదికలో డబ్ల్యు.టి.ఓ పేర్కొంది.

పెరుగుతన్న అసమానతల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకతను అధిగమించడానికి ఇప్పటిదాకా వ్యతిరేకించిన సంక్షేమ పథకాలనే డబ్ల్యు.టి.ఓ ఏకరువు పెట్టింది. కార్మికులకు రాయితీలు ఇవ్వడం, ఉచిత విద్య, వైద్యం, తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందచేయడం, నిరుద్యోగులకు భృతి చెల్లించడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ చర్యల ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని చెప్పిన ప్రపంచ వాణిజ్య సంస్థ దానిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రపంచ దేశాలు మరింతగా మార్కెట్ గేట్లను తెరవాలని, వాణిజ్యంలో రక్షణాత్మక విధానాలను ఏమాత్రం అనుసరించకూడదని, ఎగుమతులు, దిగుమతుల అంశాలను మార్కెట్‌కు వదిలి వేయాలని సూచించింది. ఈ సూచనలు ఎవరికి మేలు చేస్తాయో, డబ్ల్యు.టి.ఓ వంటి సంస్థలు ఎవరివైపు మాట్లాడుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా!

మహనీయుల మాట

దురలవాట్లు మొదట్లో సాలెగూళ్ళ లాంటివి. తర్వాత అవి ఇనుప గొలుసులై మిమ్మల్ని బంధిస్తాయి.

- లాంగ్ ఫెలో,
కవి, విద్యావేత్త.

Henry W. Longfellow

విద్వేష విషం చిమ్ముతున్న హిందుత్వ రాజకీయాలు

వ్యాఖ్య

టి. చంద్రమోహన్

మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని హిందుత్వ రాజకీయాలను కొనసాగించడంలో ఎలాంటి రాజీ ఉండదని మోడీ మూడో ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లోనే స్పష్టమైంది. గత మూడు నెలల్లో ముస్లింలను లక్ష్యంగా చేసుకుని అనేక హింసాత్మక ఘటనలు జరిగాయి. ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇవి చోటు చేసుకున్నాయి. విజయోత్సవ వేడుకల సందర్భంగా ఛత్తీస్‌గఢ్ లోని రాయ్‌పూర్ సమీపంలోని అరంగిల్‌లో పశువుల అక్రమ రవాణా సాకుతో జరిగిన మూకదాడిలో ముగ్గురు మరణించారు. పశువుల వ్యాపారులు కావడమే వారు చేసిన ఏకైక నేరం. బిజెపి పాలిత మధ్యప్రదేశ్ లోని మండలా జిల్లాలో 11 మంది తమ రిఫ్రిజిరేటర్లలో గొడ్డు మాంసం ఉంచారని ఆరోపిస్తూ పోలీసులు అరెస్టు చేసిన తర్వాత స్థానిక యంత్రాంగం వారి ఇళ్లను బుల్డోజర్లతో ధ్వంసం చేసింది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరాఖండ్, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో కూడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా హర్యానాలో ఆవుల అక్రమ రవాణా చేస్తున్నాడనే అనుమానంతో పన్నెండవ తరగతి చదువుతున్న ఆర్యన్ మిశ్రాను గోరక్షక ముఠా తుపాకీతో కాల్చి చంపింది.

కుకీ మైనారిటీలపై జరుగుతున్న హింస మణిపూర్‌లో అశాంతికి దారితీస్తోంది. 2023 మే నెలలో మత ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుండి రాష్ట్రం రెండుగా విభజించబడింది. మతపరమైన విభజనను, మైనారిటీలపై హింసను సృష్టించడం హిందుత్వ శక్తుల సాధారణ రాజకీయాల్లో భాగంగా వుంది. దాంతో అస్సాంలోని మైనారిటీలపై పెద్ద ఎత్తున హింస జరుగుతోంది. ముఖ్యమంత్రి, మంత్రుల నాయకత్వంలో సంఘ్ పరివార్ మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి ముస్లింలపై పెద్ద ఎత్తున దాడికి పాల్పడుతోంది. శాసనసభను సైతం ముస్లిం వ్యతిరేకతకు వేదికగా చేసుకుంటున్నారు. రాష్ట్ర జనాభాలో మూడో వంతు ఉన్న ముస్లింలను చొరబాటుదారులుగా, విదేశీయులుగా చిత్రీకరిస్తున్నారు.



> రాష్ట్రంలో దారుణమైన అత్యాచారాలు, హింసాత్మక ఘటనలు నానాటికీ పెరిగిపోతున్నప్పటికీ మహిళలకు రక్షణ కల్పించడంలో హిమంత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నేరాలు దాదాపు అన్ని వర్గాల వారు చేసినప్పటికీ, ముస్లింలను మాత్రమే నేరస్తులు అంటారు. వరద బాధితులకు ప్రభుత్వం సాయం అందించలేకపోయింది. నిరుద్యోగం పెరుగుతోంది. అస్సాం యువత ఉపాధి వెతుక్కుంటూ దక్షిణాది రాష్ట్రాలకు వెళ్తున్నారు. ముఖ్యమంత్రిపైనా, ఆయన కుటుంబంపైనా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. అన్ని విధాలుగా శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా తయారౌతోంది. ముఖ్యమంత్రిగా వున్న హిమంత ప్రజా సమస్యలను పరిష్కరించి నేరాలను నియంత్రించాల్సింది పోయి...మైనారిటీలపై విష ప్రచారానికి నాయకత్వం వహిస్తూ రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు.

రాష్ట్రం ఎన్నడూ వినని 'వరద జిహాద్' వంటి విద్వేష ప్రచారాన్ని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మొదలెట్టారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్డీఏ కూటమి కన్వీనర్‌గా కూడా వున్న హిమంత విద్వేషం ద్వారా మతపరమైన విషాన్ని చిమ్ముతున్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న విభజన రాజకీయాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు, విద్వేషపూరిత ప్రచారాలు హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి.

గుజరాత్ మాదిరిగా అస్సాంను హిందుత్వ శక్తులకు మరో ప్రయోగశాలగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అస్సాంలో కాంగ్రెస్ మాజీ నేత హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేక వైఖరిని అవలంబించడంలో అపఖ్యాతి పాలైంది. హిమంత అధికారంలోకి వచ్చినప్పటి నుండి, మదర్సాలను లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపట్టసాగారు. చట్ట విరుద్ధమనే ఆరోపణలతో అనేక మదర్సాలను మూసివేశారు లేదా కూల్చివేశారు. చాలా చోట్ల మైనారిటీలపై దౌర్జన్యాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు చూసీచూడనట్లు, పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దాడి చేసిన వారిని పూలతో పూజిస్తారు. ముస్లింలను తప్పుడు కేసుల్లో ఇరికించి జైల్లో పెడుతున్నారు. లౌకికవాదులు, మతపరమైన మైనారిటీలు భయపడుతున్నట్లుగానే...అస్సాంలో పౌరసత్వ సవరణ చట్టం అమలు ఫలితంగా పౌరులపై విదేశీయులనే ముద్ర వేసి, వారిని నిర్బంధ శిబిరాలకు తరలించారు. గత వారం, పోలీస్ స్టేషన్లో అదుపులోకి తీసుకున్న 28 మంది ముస్లింలను గోల్‌పరా జిల్లాలోని నిర్బంధ శిబిరానికి తరలించారు.

అస్సాం అసెంబ్లీలో ముస్లింలకున్న ప్రార్థన విరామాన్ని తొలగించారు. ముస్లింలు ఎంతటి అభద్రతా భావంతో వున్నారో చెప్పడానికిది తాజా ఉదాహరణ. శుక్రవారం ప్రార్థనలకు ముస్లిం ఎమ్మెల్యేలకు అనుమతించిన రెండు గంటల విరామాన్ని తొలగిస్తూ రూల్ 11ని సవరించారు. బ్రిటీష్ పాలనా కాలం నుండి ఇది అమలులో ఉంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఈ సవరణను వ్యతిరేకించలేదు. ముస్లిం వివాహ చట్టం రద్దు చేయబడింది. పైగా ముస్లిం వివాహాలు, విడాకుల నమోదును తప్పనిసరి చేస్తూ చట్టం ప్రవేశపెట్టబడింది. ఏకరూప పౌర స్మృతి అమలుకు ఇది తొలి అడుగు.

ముఖ్యమంత్రిగా తాను చేసిన ప్రమాణాన్ని హిమంత ప్రతి రోజూ ఉల్లంఘిస్తున్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, భయం, పక్షపాతం, అభిమానం, ద్వేషం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తానని ప్రమాణం చేసిన ఆయన...తాను హిందువుల పక్షాన ఉన్నానని బహిరంగంగా ప్రకటించారు. అస్సాంలో వరదలకు మేఘాలయలోని 'ముస్లిం సెక్స్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేఘాలయ' (యు.ఎస్.టి.ఎమ్) కారణమని, ముస్లింలకు భూమిని విక్రయించడానికి ముఖ్యమంత్రి అనుమతి తప్పనిసరని కూడా చెప్పారు. ఇలా అనేక నిర్ణయాలలో ముస్లింల పట్ల ద్వేషం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది అనాగరికమైంది మాత్రమే కాదు. ప్రమాదకరమైంది కూడా.

పౌరసత్వాన్ని నిరూపించడానికి తగిన పత్రాలు లేవని ఎన్.ఆర్.సి జాబితా ఆరోపించిన రాష్ట్రంలో అప్పటి నుండి 18 లక్షల మందికి పైగా ప్రజలు బహిష్కరణకు గురయ్యారు. ముస్లింల ఇళ్లను అదేపనిగా కూల్చివేస్తూనే వున్నారు. వారిని ప్రభుత్వం బయటి వ్యక్తులు, ఆక్రమణదారులు అని పిలుస్తోంది. మూడు సంవత్సరాల క్రితం దరాంగ్‌లోని ముస్లింల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు పోలీసులు భయంకరమైన హింసకు పాల్పడ్డారు. ఆ దారుణాన్ని ఫోటో తీశాడని మొయినుల్ హక్ అనే ఫోటోగ్రాఫర్‌ను పోలీసులు కాల్చి చంపారు. అంతటితో ఆగక అతని ఛాతీపైకి ఎక్కి నృత్యం చేశారు. ఆ రోజు 1,400 ముస్లిం కుటుంబాలు నిర్వాసితులయ్యాయి. చాలా చోట్ల ఇలాంటి ఘటనలు జరిగాయి. హిమంత బిశ్వ పాలనలో అస్సాం ముస్లింల ముఖ్యంగా మియావో ముస్లింల ఉనికి తీవ్ర ప్రమాదంలో పడింది. వర్గాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం వల్ల, ప్రజల మధ్య మతపరమైన విభజనను, సంకుచిత మనస్తత్వాన్ని పెంచేందుకు కొన్ని ఘటనలను ఉపయోగించడం వల్ల పరిస్థితి తీవ్రతరం అవుతున్నది. 'స్వదేశీయులు-బయటివారు' అన్న విభజనతో ఆ చీలిక మరింత పెరుగుతున్నది. శివసాగర్ పట్టణంలో, పదిహేడేళ్ల బాలికను వేధించిన ఘటనలో ఇద్దరు మార్వాడీ వర్తకులకు తీవ్ర బెదిరింపులు వచ్చాయి. ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవడానికి బదులు మార్వాడీ సమాజం మొత్తాన్ని నిందించారు. బయటివారు, అస్సామీ యేతర వ్యాపారులు అంటూ ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. రాష్ట్ర మంత్రి, పోలీసు సూపరింటెండెంట్ సమక్షంలో మార్వాడీ సంఘ ప్రతినిధులు శివసాగర్ పట్టణంలో మోకరిల్లి క్షమాపణలు చెప్పారు. మరొక ఘటనలో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి మద్దతు ఉన్న కొన్ని సంస్థలు...మియా ముస్లింలను అస్సాం వదిలి వెళ్ళమన్నాయి. ఎగువ అస్సాం నుండి వేలాది మంది ముస్లింలు పారిపోవాల్సి వచ్చింది.

రాష్ట్రంలో దారుణమైన అత్యాచారాలు, హింసాత్మక ఘటనలు నానాటికీ పెరిగి పోతున్నప్పటికీ మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నేరాలు దాదాపు అన్ని వర్గాల వారు చేసినప్పటికీ, ముస్లింలను మాత్రమే నేరస్తులు అంటారు. వరద బాధితులకు ప్రభుత్వం సాయం అందించలేక పోయింది. నిరుద్యోగం పెరుగుతోంది. అస్సాం యువత ఉపాధి వెతుక్కుంటూ దక్షిణాది రాష్ట్రాలకు వెళ్తున్నారు. ముఖ్యమంత్రిపైనా, ఆయన కుటుంబం పైనా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. అన్ని విధాలుగా శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా తయారవుతోంది.

ముఖ్యమంత్రిగా వున్న హిమంత బిశ్వ ప్రజా సమస్యలను పరిష్కరించి నేరాలను నియంత్రించాల్సింది పోయి... మైనారిటీలపై విష ప్రచారానికి నాయకత్వం వహిస్తూ రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. హిమంత ప్రభుత్వం మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని, మైనారిటీ వర్గాలకు, స్థానికేతరులకు తగిన రక్షణ కల్పించడంలో విఫలమైందని, అధికారంలో కొనసాగడానికి రాజ్యాంగబద్ధమైన, నైతిక హక్కు లేదని ప్రతిపక్షం ఆరోపించింది. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ 18 విపక్షాలు రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించాయి.

/'దేశాభిమాని' సౌజన్యంతో/

సందర్భం

ఆపదలో ఆంధ్రప్రదేశ్

భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రం పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. బుడమేరు, కృష్ణా వరదలతో బెజవాడలో పౌర జీవనం తీవ్రంగా దెబ్బతినగా, ఆ కష్టం తీరక ముందే రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రను దారుణంగా దెబ్బతీశాయి. ఏజెన్సీ ప్రాంతంలో వందలాది గ్రామాలకు రాకపోకలు కూడా ఆగిపోయాయి. బెజవాడలో పలు ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా అపార ధన నష్టం వాటిల్లింది. వారి సహాయక చర్యల్లో ప్రభుత్వం తలమునకలుగా ఉండాల్సి వచ్చింది. గండ్లు పూడ్చడానికి సైన్యం సహాయం సైతం తీసుకోవాల్సి వచ్చింది. ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా చెరువులూ, వాగులూ పొంగి పొర్లుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాలూ దెబ్బతిన్నాయి. పంటల నష్టం అపారం. ఖరీఫ్ దెబ్బతినగా రైతులకూ, రైతు కూలీలకు దిక్కుతోచని స్థితి. తక్షణ పరిస్థితిని, దీర్ఘ కాలిక ప్రభావాన్ని అంచనా వేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉపశమన కార్యక్రమాలు, చేయూత ప్రణాళికల్ని అమలు చేయాల్సి ఉంది. దెబ్బతిన్న మౌలిక వసతుల్ని బాగు చెయ్యడం, చిట్టచివరి వ్యక్తికి కూడా సాయం అందేలా చూడడం, జనజీవనం, ఉపాధి కార్యక్రమాలు తిరిగి మామూలు పరిస్థితికి వచ్చేలా తోడ్పాటు అందించాలి. వీటన్నిటికీ నిధులు అవసరం. కావున కేంద్రం జాగు చెయ్యక అదనపు నిధుల్ని అందించాలి. ఆపద తీవ్రత దృష్ట్యా జాతీయ విపత్తుగా ప్రకటించి మొదటి విడత నిధుల్ని వెంటనే అందించాలి. జరిగిన నష్టంతో పాటు, వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పని చేయాల్సి ఉంది. కరోనా తర్వాత రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి పెద్ద విపత్తు ఇదే.

- డా॥డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం, విజయనగరం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

అంతర్జాతీయం

రణం - పర్యావరణం

పి. దక్షిణామూర్తి

ఫిబ్రవరి 2022లో ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. అలాగే అక్టోబరు 2023 నుండి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధాల్లో అన్ని పక్షాలకు చెందిన సైనికులు, ఇతర సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున సామాన్య ప్రజానీకం ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఊచకోత ఈ విధంగా సాగుతూంటే మరోవైపు యుద్ధాల్లో వాడే మందుగుండు సామగ్రి, బాంబులూ, వేలాది యుద్ధ ట్యాంకులు, విమానాలూ వదిలే కాలుష్యం తదితరాల వలన పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, పర్యావరణానికి వాటిల్లుతున్న ఇటువంటి ముప్పు వలన నేటి తరమే కాక రాబోయే తరాలు కూడా పలు ఇబ్బందులు పడ్తాయనీ, ఈ నష్టాన్ని పూడ్చడం చాలా కష్టమని పర్యావరణ పరిరక్షణ కోసం పరితపించే మేధావులూ, సంస్థలూ గగ్గోలు పెడ్తున్నాయి. ఒక జాతి మొత్తాన్నీ నిర్మూలించేందుకు సాగుతున్న నరమేధాన్ని "జినోసైడ్" అంటున్నారు. ఈ విధంగా యుద్ధాల ద్వారా, మానవ చర్యల వలన జరిగే పర్యావరణ విధ్వంసాన్ని "ఎకోసైడ్" అంటున్నారు. ఇటీవల జరుగుతున్న రెండు యుద్ధాలూ అటువంటి 'ఎకోసైడ్'కి దారితీసే ప్రమాదం ఉందనీ మళ్ళీ ఆ ప్రాంతాల్లో పర్యావరణాన్ని సాధారణ స్థితికి తీసుకొని రావడం దాదాపు అసాధ్యమనీ, ఒకవేళ ప్రయత్నించినా అందుకు కొన్ని దశాబ్దాలు పడ్తుందనీ పర్యావరణ వేత్తలు మొత్తు కుంటున్నారు.

> ఈ యుద్ధాల్లో అన్ని పక్షాలకు చెందిన సైనికులు, ఇతర సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున సామాన్య ప్రజానీకం ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఊచకోత ఈ విధంగా సాగుతూంటే మరోవైపు యుద్ధాల్లో వాడే మందుగుండు సామగ్రి, బాంబులూ, వేలాది యుద్ధ ట్యాంకులు, విమానాలూ వదిలే కాలుష్యం తదితరాల వలన పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసం జరుగుతోందని, పర్యావరణానికి వాటిల్లుతున్న ఇటువంటి ముప్పు వలన నేటి తరమే కాక రాబోయే తరాలు కూడా పలు ఇబ్బందులు పడ్తాయనీ, ఈ నష్టాన్ని పూడ్చడం చాలా కష్టమని పర్యావరణ పరిరక్షణ కోసం పరితపించే మేధావులూ, సంస్థలూ గగ్గోలు పెడ్తున్నాయి.

ఆరోగ్యంపై ప్రభావం

పెద్ద ఎత్తున జరిపే బాంబు పేలుళ్ల వలన అనేక కట్టడాలు కుప్ప కూలడమే కాక పేలుళ్ళ ద్వారా వెలువడే విషపూరిత వాయువులూ, రసాయనాలు వగైరా పర్యావరణంలో కలిసిపోవడం వలన ప్రజల ఆరోగ్యం నాశనమవుతోంది. ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం కల్గించే మొదటి పదిట్లో లెడ్ కూడా ఒకటని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) తన నివేదికలో తెలియచేసింది. ఎక్కువ మోతాదుల్లో లెడ్ ప్రభావానికి గురైతే అది మనిషి కేంద్ర నాడీ వ్యవస్థ మీద పడి కోమా లోకి వెళ్ళే ప్రమాదముంది. అంతేకాక మరణానికి కూడా దారితీస్తుంది. పిల్లల మెదడు ఎదుగుదల సరిగ్గా జరగకపోవడం వల్ల వాళ్ళలో ప్రవర్తనా లోపాలు, గ్రహణశక్తి క్షీణించి పిచ్చివారుగా కూడా మారే ప్రమాదముందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. లెడ్ గుండె, కిడ్నీలు, మహిళల సంతానోత్పత్తి మీద అత్యంత దారుణమైన ప్రభావం కల్గిస్తుంది. యుద్ధ పేలుళ్ళలో వెలువడే పాదరసం మానవుని అన్ని అవయవాలను దెబ్బ తీస్తుంది. కాళ్ళు, చేతులు పడిపోయి, కంటి చూపు కోల్పోయి వినికిడి లోపం కల్గించే ఒక వింత న్యూరలాజికల్ వ్యాధి 'మినమాటా' సోకి నెల రోజుల్లోనే మరణానికి దారితీస్తుంది. చేతులు, కాళ్ళు గులాబీ రంగులోకి మారడం, చర్మం పొలుసులుగా ఊడిపోయే మరొక అరుదైన వ్యాధి 'పింక్ డిసీజ్'కు కూడా లోనవడం పాదరసం దుష్ప్రభావాలు. మందుగుండు సామగ్రిలో తరచుగా వాడే రేడియోధార్మిక పదార్థమైన యురేనియం పీల్చడం వలన కిడ్నీలు, మెదడు, గుండె తదితరాలు దెబ్బతింటాయి. రేడియో ధార్మిక పదార్థాలు కొన్ని వందల సంవత్సరాలు పర్యావరణంలోనే ఉండి కొన్ని తరాలకు ఇటువంటి ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడ్తునే ఉంటాయి. కేన్సర్ కారక పేలుడు పదార్థాలు పర్యావరణంలో కలవడం వలన అవి పీల్చిన మానవులకు దుష్ప్రభావాలు కలుగుతాయి. ఇంతేకాక బాంబు దాడుల్లో కాళ్ళు, చేతులూ, ఇతర అవయవాలు కోల్పోయి శాశ్వత వికలాంగులుగా మారినవారు వేల సంఖ్యలో ఉన్నారు. తమ వారిని కోల్పోయి నిరంతరం రోదిస్తూ, వారినే తలుచుకొంటూ మానసిక వికలాంగులుగా మారిన వారు కూడా ఉన్నారు. పారిశుధ్య వ్యవస్థ ధ్వంసం కావడంతో కలరా, విరేచనాలు, మలేరియా తదితర వ్యాధుల తోపాటు తరచూ జ్వరాలు, తట్టు, మెదడువాపు వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ఆసుపత్రుల మీద కూడ దాడులు జరగడంతో సమయానికి వైద్య సౌకర్యాలు అందక వేలాది మంది మరణిస్తున్నారు. ఇవేకాక యుద్ధం ఇంకా తీవ్రతరమైతే రసాయనిక ఆయుధాలు ప్రయోగిస్తారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

పాలస్తీనా పరిస్థితి

ఒక్క అక్టోబరు 2023 లోనే 25,000 టన్నుల బాంబులను గాజా మీద వేయడం వలన 2,81,000 టన్నుల గ్రీన్ హౌస్ వాయువులు వెలువడ్డాయని అంచనా. ఇది 1,50,000 టన్నుల బొగ్గును మండించడంతో సమానం. అమెరికా 10,000 టన్నుల మిలిటరీ సామగ్రిని ఇజ్రాయిల్‌కి విమానాలలో తరలించడం వలన 50 మిలియన్ లీటర్ల విమాన ఇంధనం మండి 1,33,000 టన్నుల కార్బన్ డయాక్సైడ్ వెలువడించని లాన్కస్టర్ యూనివర్సిటీ తెలిపింది. పౌర ఆవాసాలను బాంబులతో కూల్చివేయడంతో భవనాల శిథిలాలు గాజా స్ట్రిప్ పొడవునా 41 కిలోమీటర్ల మేర 140 ప్రాంతాల్లో గుట్టలు గుట్టలుగా పోగుపడి ఉన్నాయని ఉపగ్రహ ఛాయాచిత్రాలు చూపుతున్నాయని ఐక్యరాజ్య సమితికి చెందిన సంస్థ ప్రతినిధి లూయిస్ వాటోరిడ్జ్ పేర్కొన్నారు. పూర్తిగా పేలని బాంబులతో, గుర్తించని మానవ, జంతు కళేబరాలతో, బాంబులు వదిలిన కాలుష్యంతో ఈ శిథిలాలు నిండి ఉంటాయని చెప్తున్నారు. ఏప్రిల్ 2024 నాటికి 37 మిలియన్ టన్నుల శిథిలాలు పేరుకొని పోయాయని ఐక్యరాజ్య సమితికి చెందిన 'మైన్ యాక్షన్ సర్వీస్' పూర్వ అధినేత లోధిమార్ పేర్కొన్నారు. 3,30,000 టన్నుల అత్యంత ప్రమాదకరమైన, దుర్గంధపూరితమైన సాలిడ్ వేస్ట్ గాజా ప్రాంతంలో జూన్ 2024 నాటికి పడి ఉన్నదని కూడా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. కాలుష్య కారకాలు మానవుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు కల్గించే ఆస్బెస్టాస్, ఇతర భారీ లోహాలను నిరంతరం వెదజల్లే ఈ శిథిలాలను తొలగించాలంటే కనీసం 14 సంవత్సరాలు పడుతుందని కూడా తెలుస్తోంది.

పర్యావరణానికి సంబంధించిన అన్ని అంశాలూ అంటే గాలి, నీరు, భూమి, ఆకాశమూ ఇలా అన్నీ పాలస్తీనాలో కలుషితం అయ్యాయని, ధ్వంసం చేయబడ్డాయని పాలస్తీనియన్ ఎన్విరాన్మెంటల్ ఎన్జీవో నెట్‌వర్క్ వాపోయింది. 2023 అక్టోబరు 7వ తేదీకి ముందు గాజా లోని 47 శాతం భూమి (170 చదరపు కిలోమీటర్ల మేర) వ్యవసాయ భూములు పండ్ల తోటలతో విస్తరించి ఉంటే ఫిబ్రవరి 2024 నాటికి అది 65 చదరపు కిలోమీటర్లకు తగ్గిపోయింది. యుద్ధ ట్యాంకులు ఇతర వాహనాలతో పంటలను తొక్కించి, చెట్లను పెకిలించివేశారు. గాజాలోని సగం వ్యవసాయ భూమి నాశనమై ఎందుకూ పనికి రాకుండా పోయిందని రాయిటర్స్ వార్తా సంస్థ రిపోర్టు చేసింది. ఇళ్ళు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో శిబిరాల్లో తల దాచుకుంటున్న వారికి వంట గ్యాస్, మౌలిక సదుపాయాలు సరిగ్గా అందకపోవడంతో... కూల్చివేసిన చెట్లను వంట చెరకుగా వాడుకుంటున్న దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. వ్యవసాయ పంటలపై చేసిన దాడులు, ప్రజానీకం పెద్ద ఎత్తున తాత్కాలిక శిబిరాలకు తరలి వెళ్ళడం వలన వారికి సరైన ఆహారం దొరకకపోవడంతో ఆకలి చావులు సంభవిస్తున్నాయని, పాలస్తీనా ఉత్తర ప్రాంతంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ యుద్ధం ఇలానే కొనసాగితే సెప్టెంబరు 2024 నాటికల్లా 21 లక్షల మందికి ఆహారం అందక ఆకలితో అలమటిస్తారని ఐక్యరాజ్య సమితి నివేదిక తెలియజేసింది.

గాజాలోని 44 శాతం గ్యాసు, నీరు, పారిశుధ్య సదుపాయాలు యుద్ధం మొదలైన మొదటి మూడు నెలల్లోనే ధ్వంసం అయ్యాయి. 130000 క్యూబిక్ మీటర్ల శుద్ధి చేయని మురుగునీరు ప్రతిరోజూ మధ్యధరా సముద్రంలో కలుస్తూ దాన్ని కాలుష్య కాసారంగా మారుస్తోంది. ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం సముద్రపు నీటిని మంచినీటిగా మార్చే వ్యవస్థ, మురుగునీటిని శుద్ధి చేసే వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యాయి. గాజాలోని 80 శాతం కుటుంబాలకు మంచినీరు అందక కలుషిత నీరే దిక్కవడం వలన అవి తాగి రోగాల బారిన పడుతున్నారని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలియజేశారు. హెపటైటిస్ ఎ, నీళ్ళ విరేచనాల కేసులు పెరుగుతూనే ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.

నరమేధం (జినోసైడ్), యుద్ధ నేరాలతో పాటు పర్యావరణ హననాన్ని (ఎకోసైడ్)ని కూడా తీవ్రమైన నేరంగా పరిగణించాలని 'స్టాప్ ఎకోసైడ్ ఫౌండేషన్' వంటి సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. మేధావులు, పర్యావరణ ప్రేమికులు, శాంతి కాముకులు చేసే ఈ కృషికి అంతర్జాతీయ సమాజం మద్దతు పలకాలి.

/ వ్యాసకర్త సెల్ : 9346604665 /

ఆసియా-పసిఫిక్ మంత్రుల సదస్సుకు చైర్మన్‌గా రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న రెండో ఆసియా-పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సుకు చైర్మన్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సింగపూర్ ప్రతిపాదించగా భూటాన్ మద్దతుతో 40 సభ్య దేశాల ప్రతినిధులంతా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశం తరపున దక్కిన ఈ గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. విమానయాన రంగాన్ని ప్రజలకు మరింతగా అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు సభ్య దేశాల మధ్య రవాణాను సులభతరం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

అమరావతిలో హరిత విమానాశ్రయం ఏర్పాటు చేయండి

- జాస్తి వీరాంజనేయులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర రాజధాని అమరావతిలో అంతర్జాతీయ హరిత విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. బుధవారం ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్త అమరావతి విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయడం వల్ల గన్నవరం విమానాశ్రయంపై రద్దీ, పర్యావరణ కాలుష్య భారం తగ్గుతుందని జాస్తి తెలిపారు.

విద్యార్థి మృతితో ఐఐటి గౌహతి డీన్ రాజీనామా

గౌహతి : విద్యార్థి అనుమానాస్పద మృతిపై నిరసనలు వెల్లువెత్తుతుండటంతో ఐఐటి గౌహతి అకడమిక్ అఫైర్స్ డీన్ కె.వి. కృష్ణ రాజీనామా చేశారు. డీన్ కృష్ణ రాజీనామాను ఐఐటి గౌహతి అధికారులు ధ్రువీకరించారు. 'రాజీనామాపై అంతర్గతంగా చర్చిస్తున్నాం. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం' అని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 21 ఏళ్ల బిటెక్ కంప్యూటర్ సైన్స్ మూడో ఏడాది విద్యార్థి బిమ్లేష్ కుమార్ ఈ నెల 9న తన హాస్టల్ గదిలో శవమై కనిపించాడు. దీంతో ఐఐటి గౌహతికి చెందిన దాదాపు 3 వేల మంది విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఏప్రిల్ నుంచి ఈ సంస్థలో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. డీన్ కె.వి. కృష్ణ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

న్యాయమూర్తులను ఎన్నుకునేది ప్రజలే

- రాజ్యాంగ సవరణ తీసుకొచ్చిన మెక్సికో

మెక్సికోసిటీ : ప్రజలే ప్రత్యక్షంగా అన్ని స్థాయిల్లో న్యాయమూర్తులను ఎన్నుకునేందుకు అనుమతిస్తూ మెక్సికో రాజ్యాంగ సవరణను బుధవారం ఆమోదించింది. ఈ చర్య తీసుకున్న మొదటి దేశంగా మారింది. ఈ మేరకు మెక్సికో సెనెట్ బుధవారం ప్రకటన చేసింది. ఈ ప్రతిపాదనపై చర్చలు నిలిపివేసేలా తొలుత ఆందోళనకారులు ఎగువ సభ సభ్యులపై ఒత్తిడి తెచ్చారు. అనంతరం మెక్సికో సెనెట్ ఈ చర్య చేపట్టింది. ఈ సంస్కరణకు అనుకూలంగా 86ఓట్లు రాగా, వ్యతిరేకంగా 41ఓట్లు వచ్చాయి. ఫలితంగా న్యాయమూర్తులందరినీ ఎన్నుకునే ఏకైక దేశంగా మెక్సికో మారింది. ఈ సంస్కరణ కోసం మాజీ అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్ ఒబ్రాడర్ చాలా కష్టపడ్డారు. ప్రస్తుత న్యాయ వ్యవస్థ కేవలం రాజకీయ, ఆర్థిక ప్రముఖుల ప్రయోజనాలనే కాపాడుతోందని ఆయన విమర్శించారు. ఈ సంస్కరణ ప్రతిపాదనలపై చర్చ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రదర్శనలు, దౌత్యపరమైన ఉద్రిక్తతలు అన్నీ తలెత్తా.యి.

హసీనా అప్పగింతపై దౌత్యమార్గాన్ని ఆశ్రయిస్తాం :

- జైశంకర్

ఢాకా : పదవీచ్యుతురాలై, ప్రస్తుతం భారత్‌లో తల దాచుకున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించే విషయమై అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు దౌత్య మార్గాన్ని ఆశ్రయిస్తామని విదేశాంగ మంత్రి జై శంకర్ చెప్పారు. జర్మనీ విదేశాంగ మంత్రి అనలెనా బేర్‌బక్‌తో మంగళవారం భేటీ తర్వాత జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం మారిందని, కాబట్టి ఆ ప్రభుత్వంతోనే దౌత్య మార్గాల ద్వారా ఈ విషయాన్ని పరిష్కరించనున్నట్లు చెప్పారు. గత ఆగస్టు 5న ఆమె భారత్‌కు వచ్చారు. అనంతరం హసీనా దౌత్య పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం రద్దు చేసింది. అప్పటి నుంచి భారత్‌లో హసీనా ఎన్నాళ్ళు వుండగలదు, అప్పగించే అవకాశం వుందా లేదా అనే విషయాలపై ప్రశ్నలు తలెత్తాయి.

కరువు కోరల్లో బ్రెజిల్

రియోడి జెనీరో: బ్రెజిల్ గత ఏడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత తీవ్ర కరువు పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశంలో 59 శాతం ప్రాంతాన్ని కరువు ఛాయలు కమ్ముకున్నాయి. మానవ కల్పిత కార్చిచ్చులతో వాయు కాలుష్యం పెరిగిపోయింది. ఇది బ్రెజిల్ చరిత్రలోనే అత్యంత తీవ్రమైన, విస్తృతమైన కరువుగా ప్రకృతి విపత్తుల హెచ్చరికల కేంద్రం తెలిపింది. రెండు కోట్లకు పైగా జనాభా ఉన్న సావోపోలో సిటీ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వాయు కాలుష్య కేంద్రంగా మారింది. మొదటి కేంద్రంగా పాకిస్తాన్‌లోని లాహోర్ సిటీ ఉన్న సంగతి తెలిసిందే.

కెన్యాలో అదానీకి ఎదురుదెబ్బ

- నైరోబి ఎయిర్‌పోర్ట్ కాంట్రాక్టుపై ఆందోళనలు
- విమాన రాకపోకల్లో జాప్యం
- తాత్కాలికంగా ఒప్పందం నిలిపివేసిన కోర్టు

న్యూఢిల్లీ : గౌతం అదానీ కంపెనీకి కెన్యాలో ఎదురుదెబ్బ తగిలింది. నైరోబిలోని విమానాశ్రయ కాంట్రాక్టు తాత్కాలికంగా ఆగిపోయింది. కెన్యా ప్రభుత్వం, అదానీ గ్రూప్ మధ్య జోమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునీకరణ, అభివృద్ధి కోసం ఇటీవల ఒప్పందం కుదిరింది. బిల్డ్ అండ్ ఆపరేట్ విధానంలో జరగనున్న ఈ కాంట్రాక్టు ఒప్పందం కింద ఎయిర్‌పోర్టు 30 ఏళ్ల పాటు అదానీ గ్రూప్ నిర్వహించడానికి అక్కడి ప్రభుత్వం అంగీకరించింది. ఇందులో భాగంగా అదానీ కంపెనీ ఎయిర్ పోర్టులో అత్యాధునిక సౌకర్యాలు, అదనపు రన్‌వే, టెర్మినల్‌ను నిర్మించాల్సి ఉంది. 1.8 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15,530 కోట్లు) విలువ చేసే ఈ ఒప్పందాన్ని సవాలు చేస్తూ కెన్యా మానవ హక్కుల కమిషన్, న్యాయవాదుల సంఘం కోర్టును ఆశ్రయించాయి.

తూర్పు ఆఫ్రికాలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి, నిర్వహణను అదానీకి అప్పగించడాన్ని కెన్యా ఎయిర్‌పోర్టు వర్కర్స్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదానీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తోంది. అదానీకి ఎయిర్‌పోర్ట్‌ను అప్పగిస్తే తమ ఉద్యోగాలు ఊడిపోతాయని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందంలోని నియమ. నిబంధనలు కెన్యాకు ప్రతికూలంగా ఉన్నాయని ఆ యూనియన్ పేర్కొంది. అదానీ గ్రూప్‌తో మిగిలిన చర్చలను విరమించుకోవాలని గత వారమే ఆ యూనియన్ స్పష్టం చేసింది. లేకపోతే సమ్మెకు వెళతామని హెచ్చరించింది. అయినప్పటికీ కెన్యా ప్రభుత్వం స్పందించకపోవడంతో తాజాగా ఆందోళనలను ఉధృతం చేశారు. ఈ ఒప్పందం సహేతుకం కాదని.. ఉద్యోగాలు పోతాయని.. ప్రజల్లో అసమానతలను పెంచతాయని.. పన్ను చెల్లింపుదారుల డబ్బుకు విలువ ఉండదని అక్కడి సంఘాలు వాదిస్తున్నాయి. కెన్యా ప్రభుత్వమే స్వయంగా ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేయవచ్చని సూచిస్తున్నాయి. కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉద్యోగ, కార్మికుల సమ్మెతో విమానాల రాకపోకల్లో జాప్యం నెలకొందని కెన్యా ఎయిర్‌వేస్ ప్రకటించింది. కొన్ని సర్వీసులు రద్దయ్యాయి. అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ తన ప్రధాన విమానాశ్రయాన్ని 30 సంవత్సరాల పాటు నిర్వహించేందుకు అనుమతించే ఒప్పందాన్ని కెన్యా కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. లాసొసైట్, కెన్యా మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన కేసు విచారణ జరిగేవరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. దీనిపై అదానీ గ్రూపు వర్గాలు స్పందించాల్సి ఉంది.

జులానాలో వినేష్ ఫొగాట్ నామినేషన్

జులానా : హరాన్యా అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో జింద్ జిల్లాలోని జులానా స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఒలింపిక్స్ రెజ్లర్ వినేష్ ఫొగాట్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నాయకులు, రోహతక్ ఎంపి దీపిందర్ సింగ్ హూడా, సోనిపట్ ఎంపి సత్పల్ బ్రహ్మచారితో కలిసి వినేష్ తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా దీపిందర్ సింగ్ హూడా విలేకరులతో మాట్లాడుతూ 'వినేష్ ఫొగాట్ భారీ విజయం' సాధిస్తారని అన్నారు. జులానాలో మాత్రమే కాకుండా హర్యానాలోనే కాంగ్రెస్ సంపూర్ణ మెజారిటీ సాధిస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకునిరావాలని, బిజెపిని గద్దె దించాలని హర్యానా ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు.

ఆప్ నాల్గో జాబితా

హరాన్యా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులతో ఆమాద్మీ పార్టీ నాల్గో జాబితాను విడుదల చేసింది.

21 మంది అభ్యర్థులతో బుధవారం ప్రకటించిన ఈ జాబితాలో జులానా నియోజకవర్గం నుంచి రెజ్లర్ కవితా దలాల్‌ను ఆప్ బరిలోకి దిపింది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి ఒలింపిక్ రెజ్లర్ వినేష్ ఫోగట్, బిజెపి నుంచి యోగేశ్ బైరాగి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. అంబాలా నుంచి రాజ్ కౌర్ గిల్‌ను, కర్నాల్ స్థానం నుంచి సునీల్ బిందాల్‌ను, గురుగ్రామ్ నుంచి నిశాంత్ ఆనంద్‌ను ఆప్ పోటీకి నిలిపింది. నాల్గో జాబితాతో ఆప్ ఇప్పటి వరకూ 61 మంది అభ్యర్థులను ప్రకటించింది.

ఆరోపణలపై మాధబి స్పందించరే : హిండెన్ బర్గ్

న్యూఢిల్లీ : సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్‌పై అనేక ఆరోపణలు వచ్చినా ఆమె స్పందించరేమని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ ప్రశ్నించింది. స్టాక్ మార్కెట్‌లోని లిస్టింగ్ కంపెనీలకు సేవలను అందించే కన్సల్టెన్సీ కంపెనీ అగోరా ప్రైవేట్ లిమిటెడ్‌లో మాధబికి 99 శాతం వాటా ఉందని కాంగ్రెస్ వెల్లడించిన విషయం తెలిసిందే. అదే విధంగా ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఇప్పటికీ

ఆదాయాలు పొందడం, అదానీకి చెందిన విదేశీ ఫండ్ కంపెనీలతో అంటకాగడం తదితర తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న మాధబి ఇప్పటికీ ఒక్క ప్రకటన చేయలేదు. దీనిపై తాజాగా హిండెన్‌బర్గ్ సోషల్ మీడియాలో ప్రశ్నించింది. సెబీ హోల్ టైం డైరెక్టర్‌గా ఉన్న సమయంలోనూ నిబంధనలకు విరుద్ధంగా మాధబి లిస్టెడ్ కంపెనీల నుంచి భారీగా ఆదాయాలు పొందారని గుర్తు చేసింది. సింగపూర్ కేంద్రంగా పని చేస్తున్న బుచ్ కంపెనీ వివరాలు వెల్లడి కావాల్సి ఉందని తెలిపింది. అనేక వర్ధమాన విషయాలు, ఆరోపణలపై మాధబి స్పందించాలని హిండెన్‌బర్గ్ డిమాండ్ చేసింది.

ట్రంప్, హారిస్ మాటల యుద్ధం

- వలసలు, అబార్షన్, ఆర్థిక వ్యవస్థపై సంవాదం
- మధ్యన వ్యక్తిగత దూషణలు

ఫిలడెల్ఫియా : అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా మొట్టమొదటిసారిగా డెమోక్రాట్, రిపబ్లికన్ పార్టీల అభ్యర్థులు కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ మంగళవారం రాత్రి ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. 90 నిముషాల పాటు సాగిన ఈ చర్చలో ఆర్థిక వ్యవస్థ, అబార్షన్, ఇమ్మిగ్రేషన్, విదేశాంగ విధానాలు సహా కీలకమైన అంశాలపై ఇరువురు మధ్య మాటల యుద్ధం సాగింది. వ్యక్తిగత దూషణలకూ దిగారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, జీవన వ్యయాన్ని తగ్గించేందుకు తమకు గల ప్రణాళికల గురించి ఇరువురు నేతలు వెల్లడించారు. అవకాశాలు కలిగిన ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తామని కమలా హారిస్ ప్రతిన చేశారు. గృహ నిర్మాణాన్ని మరింత అందుబాటు ధరల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇతర దేశాలపై టారిఫ్‌లను వేస్తామని ట్రంప్ చెప్పారు. బైడెన్ హయాంలో అధిక ద్రవ్యోల్బణం నమోదైందని విమర్శించారు.

కాగా గర్భస్రావం అంశాన్ని ఇరువురు అభ్యర్థులు కీలకమైనదిగా భావించారు. అబార్షన్‌ను రాష్ట్రానికి సంబంధించి అంశంగా వుంచాలని ట్రంప్ పునరుద్ఘాటించారు. కాగా ట్రంప్ హయాంలో అబార్షన్‌పై నిషేధాన్ని ప్రస్తావిస్తూ కమలా హారిస్, దీనివల్ల అత్యాచారానికి గురైన మహిళలు గర్భస్రావాలు చేయించుకోలేకపోయారని విచారాన్ని వ్యక్తం చేశారు.

ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఆఫ్ఘన్ నుండి అమెరికా బలగాలు వైదొలగడం ఇలా పలు విదేశాంగ విధానాలకు సంబంధించిన అంశాలపై కూడా వారు ఘర్షణ పడ్డారు. ట్రంప్ పదే పదే అధ్యక్షుడు బైడెన్ అంటూ ప్రస్తావించడంపై హారిస్ అభ్యంతరం తెలిపారు. "మీరు పోటీ చేస్తోంది బైడెన్‌పై కాదు, నాపై" అని వ్యాఖ్యానించారు. జూన్‌లో జరిగిన మొదటి డిబేట్‌లో బైడెన్, ట్రంప్ పాల్గొన్నారు. వృద్ధాప్య సంబంధమైన సమస్యలతో బైడెన్ పోటీ నుండి తప్పుకోవడంతో ఉపాధ్యక్షులు కమలాహారిస్‌ను పార్టీ బరిలోకి దింపిన సంగతి తెలిసిందే.

గాజాపై దురాక్రమణ ఆపాలి

- అంతర్జాతీయ సమాజం సాహసోపేతంగా వ్యవహరించాలి
- జెనీవా సమావేశంలో ఖతార్ పిలుపు



దోహా : గాజాపై ఇజ్రాయిల్ అడ్డూ అదుపు లేకుండా పాల్పడుతున్న దాడులను, దురాక్రమణలను ఆపేందుకు సాహసోపేతంగా వ్యవహరించాలని, రాజకీయ సంకల్పంతో ముందుకు కదలాలని ఖతార్ అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేసింది. మానవహక్కుల పరిరక్షణకు విశ్వసనీయమైన అంతర్జాతీయ వ్యవస్థను అమలు చేయాలని ఇందుకు గానూ ప్రపంచ దేశాలు చట్టపరమైన, నైతిక బాధ్యతలు చేపట్టి, గాజా వ్యవహారాల్లో జోక్యం చేసుకుని, ఇజ్రాయిల్ దూకుడుకు కళ్లెం వేయాలని కోరింది. యావత్ ప్రపంచం చూస్తుండగా, బహిరంగంగా నిస్సిగ్గుగా ఊచకోతకు గురవుతున్న పాలస్తీనియన్లకు రక్షణ కల్పించాల్సిన అవసరం అంతర్జాతీయ సమాజానికి వుందని ఖతార్ నొక్కి చెప్పింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి, జనరల్ అసెంబ్లీ తీర్మానాలను, అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను తు.చ తప్పకుండా అమలు చేసేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొంది. ఇప్పటివరకు పాలస్తీనియన్లపై పాల్పడిన ఉల్లంఘనలు, నేరాలకు జవాబుదారీతనం వహించేలా చర్యలు తీసుకోవాలని కోరింది.

జెనీవాలో మానవ హక్కుల మండలి 57వ సమావేశంలో ఖతార్ డిప్యూటీ శాశ్వత ప్రతినిధి జవహర్ బింట్ అబ్దుల్ అజీజ్ అల్ సువైది ఈ మేరకు ఒక స్టేట్‌మెంట్ విడుదల చేశారు. విద్వేష ప్రసంగాలు, వర్ణవివక్ష వంటి రుగ్మతల వల్ల నిలువునా చీలిపోతున్న సమాజాల మధ్య, ప్రజల మధ్య నైతిక విలువలు, మానవత్వం వంటి వాటిని సంఘటితం చేసేందుకు ప్రస్తుత అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థలో మరిన్ని చర్చలు జరగాల్సిన అవసరం వుందని, మరింగా రాజకీయ సంకల్పం కావాల్సి వుందని ఆమె స్పష్టం చేశారు.

తక్షణమే కాల్పుల విరమణ

- యుఎన్ జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడి పిలుపు

న్యూయార్క్ : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని యుఎన్ జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ కోరారు. అలాగే పేదరికం, ఆకలి, అసమానతలు వంటి సమస్యలను అంతమొందించేందుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈనాడు మానవ తప్పిదాల వల్ల తలెత్తే సంక్షోభాలను మనం చూస్తున్నామని అన్నారు. జనరల్ అసెంబ్లీ 109వ ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్, హైతి, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా వంటి అనేక ప్రాంతాల్లో ఇటువంటి ఘర్షణలు అనేకంగా చోటు చేసుకుంటున్నాయన్నారు. గాజాలో కాల్పుల విరమణ చేసి, మిగిలిన బందీల విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐరాస జనరల్ అసెంబ్లీ 79వ విడత సమావేశాలు మంగళవారం నాడిక్కడ ప్రారంభమయ్యాయి.

సురక్షిత జోన్‌పై ఇజ్రాయిల్ బాంబు దాడి

- 40 మందికిపైగా మృతి

గాజా సిటీ: గాజాలో ఇజ్రాయిల్ మారణ కాండకు అడ్డు అదుపులేకుండా పోతోంది. ఆస్పత్రులు, స్కూళ్లు, ఐరాస సహాయక శిబిరాలపై బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయిల్ సైన్యం చివరికి నిర్వాసితులు తలదాచుకున్న అల్ మవాసిలోని సేఫ్ జోన్‌ను కూడా వదిలిపెట్టలేదు. మంగళవారం తెల్లవారుజామున ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండా చేసిన బాంబు దాడిలో 40 మందికిపైగా గాజా పౌరులు చనిపోయారు. పెద్దయెత్తున ప్రజల ఆస్తులను ధ్వంసం చేసింది.

ఇదిలా వుండగా కాల్పుల విరమణ ఒప్పందం కోసం ఈజిప్టు, ఖతార్,అమెరికా మధ్యవర్తిత్వంలో జరుగుతున్న చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఈజిప్టు, గాజా సరిహద్దుల్లో ఇజ్రాయిల్ శాశ్వతంగా సైనిక తిష్ట వేయాలని చూడడమే దీనికి కారణమని హమాస్ విమర్శించింది.

179కు పెరిగిన 'యాగి' మృతులు

- వియత్నాంలో కొనసాగుతున్న వరద

హనోయ్ : భారీ వర్షాల కారణంగా వియత్నాం విలవిల్లాడుతోంది. 'యాగి' తుపాను కారణంగా వరదలు ముంచెత్తడం, కొండ చరియలు విరిగిపడటం, తదితర ఘటనల్లో 179 మంది మరణించారు. మరో 145 మంది గల్లంతయ్యారు. గత 20ఏళ్ళలో ఎన్నడూ లేని స్థాయిలో రెడ్ నదికి వరదలొచ్చాయని స్థానిక అధికారులు తెలిపారు. పొంగి ప్రవహిస్తున్న నది సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాదిమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఆసియాలోనే అత్యంత శక్తివంతమైన తుపానుగా దీన్ని భావిస్తున్నారు. శనివారం తీరం దాటిన తర్వాత పశ్చిమ దిశగా కదలడంతో భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించాయి. దీంతో ఆ ప్రాంతంలోనే అతిపెద్ద వంతెన కుప్పకూలింది. రాబోయే రెండు రోజులు కూడా మరింతగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వారం రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఉత్తర వియత్నాంలో రెండో అతిపెద్దదైన హైడ్రోపవర్ డ్యామ్ హోవా బిన్హ్ నుండి నీటిని రెడ్ నదిలోకి పంపడం నిలిపివేశామని సంబంధిత అధికారులు బుధవారం తెలిపారు. తూర్పు హనోయ్‌లో యాగి తుపాను పెను విధ్వంసాన్ని మిగిల్చింది. ఫ్యాక్టరీలు నేలమట్టమయ్యాయి.

చిన్నారిని రక్షిత ప్రాంతానికి తరలిస్తున్న దృశ్యం

తప్పు మీద తప్పు చేస్తున్న బిజెపి

- సిపిఎం నేత యూసుఫ్ తరిగామి విమర్శ

జమ్మూ : అసెంబ్లీ ఎన్నికల్లో నేరుగా పోటీ చేసే చేవ కూడా లేని బిజెపి తప్పులు మీద తప్పులు చేస్తూవస్తోందని సిపిఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి విమర్శించారు. బిజెపి నేరుగా పోటీ చేయకుండా ఆ పార్టీకి అనుయాయులుగా వ్యవహరిస్తూ దాని తరహాలోనే ప్రజలకు అన్యాయం చేసిన పార్టీలను (ప్రాక్సీ పార్టీలు) కాషాయ పార్టీ బరిలోకి దింపుతోందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల్గామ్ నియోజకవర్గంలో తరిగామి పలు బహిరంగ సభల్లో ప్రసంగించారు. పాలక వర్గం అనేక తప్పులు చేసిందని, వాటిని సమర్థించుకునే పరిస్థితి కూడా లేక వరుసగా ప్రాక్సీ పార్టీలను పోటీకి నిలబెడుతోందని విమర్శించారు. 'కఠినమైన సవాళ్ళను ఎదుర్కొనాల్సి వుంటుందని వారికి తెలుసు. జమ్మూ కాశ్మీర్ ప్రజలకు చేసిన హాని గురించి ప్రశ్నిస్తారని తెలుసు. మాతో పోటీ పడలేక, వారు, పాలక పక్షం నేపథ్యం వంటిదే కొత్త ఫ్రంట్‌ను తీసుకువచ్చారు." అని తరిగామి పేర్కొన్నారు. కుల్గామ్ అభివృద్ధికి సిపిఎం కట్టుబడి వుందన్నారు. ఎన్నికల తర్వాత మరిన్ని చొరవలు చేపడతామని హామీ ఇచ్చారు. చదువుపై దృష్టి పెట్టాల్సిందిగా యువతకు పిలుపిచ్చారు. అన్నింటికంటే కలం గొప్పదని ఆయన వ్యాఖ్యానించారు. ఎఫ్ఐఆర్‌లు తప్ప ఈ ప్రభుత్వం యువతకు ఇస్తున్నదేమీ లేదు. ఇదొక ఎఫ్ఐఆర్ ప్రభుత్వంగా మారింది. మన యువతకు, మన భవిష్యత్‌కు వారు చేసిన తప్పులకు జవాబుదారీగా వుండాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో వారితో పోరాడతామని చెప్పారు.

జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో ఇంజనీర్ రషీద్ ప్రచారం

- తీహార్ జైలు నుంచి విడుదల

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో అవామీ ఇత్తెహాద్ పార్టీ (ఎఐపి) తరపున పార్లమెంటు సభ్యులు ఇంజనీర్ రషీద్ ప్రచారం చేయనున్నారు. ఉగ్రవాదులకు నిధులు న మం క రూ ర్చా రం న్న ఆరోపణలతో తీహార్ జైలులో విచారణ ఖైదీగా ఉన్న ఆయన మధ్యంతర బెయిల్‌పై బుధవారం విడుదలయ్యారు. ఎన్నికల్లో ప్రచారం కోసం ఆయనకు కోర్టు వచ్చే అక్టోబర్ 2 వరకూ మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇంజనీర్ రషీద్‌గా ప్రాచుర్యం పొందిన షేక్ అబ్దుల్లా రషీద్ ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో బారాముల్లా నియోజకవర్గం నుంచి జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాపై విజయం సాధించిన సంగతి తెలిసిందే. రషీద్‌కు చెందిన అవామీ ఇత్తెహాద్ పార్టీ (ఎఐపి) జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు రషీద్‌కు మంగళవారం రూ. 2 లక్షల వ్యక్తిగత బాండ్, అంత మొత్తానికి పూచీకత్తుపై మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అలాగే తనపై ఉన్న కేసు గురించి మీడియాతో మాట్లాడకూడదనే షరతును కూడా రషీద్‌కు విధించింది.

తెలుగు రాష్ట్రాల్లో వరద నష్టంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రాథమిక నివేదిక

- శివరాజ్‌సింగ్ చౌహాన్ వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల కురిసన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రాథమిక నివేదిక అందజేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో బుధవారం ఆయన ఈ మేరకు పోస్టు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో శివరాజ్ సింగ్ పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానికంగా జరిగిన నష్టంపై రూపొందించిన నివేదికను అమిత్ షాకు అందజేశామన్నారు. వివిధ విభాగాలకు చెందిన కేంద్ర ప్రభుత్వ బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని సమగ్రంగా అంచనా వేస్తాయని ఆయన తెలిపారు. కాగా తెలంగాణలో వరద నష్టంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రుల బృందం గురువారం అమిత్ షాతో సమావేశమై నివేదిక అందజేయనున్నారు. విపత్కర పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరనున్నారు.

ఎవరిని కదిలించినా కన్నీటి కష్టాలే

(మొదటి పేజీ తరువాయి)

పర్యంతమయ్యారు. మురుగునీరు, దుర్వాసన మధ్య ఉండలేకపోతున్నామని బాధితులు సిపిఎం నేతల ఎదుట వాపోయారు. విజృంభిస్తున్న దోమలతో చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఎల్‌బిఎస్ నగర్‌కు చెందిన కాటేపల్లి తీరుపతమ్మ తెలిపారు. తనకున్న 25 పొట్టేళ్లలో 20 పొట్టేళ్లు వరదలో కొట్టుకుపోయాయని, ఒక్కోదాని విలువ రూ.12 వేలకుపైగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జ్వరాలతో అల్లాడుతున్నామని వాంబే కాలనీకి చెందిన ప్రమీల తెలిపారు. ప్రభుత్వం ఎటువంటి సాయమూ చేయలేదని, భోజనం ప్యాకెట్ల కోసం వెళ్లి కింద పడడంతో కాలుకు గాయమైందని ఇదే ప్రాంతానికి చెందిన పి నాగకుమారి తెలిపారు. ఇలా ప్రతి కుటుంబంలోనూ నష్టం జరిగిందని, కట్టుబట్టలతోనే మిగిలామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బట్టలు మొదలుకొని ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ దెబ్బతినడం, వడ్డెర కాలనీలో ఇళ్ల స్లాబులు కూలిపోవడం వంటి విషయాలను సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. కరెంట్ బిల్లులు కట్టలేమని, పొదుపు సంఘం రుణాలు చెల్లించలేమని, వాటిని మాఫీ చేయించాలని బాధితులు విన్నవించుకున్నారు. తమ ఇళ్లు మునిగిపోయి బయటకు వచ్చే పరిస్థితిలేకపోయినా విధులకు రావాలంటూ అధికారులు వేధిస్తున్నారని మున్సిపల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నచిన్న షాపులు దెబ్బతిన్నాయని, బడ్డీకొట్లు కొట్టుకుపోయాయని చిరు వ్యాపారులు తెలిపారు.

తక్షణం అఖిలపక్షం : సిపిఎం డిమాండ్

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయంగా రాష్ట్రానికి రూ.10 వేల కోట్లు విడుదల చేయాలని, దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బుడమేరు, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల వరదలపై కేంద్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం సరికాదన్నారు. సాయం అందించడంలో జాప్యం తగదన్నారు. కేంద్ర బృందాల పర్యటన పేరుతో మీనమేషాలు లెక్కపెట్టడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నివేదికలతోనే సరిపెట్టకుండా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అఖిలపక్ష సమావేశం జరపాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికీ తక్షణ సాయంగా రూ.25 వేలు ఇవ్వాలని, అంచనాల అనంతరం పూర్తి సహాయం, నష్టపరిహారం చెల్లించాలని కోరారు. బీమా కంపెనీలు నిబంధనలను సడలించాలని సూచించారు. వాహనాలు, సామగ్రి దెబ్బతిన్న వారికి పూర్తి సహాయం అందేవిధంగా చూడాలని కోరారు. బుడమేరు వరద తగ్గిందని, కానీ బురద, మురుగు తగ్గలేదన్నారు. తమ పార్టీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన భోజన కేంద్రాల ద్వారా వేలాది మంది వరద బాధితులకు, ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు భోజనాలు పెడుతోందని తెలిపారు. ఈ పర్యటనలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు పాల్గొన్నారు.

'తూర్పు'లో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యులు కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ బాధిత కుటుంబాలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, మృతుల కుటుంబానికి చట్ట ప్రకారం యాజమాన్యం నుంచి కూడా నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న గోపాలపురం, కొవ్వూరు ఎంఎల్‌ఎలు మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, నిడదవోలు మాజీ ఎంఎల్‌ఎ భూరుగుపల్లి శేషారావు... కొవ్వూరు ఆస్పత్రికి వచ్చి మృతుల కుటుంబ సభ్యులతో చర్చించారు. ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికీ రూ.5 లక్షలు, ఫ్యాక్టరీ యాజమాన్యం తరపున ఒక్కొక్కరికీ రూ.3 లక్షల అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా మట్టి ఖర్చుల కింద ఒక్కొక్కరికీ రూ.20 వేలు అందించారు. దీంతో, బాధితుల కుటుంబసభ్యులు ధర్నా విరమించారు.

గవర్నర్, సిఎం, పవన్‌కల్యాణ్, జగన్ దిగ్భ్రాంతి

ఈ ప్రమాద ఘటనపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారు వేర్వేరు ప్రకటనలు జారీ చేశారు.

'ఉక్కు' పరిరక్షణకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

- స్టీల్‌ప్లాంట్ ఒబిసి వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కేంద్రంపై ఒత్తిడి తేవాలని స్టీల్‌ప్లాంట్ ఒబిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 1308వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఒబిసి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు బి అప్పారావు, దళిత సంఘం నాయకులు మాటూరి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్లాంట్‌ను పూర్తి స్థాయి ఉత్పత్తి దిశగా నడపాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కోరారు. సుదీర్ఘకాలంగా దీక్షలు కొనసాగుతున్నా కేంద్రానికి పట్టకపోవడం దారుణమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు నెలలవుతున్నా ప్లాంట్ పట్ల స్పందించకపోవడంతో కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఉక్కు కర్మాగారాన్ని నిర్వీర్యం చేయడానికి జరుగుతున్న కుట్రలను వివరించారు. ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరుమార్చుకోకుంటే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కోరాడ వెంకటరావు, కామేశ్వరరావు, వైఎల్ నాయుడు, కనకరాజు, వి అప్పలరాజు, కె పెంటారావు పాల్గొన్నారు.

బిటెక్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని జూలై నెలలో నిర్వహించిన బీటెక్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. బీటెక్ మూడవ సంవత్సరం, రెండవ సెమిస్టర్ (ఆర్-19), (ఆర్ 15) సప్లిమెంటరీ, బీటెక్ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, బీటెక్ నాల్గవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, ఎంబీఏ ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21), (ఆర్ 17) సప్లిమెంటరీ, ఎంసీఏ .ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21), (ఆర్ 20) సప్లిమెంటరీ, ఎంసీఏ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21), రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 20) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎపి.శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డా॥ఎం.అంకారావు, డా॥ఎస్.శ్రీధర్ తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం www.jntuaresults.inను సంప్రదించాలని తెలిపారు.

అక్రమ హోర్డింగ్స్‌పై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో ఇష్టారీతిన హోర్డింగ్స్ ఏర్పాటు చేయడంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడబడితే అక్కడ హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని, అలాంటి వాటిని తొలగించాలని ఆదేశించింది. మున్సిపాల్టీల్లో అక్రమంగా ఉన్న వాటిని ఎన్నింటిని గుర్తించారో, ఎన్నింటిని తొలగించారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టుకు సహాయకారిగా వ్యవహరించేందుకు న్యాయవాది ఎస్. వివేక్ చంద్రశేఖర్‌ను నియమించింది. ఆయనకు ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఇవ్వాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. హోర్డింగ్స్‌పై 2018 నాటి పిల్‌ను బుధవారం విచారించింది.

మరో జడ్జి వద్దకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అత్యాచార కేసు

అత్యాచారం ఆరోపణల కేసును కొట్టేయాలని సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దాఖలు చేసిన పిటిషన్‌ను రోస్టర్ ప్రకారం సంబంధిత కోర్టు ముందుంచాలని రిజిస్ట్రీకి జస్టిస్ బివిఎల్ చక్రవర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అత్యాచారం కేసును మహిళా పోలీసు అధికారి నమోదు చేయాలన్న నిబంధన అమలు కాలేదని న్యాయవాది వాదించారు. పిటిషనర్ ఎమ్మెల్యే కాబట్టి ఈ కేసును విచారించే న్యాయమూర్తి మరొకరు ఉన్నారని చెప్పిన హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది. టిడిపి నాయకురాలు ఈ నెల 5న తిరుపతి తూర్పు పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన అత్యాచార కేసును కొట్టేయాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు.

నందిగం బెయిల్ కేసు వాయిదా

టిడిపి ఆఫీసుపై దాడి కేసులో అరెస్టయి గుంటూరు జైల్లో ఉన్న వైసిపి మాజీ ఎంపీ నందిగం సురేష్ బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌లో పోలీసులు తమ వాదనలు తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ విఆర్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి ఆఫీసుపై దాడి కేసులో అరెస్టయిన నందిగంకు కింది కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.

విజయ్‌పాల్ బెయిల్ కేసు వాయిదా

ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సిఐడి అదనపు ఎస్‌పి విజయ్ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ వాయిదా పడింది. విచారణను వారం రోజులకు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ విఆర్ కృపాసాగర్ చెప్పారు. 2021లో సిఐడి అధికారులు తనను కస్టడీలోకి తీసుకుని చిత్రహింసలకు గురి చేశారంటూ రఘురామ ఫిర్యాదుపై నమోదైన కేసులో విజయపాల్ నిందితుడిగా ఉన్నారు.

రోడ్ల భద్రతపై పిల్

రహదారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు కమిటీ ఇచ్చిన గైడ్‌లైన్స్ అమలు కావడం లేదంటూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కీతినీడి అఖిల్ శ్రీగురు తేజ పిల్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ బెంచ్ బుధవారం విచారించనుంది. కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. విచారణను నవంబర్ 6కి వాయిదా వేసింది.

సిఆర్‌జెడ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న నిర్మాణాలేమిటో తేల్చండి : హైకోర్టు

విశాఖపట్నం, భీమునిపట్నం బీచ్ సమీపంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్ జెడ్) నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన నిర్మాణాలు ఏమిటో తేల్చాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కూల్చిన ప్రహరీ ఖర్చులను గోడ నిర్మాణదారు నేహారెడ్డి నుంచి రాబట్టుకునే అంశాన్ని పరిశీలించాలంది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ బెంచ్ బుధవారం ఆదేశించింది. విచారణ వాయిదా వేసింది.

సినీనటి జత్వాని కేసు కోర్టులో ఉండగా, న్యాయవాది ఎలా మాట్లాడతారు?

సినీనటి కాదంబరి జత్వానికి సంబంధించిన కేసు కోర్టులో ఉండగా ఆ కేసు గురించి ఆమె న్యాయవాది మీడియాతో ఎలా మాట్లాడతారని హైకోర్టు ప్రశ్నించింది. ఇకపై వాదించే కేసు గురించి మీడియాతో మాట్లాడవద్దని పేర్కొంది. జత్వానికి చెందిన మొబైల్ ఫోన్లు, ఐపాడ్, ల్యాప్టాప్ మొదలైనవి ఎవరి వద్ద ఉన్నాయో చెప్పాలని పోలీసులను ఆదేశించింది. వాటి భద్రత వివరాలను ఈ నెల 17 జరిగే విచారణలో చెప్పాలని జస్టిస్ బివిఎల్ చక్రవర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నుంచి జత్వాని భారీ మొత్తం వసూలు చేశారంటూ కుక్కల విద్యాసాగర్ గత ఫిబ్రవరిలో ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు జత్వానీ, ఆమె తల్లి తదితరులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తులో భాగంగా పలు ఆధారాలను సేకరించారు.

భోజనం కోసం బారులు తీరిన వరద బాధితులు

ప్రజా, కార్మిక సంఘాలు, సిపిఎం ఆధ్వర్యాన

వరద బాధితులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ, కృష్ణా ప్రతినిధి

వరద బాధితులకు వివిధ ప్రజా, కార్మిక సంఘాలు, సిపిఎం ఆధ్వర్యాన విస్తృతంగా భోజనం పంపిణీ జరుగుతోంది. విజయవాడలో ఇప్పటికే ఏడు కేంద్రాల ద్వారా భోజనం పంపిణీ కొనసాగిస్తుండగా, కొత్తగా పాయకాపురం రాధానగర్లో మరో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పైపుల రోడ్డు, వాంబే కాలనీ, అజిత్ సింగ్‌నగర్, రాజీవ్ నగర్, రాధానగర్, న్యూ రాజరాజేశ్వరి పేట, భవానీపురం ఊర్మిళా నగర్, మొగల్రాజపురం కొండ ప్రాంతాల్లో భోజనం పంపిణీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. మొత్తంగా నగరంలో ఎనిమిది కేంద్రాల ద్వారా బుధవారం ఒక్కరోజే సుమారు 15 వేల మందికి భోజనం అందజేశారు. గత ఆరు రోజులుగా మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా సుమారు 55 వేల మందికి పంపిణీ చేశారు. వరద బాధితులతోపాటు రాష్ట్రం నలుమూలల వచ్చిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆహారం అందిస్తున్నారు. వివిధ ప్రజా, కార్మిక సంఘాలు, సిపిఎంకు చెందిన 250 మంది కార్యకర్తలు, విద్యార్థి, యువజన, కార్మిక, మహిళా ఇతర ప్రజా సంఘాల నేతలు వలంటీర్లుగా వచ్చి పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల తొలగింపు తదితర అనేక రూపాల్లో సేవలందిస్తున్నారు. పలువురు దాతలు సహకారం అందిస్తున్నారు. డాక్టర్ మాకినేని కిరణ్ సౌజన్యంతో వాంబేకాలనీలో ఐదు రోజుల క్రితం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కూడా కొనసాగుతోంది. సుమారు 2,500 మందికి వైద్య సేవలందించి రూ.లక్ష విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన జగ్గయ్యపేట మండలం బూదవాడలో 500 మందికి, ఇబ్రహీంపట్నం మండలం ఇబ్రహీంపట్నంలో 500 మందికి, కొండపల్లిలో 1200 మందికి భోజనం అందించారు. సిపిఎం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన గన్నవరంలో వరద బాధితుల సహాయార్థం సేకరించిన దుస్తులు, చీరలు, దుప్పట్లను కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం వెలివోలు, చల్లపల్లి, లక్ష్మీపురం, మోపిదేవి మండలం కె.కొత్తపాలెం గ్రామాల్లో పంపిణీ చేశారు.



సిఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న అరుణ్‌కుమార్, విజయకుమార్, మేనేజింగ్ పార్టనర్లు సందీప్, అభిలాష్

సిఎంఆర్‌ఎఫ్‌కు పాపులర్ షూమార్ట్ రూ.15 లక్షల విరాళం

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్

బుడమేరు, కృష్ణా నది వరదల కారణంగా విజయవాడ పరిసర ప్రాంతాల్లో ముంపునకు గురైనవారి సహాయార్థం పాపులర్ షూమార్టు సంస్థ తరపున రూ.15 లక్షలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. సిఎం చంద్రబాబును పాపులర్ షూమార్టు సంస్థ అధినేతలు చుక్కపల్లి అరుణ్‌కుమార్, చుక్కపల్లి విజయకుమార్, మేనేజింగ్ పార్టనర్లు చుక్కపల్లి సందీప్, చుక్కపల్లి అభిలాష్ తదితరులు కలిసి ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు.

వరద బాధితులకు పలువురు ప్రముఖుల విరాళాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద బాధితులకు సాయం అందించేందుకు పలువురు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. చంద్రబాబును సచివాలయంలో బుధవారం కలిసి ఇందుకు సంబంధించిన చెక్కులను అందించారు. సంధ్యా మెరైన్స్ తరపున కెవి ప్రసాద్ రూ.1కోటి, జివిపిఆర్ ఇంజనీర్స్ లిమిటెడ్ చైర్మన్ జిఎస్‌పి వీరారెడ్డి, ఎండి శేఖర్‌రెడ్డి కలిసి రూ.1 కోటి అందించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ సత్యప్రకాష్ సింగ్ రూ.86 లక్షలు, వైశాఖి ఫౌండేషన్ తరపున ఎల్లంకి రవికుమార్ రూ.50 లక్షలు, దర్శి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజల తరపున రూ.37,16,200, ఆ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి రూ.10లక్షలు, అమెరికా కమ్మ సంఘం తరపున శ్రీనివాస్ వుయ్యూరు, కాకర్ల శ్రీనివాస్, కొల్ల అశోక్ బాబు, రూ.30 లక్షలు, మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, అసోసియేట్ డైరెక్టర్ జె రామాంజనేయరెడ్డి రూ.25 లక్షలు, ఆఫ్రికా కెన్యా టిడిపి తరపున బొబ్బా శివప్రకాష్ రూ.20 లక్షలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ది సిజిటన్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రాజు ఎండి, కెవి సుబ్బయ్య రూ.10లక్షలు, విజయవాడ ఆర్థోపెడిక్స్ సొసైటీ తరపున డా వాసు రూ.5లక్షలు, ఎ చంద్రమౌళి, పార్థసారధి రూ.5లక్షలు, రోటరీ క్లబ్ అమరావతి తరపున హర్ష రూ.3లక్షలు, గుంటూరు కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రూ.1,84,500, రాష్ట్ర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అమరావతి అధ్యక్షులు పి నాగేశ్వరరెడ్డి రూ.1,15,000, ఇస్రో రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున జి వెంకటేశ్వర్లు, సిహెచ్ మస్తాన్‌రావు రూ.1,00,116, విజయవాడ రాయల్ హాస్పిటల్స్ తరపున కె నిషాంత్, తరు కాకాని, సిహెచ్ ఖాజావలి రూ.లక్ష అందించారు.

లోకేష్‌కు చెక్కు అందజేస్తున్న సాయిధరమ్ తేజ్

లోకేష్‌కు రూ.10 లక్షలు అందించిన నటుడు సాయిధరమ్ తేజ్

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను సినీనటులు సాయిధరమ్ తేజ్ కలిసి రూ.10 లక్షల విరాళం అందించారు. డిక్సన్ గ్రూప్, నెక్కంటి సీఫుడ్స్ రూ.కోటి చొప్పున అందజేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రూ.25లక్షలు, శ్రీకాళహస్తి రైస్ మిలర్ల అసోసియేషన్ రూ.25లక్షలు, రేస్ పవర్ సంజయ్ గుప్తా రూ.25లక్షలు, కెవి సుబ్బారెడ్డి రూ.11లక్షలు, ముప్పవరపు వీరయ్య చౌదరి రూ.5లక్షలు, రక్ష హాస్పిటల్స్ నాగరాజు రూ.5లక్షలు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యాన ఆల్ఫా ఇనిస్టిట్యూట్ రూ.5లక్షలు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ది వంశీకృష్ణ, పెద్ది విక్రమ్ కలిసి రూ.3లక్షలు, చదలవాడ చంద్రశేఖర్ రూ.3లక్షలు, జర్నలిస్టు జాఫర్ లక్ష రూపాయలు, మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో సంధ్యా ఆక్వా కోటి రూపాయలు, కొండెపి నియోజకవర్గ ప్రజలు, రైతుల తరపున రూ.6.80 లక్షలు, భీమవరపు శ్రీకాంత్ రూ.2లక్షలు, ఆశాబాల రూ.1.8 లక్షలు, వి జ్యోతి లక్ష రూపాయలు అందజేశారు.

దేశంలో ప్రజాస్వామ్యం దెబ్బతింది

- ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది
- ఎన్నికల ఫలితాలు దానికి జీవం పోశాయి
- చిల్లిగవ్వ లేకుండానే బరిలో దిగాము
- రాజ్యాంగాన్ని మోడీ ధ్వంసం చేశారు
- ఇప్పుడు ఆయన ఆట కట్టింది
- రిజర్వేషన్లపై నా వ్యాఖ్యలను వక్రీకరించారు
- వాషింగ్టన్‌లో పాత్రికేయులతో రాహుల్

వాషింగ్టన్ : గడచిన పది సంవత్సరాలుగా దేశంలో ప్రజాస్వామ్యం దెబ్బతిన్నదని, ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వాషింగ్టన్‌లోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. 'మహారాష్ట్రలో మా ప్రభుత్వాన్ని లాక్కున్నారు. మా నుండి ప్రభుత్వాన్ని లాక్కోవడాన్ని నా కళ్లతో చూశాను. మా శాసనసభ్యులను కొనుగోలు చేశారు. బంధించారు. అకస్మాత్తుగా వారు బీజేపీ శాసనసభ్యులు అయ్యారు. ఇదంతా నేను చూశాను. అందుకే భారత ప్రజాస్వామ్యం దాడికి గురైంది. చాలా బలహీనమై పోయింది. ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. తిరిగి పూర్వ స్థితికి చేరుకుంటుందన్న నమ్మకం నాకు ఉంది' అని ఆయన చెప్పారు.

భారత్‌లో ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యానికి మరింత జీవం పోశాయని మీరు భావించడం లేదా అని రాహుల్ పాత్రికేయులను ప్రశ్నించారు. 'నేను మాత్రం అలాగే అనుకుంటున్నాను. అయితే భారతీయ ఓటరు కష్టాల నుండి బయటపడ్డాడని చెప్పడానికి ఇది చాలదు' అని అన్నారు. 'మా బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండానే ఎన్నికల బరిలో దిగాము. ఏ ప్రజాస్వామ్య వ్యవస్థలో అయినా ఇలా జరుగుతుందని నేను అనుకోను. కానీ ఎన్నికల సమయంలో అక్షరాలా అదే జరిగింది. మా కోశాధికారిని అడిగితే డబ్బు లేదని చెప్పారు. మా ఓటరు అప్పటికే చేదు అనుభవాలు, కష్టాలను చవిచూశాడు. మేమేమో ప్రచారం చేసుకోవాల్సిన పరిస్థితి. సంప్రదింపులు జరపాల్సి ఉంది. సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. వీటన్నింటికీ నిధులు అవసరం కదా' అని తెలిపారు. తనపై 20కి పైగా కేసులు పెట్టారని రాహుల్ గుర్తు చేసుకున్నారు. 'భారత చరిత్రలో పరువు నష్టం కేసులో జైలు శిక్ష పడిన ఏకైక వ్యక్తిని నేనే. మా దేశంలో ఓ ముఖ్యమంత్రి ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. ఎన్నో కష్టాలు చవిచూసిన భారతీయ ఓటరు ఓ శిలగా మారిపోయాడు. నిజంగా...అలాగే నిలిచాడు. అయితే దానికి జీవం పోసేందుకు ఓ శిల్పి అవసరం. కానీ లేడు' అని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీపై ఆయన విమర్శలు సంధిస్తూ '21వ శతాబ్దంలో ఆధునిక దేశంలో ఉన్న ఓ ప్రధానమంత్రి తాను దేవుడితో మాట్లాడానని ప్రజలకు చెబుతాడు. అందరి కంటే తాను భిన్నమైన వ్యక్తినని అంటాడు. మీరు జీవులని, తాను కానని చెబుతుంటాడు. తనకు దేవుడితో నేరుగా సంబంధాలు ఉన్నాయని అంటుంటాడు. అయితే ఆయన అట ముగిసిందని మేము అనుకుంటాము. మాకు పరాజయం పాలైన ప్రధాని ఉన్నాడని తెలుసు' అని ఎత్తిపొడిచారు. 'ఆయన చేసిన అద్భుతమైన పని ఏమిటంటే లోక్‌సభలో ప్రవేశించి, ప్రమాణస్వీకారం చేయడం. భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని, తలపై ఉంచుకోవడం. ఇది చాలా ఆసక్తికరమైన పరస్పర విరుద్ధ స్వభావం. ఓ వైపు ఆయన రాజ్యాంగాన్ని ధ్వంసం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేశారు. ప్రజలేమో అదే రాజ్యాంగాన్ని తలపై పెట్టుకునేలా చేశారు' అని మోడీపై రాహుల్ వ్యంగ్యోక్తులు విసిరారు. రిజర్వేషన్లపై తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారని కాంగ్రెస్ నేత వివరణ ఇచ్చారు. 'నేను మీకు స్పష్టంగా చెబుతున్నాను. నేను రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. మేము రిజర్వేషన్ల పరిమితిని పెంచుతాము. యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు ఇస్తాము' అని చెప్పారు. ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించే విషయంలో తీవ్రమైన సమస్య ఉన్నదని, తాము దానిని పరిష్కరిస్తామని తెలిపారు. 'ఇది మండల్ వర్సెస్ కమండల్ వ్యవహారంగా నేను భావించడం లేదు. కేవలం రిజర్వేషన్లు మాత్రమే సమస్యకు పరిష్కారం అనే ఆలోచనకు భిన్నమైన దానిని మేము చెబుతున్నాము. అసలు ఏం జరుగుతోంది అనే దానిపై సమగ్ర అవగాహన ఏర్పరచుకోవాలని మేము అనుకుంటున్నాము. ఆ తర్వాత లోపాలను సరిదిద్దేందుకు అనేక విధానాలు అమలు చేస్తాము. వాటిలో రిజర్వేషన్లు ఒకటి' అని రాహుల్ వివరించారు.

డిఫెన్స్ ఎక్స్‌పోకు వ్యతిరేకంగా నిరసనలు

సిడ్నీ : ఆస్ట్రేలియాలో డిఫెన్స్ ఎక్స్‌పోకు వ్యతిరేకంగా బుధవారం పాలస్తీనా మద్దతుదారులు చేపట్టిన నిరసనప్రదర్శనపై పోలీసులు విరుచుకుపడ్డారు. మెల్‌బోర్న్‌లో నిర్వహిస్తున్న ల్యాండ్ ఫోర్సెస్ (డిఫెన్స్ ఎక్స్‌పో) 2024 ప్రదర్శనను అడ్డుకోవాలంటూ స్టూడెంట్స్ ఫర్ పాలస్తీనా అండ్ డిసరప్ట్ వార్ గ్రూపులు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. విద్యార్థి సంఘాల పిలుపు మేరకు సుమారు 1200 మంది ఈ నిరసనలో పాల్గొన్నారు. పాలస్తీనా జెండాలు చేపట్టి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపడుతున్న మద్దతుదారులపై పోలీసులు స్పాంజ్ గ్రెనేడ్లు, ఫ్లాష్ బ్యాంగ్ పరికరాలు, స్ప్రేలను వినియోగించారు. 33 మందిని అరెస్ట్ చేశారు. 2000లో మెల్‌బోర్న్‌లో వరల్డ్‌ఎకనామిక్ ఫోరమ్‌కు అతిథ్యమిచ్చిన తర్వాత .. ఇదే అతిపెద్ద పోలీస్ ఆపరేషన్ అని ఆస్ట్రేలియా మీడియా ఓ ప్ర కటనలో తెలిపింది. శుక్రవారం వరకు జరిగే ఈ కార్యక్రమానికి 31 దేశాల నుండి సుమారు వెయ్యి సంస్థలు హాజరుకానున్నాయి. ఇది ఆస్ట్రేలియాలోనే అతిపెద్ద డిఫెన్స్ ఎక్స్‌పోగా తెలిపింది.

ఎన్‌ఆర్‌ఐలకు మోడీ షాక్

- చిన్న మొత్తాల మదుపుదారులపైనా ఆంక్షలు
- స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు ఊతం
- పిపిఎఫ్ పథకంలో కీలక మార్పులు
- అక్టోబర్ 1 నుండి అమలు

నిన్న మొన్నటి వరకూ ఎన్‌ఆర్‌ఐలపై అపరిమిత ప్రేమ కురిపించిన ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకో అకస్మాత్తుగా యూటర్న్ తీసుకున్నారు. అధిక వడ్డీని అందించే పీపీఎఫ్ ఖాతాలలో పెట్టుబడులు పెట్టకుండా వారిని నిరుత్సాహ పరిచారు. నూతన విధానం ద్వారా వారి పెట్టుబడులు అస్థిరమైన స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ వైపు మళ్లేలా చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఎన్‌ఆర్‌ఐలకే కాదు...చిన్న మొత్తాల మదుపరులకు కూడా అశనిపాతంలా మారింది. అక్టోబర్ 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే నూతన పీపీఎఫ్ విధానం ఎన్‌ఆర్‌ఐల పెట్టుబడులపై ఆంక్షలు విధిస్తోంది. ఇకపై వారు పీపీఎఫ్ ఖాతాలలో పెట్టుబడులు పెట్టినా రూపాయి కూడా వడ్డీ రాదు. చిన్నారుల భవిష్యత్తు కోసం మధ్య తరగతి ప్రజలు ప్రారంభిస్తున్న డీ ఫ్యాక్టో ఖాతాలకు సైతం ప్రభుత్వం మంగళం పాడబోతోంది.

న్యూఢిల్లీ : గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ జాతీయతావాదం ఆధారంగా ఓ విధమైన డయాస్పొరా దౌత్యాన్ని పాటిస్తోంది. డయాస్పొరాలు అంటే ఇతర దేశాలలో నివసిస్తున్న భారతీయులు. ఈ విధానం సహజంగానే భారత సంతతికి చెందిన విదేశీయులను (ఎన్‌ఆర్‌ఐలు) ఆకట్టుకుంటోంది. అయితే అనూహ్యమైన విషయమేమంటే తనను ఎంతో అమితంగా అభిమానించే ఎన్‌ఆర్‌ఐల ప్రయోజనాలను దెబ్బతీసేలా మోడీ నూతన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) విధానాన్ని తీసుకొచ్చారు. ఎన్‌ఆర్‌ఐలు ఇప్పటి వరకూ మన దేశంలో దీర్ఘకాలిక చిన్న మొత్తాల పథకాలలోనూ, పీపీఎఫ్ ఖాతాలలోనూ పెట్టుబడులు పెడుతున్నారు. పీపీఎఫ్‌లో పెట్టుబడి పెడితే 7.1 శాతం వార్షిక వడ్డీ రేటు లభిస్తుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానం కారణంగా వారు పీపీఎఫ్‌లో పెట్టుబడులకు స్వస్తి చెప్పి స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ వైపు మరలుతారు. అయితే వీటిలో పెట్టే పెట్టుబడులకు గ్యారంటీ ఉండదు. గ్యారంటీ రిటర్న్‌లను ఊహించడం కష్టం.

వడ్డీ రాని పెట్టుబడులు

కేంద్ర ప్రభుత్వం 1979 జనవరిలో దేశంలోని అన్ని ప్రధాన పోస్టాఫీసుల్లో పీపీఎఫ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే ఇందులో అధిక వడ్డీ రావడమే కాకుండా దానికి ఆదాయపన్ను మినహాయింపు కూడా ఉంటుంది. అందుకే ఈ పథకం బహుళ ప్రాచుర్యం పొందింది. అయితే మోడీ ప్రభుత్వం తాజాగా ఈ పథకం నిబంధనలను సవరించింది. దీని ప్రకారం 2024 అక్టోబర్ 1వ తేదీ నుండి ఎన్‌ఆర్‌ఐల పీపీఎఫ్ ఖాతాలకు ఒక్క రూపాయి కూడా వడ్డీ లభించదు. దీనికి సంబంధించి తపాలా శాఖకు చెందిన ఫైనాన్షియల్ సర్వీసుల విభాగం గత నెల 21న ఆదేశాలు జారీ చేసింది. ఇది కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉంటుంది. దానికి ఫిరాయింపుదారుడైన జ్యోతిరాదిత్య సింధియా అధిపతి.

మైనారిటీ తీరిన తర్వాతే...

పీపీఎఫ్ పథకం అందిస్తున్న గ్యారంటీ ఫిక్స్‌డ్ రిటర్న్‌ల నుండి స్టాక్ మార్కెట్లకు, మ్యూచువల్ ఫండ్స్‌కు ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడులను మళ్లించేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అర్థమవుతోంది. ఈక్విటీ వాటాలు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడితే వచ్చే ఆదాయం పీపీఎఫ్ ఖాతాలో పెట్టే పెట్టుబడుల కంటే అధికంగానే ఉంటుంది. అయితే ఈక్విటీ వాటాలు అనేవి కార్పొరేట్ లాభాలు, అస్థిరమైన స్టాక్ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. జాతీయ చిన్న మొత్తాల పొదుపు (ఎన్ఎస్ఎస్) పథకాలకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఖాతాలను నియంత్రించేందుకు ప్రభుత్వం పీపీఎఫ్ నిబంధనలను మార్చి పలు మార్గదర్శకాలను జారీ చేసింది. వీటి ప్రకారం మైనర్ పేరిట ఉన్న పీపీఎఫ్ ఖాతాలకు పోస్టాఫీసులోని ఇతర సాధారణ ఖాతాలకు వర్తించే వడ్డీయే లభిస్తుంది. అంటే నాలుగు శాతం వార్షిక వడ్డీ రేటు మాత్రమే అందుతుంది. మైనారిటీ తీరిన తర్వాత మాత్రమే కొత్తగా పీపీఎఫ్ ఖాతాలు ప్రారంభించి, తద్వారా అధిక వడ్డీ రేటు పొందవచ్చు. అంటే పీపీఎఫ్ ఖాతా ప్రారంభించాలంటే కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలి.

డీ ఫ్యాక్టో ఖాతాలకు మంగళం

తమ పిల్లల భవిష్యత్ ఆర్థిక అవసరాల కోసం అనేక మంది తల్లిదండ్రులు యాభై సంవత్సరాలుగా మైనర్ పేరిట డీ ఫ్యాక్టో ఖాతాలు తెరిచారు. నిర్ణీత జీతం కానీ, ఆదాయ వనరులు కానీ లేని అనేక మధ్య తరగతి కుటుంబాలు గతంలో డీ ఫ్యాక్టో పీపీఎఫ్ ఖాతాలలో డిపాజిట్లు చేశారు. భవిష్యత్తులో తలెత్తే ఆర్థిక అస్థిరతల నుండి తమ పిల్లలకు రక్షణ లభిస్తుందని వారు ఆశించారు. అయితే ఇది ఇక ఎంతో కాలం సాధ్యపడదు. అనేక పీపీఎఫ్ ఖాతాలను కలిగి ఉండడాన్ని నూతన నిబంధనలు నిషేధిస్తున్నాయి. ఎవరైనా రెండు ఖాతాలను మాత్రమే ఎంచుకోవచ్చు. ఒకటి ప్రైమరీ ఖాతా. ఇందులో లక్షన్నర రూపాయల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఇది పీపీఎఫ్ ఖాతాలో పెట్టుబడికి వార్షిక పరిమితి. రెండవది సెకండరీ ఖాతా. దీని నుండి ప్రైమరీ ఖాతాకు నగదు బదిలీ చేసుకోవచ్చు. పీపీఎఫ్ ఖాతాలపై ప్రస్తుతం ఇస్తున్న వడ్డీ రేటే ప్రైమరీ ఖాతాలకూ వర్తిస్తుంది. సెకండరీ ఖాతాలోని బ్యాలెన్స్ మొత్తానికి వడ్డీ రాదు. అదే వ్యక్తి పేరిట ఉన్న ఇతర పీపీఎఫ్ ఖాతాలకు కూడా అవి ప్రారంభించిన తేదీ నుండి వడ్డీ లభించదు.

ఎన్‌ఆర్‌ఐ ఖాతాలపై ఆంక్షలు

ఎన్‌ఆర్‌ఐలకు సంబంధించి పీపీఎఫ్ ఖాతాలలో పెట్టుబడుల విషయంలో గతంలో ఎలాంటి ఆంక్షలు ఉండేవి కావు. కొత్తగా పీపీఎఫ్ ఖాతాలు ప్రారంభించడం మాత్రం ఇకపై సాధ్యం కాదు. భారత పౌరులుగా ఉన్నంత వరకూ ఎన్‌ఆర్‌ఐలు తాము ప్రారంభించిన పీపీఎఫ్ ఖాతాలలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రస్తుతం అవకాశం ఉంది. ఎన్‌ఆర్‌ఐ హోదా పొందిన తర్వాత కూడా వారు ఖాతాలలో పెట్టుబడులు పెట్టవచ్చు. ఖాతాను ప్రారంభించిన పదిహేను సంవత్సరాల వరకూ వడ్డీ పొందవచ్చు. ఇప్పుడు మారిన నిబంధనల ప్రకారం అక్టోబర్ 1వ తేదీ నుండి పీపీఎఫ్ ఖాతాలపై ఎన్‌ఆర్‌ఐలకు వడ్డీ రాదు.

కారణం ఏమిటో ?

ప్రధానిగా మూడోసారి ఎన్నికైన నెలల వ్యవధిలోనే పీపీఎఫ్ ఖాతాలలో ఎన్‌ఆర్‌ఐ పెట్టుబడులపై మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. డయాస్పొరాలను ఆకర్షించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుండి అనేక సామాజిక-సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించింది. ప్రవాసి భారతీయ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. విదేశాలలో నివసిస్తున్న ఎన్‌ఆర్‌ఐలకు మరిన్ని ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డులు జారీ చేశారు. 2015 మేలో బ్రిటన్ దినపత్రిక ది గార్డియన్‌తో ముచ్చటించిన బీజేపీ సిద్ధాంతవేత్త రాం మాధవ్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సి ఉంది. 'దౌత్య రూపాలను మారుస్తున్నాం. విదేశాలలో భారత ప్రయోజనాలను బలోపేతం చేసేందుకు నూతన మార్గాలను పరిశీలిస్తున్నాము. ఎన్‌ఆర్‌ఐలు ఆయా దేశాలకు విధేయులైన పౌరులే అయినప్పటికీ మన గొంతుకను వినిపిస్తున్నారు. అమెరికాలో ఇజ్రాయిల్ ప్రయోజనాలను యూదులు ఏ విధంగా కాపాడుతున్నారో ఇదీ అలాంటిదే'...ఇవి రాం మాధవ్ చెప్పిన మాటలు. 2014లో ప్రధానిగా ఎన్నికైన తర్వాత నరేంద్ర మోడీ న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో పెద్ద సంఖ్యలో హాజరైన ఎన్‌ఆర్‌ఐలను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారిని పొగడ్తలతో ముంచెత్తారు. గత సంవత్సరం మేలో ఆస్ట్రేలియాలో పర్యటించినప్పుడు సిడ్నీలోని కుడోస్ బ్యాంక్ అరేనాలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. అప్పుడు ఆయనను ఎన్‌ఆర్‌ఐలు 'రాక్ స్టార్'గా అభివర్ణించారు. మూడోసారి ప్రధానిగా ఎన్నికైన తర్వాత అమెరికాలో పర్యటించినప్పుడు వాషింగ్టన్ డీసీలో ఉన్న రొనాల్డ్ రీగన్ సెంటర్‌లో మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో ఇండియన్-అమెరికన్ డయాస్పొరా నిర్వహించిన కీలక పాత్రను గుర్తు చేశారు. వీటన్నింటినీ చూస్తుంటే ప్రభుత్వ డయాస్పొరా దౌత్యంలో ఆకస్మికంగా వచ్చిన ఈ మార్పుకు కారణమేమిటో అంతుచిక్కడం లేదు.

కార్బన్‌ను తగ్గించడమే లక్ష్యం

- ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్‌లో నిపుణులు

హైదరాబాద్ : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 23వ ఎడిషన్ ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసిసిలో సెప్టెంబర్ 11, 12 తేదీలలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సంవత్సరం "శక్తి సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మార్పును వేగవంతం చేయడం" అనే థీమ్‌ను ఎంచుకుంది. బుధవారం జరిగిన సమావేశంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ ఇంధన సామర్థ్య విధానాలు, కార్యక్రమాలపై తన అభిప్రాయాలను తెలిపారు. సుస్థిర ఇంధన విధానాలను నడపడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. కర్బన ఉద్గార లక్ష్యాలను సాధించడంలో శక్తి సామర్థ్యాలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. ఈ సమ్మిట్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, ప్రధాన సంస్థల నుండి 2000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

అవివా నుంచి సిగ్నేచర్ ఇన్‌క్రీజింగ్ ఇన్‌కం ప్లాన్

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని అవివా లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా అవివా సిగ్నేచర్ ఇన్‌క్రీజింగ్ ఇన్‌కం ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు వెల్లడించింది. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, జీవిత బీమా సేవింగ్స్ ప్లాన్ అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. పదవీ విరమణ తర్వాత భద్రతను మెరుగుపర్చడానికి ఇది దోహదం చేస్తుందని తెలిపింది. ప్రతి 3వ సంవత్సరంలో ఆదాయంలో 15 శాతం పెంపుదలను అందిస్తోందని వెల్లడించింది. 100 ఏళ్ల వరకు సమగ్రమైన ఆర్థిక భద్రతను అందిస్తుందని ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినీత్ కపాహి తెలిపారు.

सूचना एवं प्रसारण मंत्रालय
MINISTRY OF INFORMATION AND BROADCASTING
सत्यमेव जयते

55th International Film Festival of India, Goa
20th - 28th November, 2024

55వ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా, గోవా

బెస్ట్ డెబ్యూట్ ఇండియన్ ఫిల్మ్ సెక్షన్, 2024 కోసం

ఎంట్రీల కోసం పిలుపు

అర్హతలు:

ఆ సినిమా డైరెక్టర్ యొక్క డెబ్యూ ఫిల్మ్ అయి ఉండాలి.

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) ద్వారా ఫిల్మ్ సర్టిఫికేషన్ లేదా 1 ఆగస్టు, 2023 మరియు 31 జూలై, 2024 మధ్య ప్రొడక్షన్ పూర్తిచేసి ఉండాలి.

అన్ని సినిమాలు తప్పనిసరిగా ఇంగ్లీస్ సబ్‌టైటిల్‌ను కలిగి ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 23 సెప్టెంబర్, 2024 సా.6 గంటల వరకు.

నిబంధనలు మరియు ఎంట్రీ ఫారాల కోసం దయచేసి సందర్శించండి: www.iffigoa.org

ఉత్తమ తొలి భారతీయ చలనచిత్ర విభాగం, 2024
నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
సమాచార & ప్రసార మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం
NFDC-FD కాంప్లెక్స్
1వ అంతస్తు, ఓల్డ్ బిల్డింగ్
24, డా.గోపాల్‌రావ్ దేశ్‌ముఖ్ మార్గ్,
ముంబై-400 026, మహారాష్ట్ర
ఫోన్: 022 2353 3275/2083 0471
ఇమెయిల్: bestdebut@nfdcindia.com

CBC 22201/11/0011/2425

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ కార్యాలయం : #76-8-10/1, ప్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/సర్వజనులకు)
(సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువసంతకందారు అయిన **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

1: దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) ఆర్ కె కట్ పీసెస్ అండ్ రెడీమేడ్స్, డో.నం.6-92, మసీదు వీధి, మంగళగిరి, గుంటూరు, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 2. తాటికొండ లక్ష్మి యమున, డో.నం.11-450/ఎమ్, ఎన్‌సిసి రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 3. తాటికొండ లక్ష్మణరావు, డో.నం.11-450/ఎమ్, ఎన్‌సిసి రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 4. తాటికొండ శ్రీనివాసరావు, డో.నం.11-450/ఎమ్, ఎన్‌సిసి రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్. 5. తాటికొండ అనురాధ, డో.నం.11-450/ఎమ్, ఎన్‌సిసి రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్.

లోన్ అకౌంట్ నం.: 8340684, పూర్తి బకాయి మొత్తాలు: 11-09-2024 నాటికి రూ.98,24,101/- (తొంభైఎనిమిది లక్షల ఇర్వైనాలుగు వేల ఒక వందా ఒక్క రూపాయలు మాత్రమే).

సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: ..... నిల్.

స్థిరాస్తుల వివరాలు: సెక్యూరిటీలు-1 షెడ్యూల్ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, మంగళగిరి మున్సిపల్‌లో ఉన్న డో.నం.11-450ఎమ్, మూల్యాంకనం నం.1023011219, ఆర్.ఎస్.నం.204/ఎ, మంగళగిరి మున్సిపల్ అందులో ఆర్‌సిసి భవనంతో సైట్ పరిధి 75.7 చ.గ.లు. లేదా 63.29 చ.మీ.లు. ఉన్న హద్దులు : ఉత్తరం : 2-అంశం ఆస్తి (తాటికొండ శ్రీనివాసరావు), దక్షిణం : చెరుకు మల్లయ్య ఆస్తి, తూర్పు : మున్సిపల్ రోడ్డు, పడమర : చిన్న వెంకటేశ్వర్లు ఆస్తి.

సెక్యూరిటీలు-2 షెడ్యూల్ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, మంగళగిరి మున్సిపల్‌లో ఉన్న డో.నం.11-450ఎమ్, మూల్యాంకనం నం.1023011219, ఆర్.ఎస్.నం.204/ఎ, 204/బి మరియు 205, మంగళగిరి మున్సిపల్ అందులో ఆర్.సి.సి. తో సైట్ పరిధి 75 చ.గ.లు. లేదా 62.7 చ.మీ.లు. ఉన్న హద్దులు : ఉత్తరం : తాటికొండ వరదయ్య ఆస్తి, దక్షిణం : 1- అంశం ఆస్తి (తాటికొండ లక్ష్మణరావు), తూర్పు : మున్సిపల్ రోడ్డు, పడమర : చిన్న వెంకటేశ్వర్లు ఆస్తి.

రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి చివరి తేది మరియు సమయం
Rs.68,26,126/-	Rs.6,82,613/-	Rs.1,00,000/-	28.09.2024 at 11 AM to 12 Noon	27.09.2024 up to 06:00 P.M.

టెండరు-కం-వేలం విక్రయ నియమాలు మరియు నిబంధనలు:

1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **www.vehicleduniya.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ యాప్ ద్వారా "ఆన్‌లైన్ [illegible]

[illegible]

9. సీల్ చేయబడిన టెండర్లు టెండర్-కమ్-ఆక్షన్ సేల్ యొక్క 28-09-2024న ఉ.10:30 గం.కు ఉద్దేశించిన బిడ్డర్ల సమక్షంలో తెరవబడతాయి. సాధారణంగా ఇది క్లోజ్డ్ టెండర్ల ద్వారా జరిగినప్పటికీ, అధీకృత అధికారి తన స్వంత విచక్షణతో, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్‌ని కోట్ చేయాలనుకునే ఆసక్తిగల బిడ్డర్‌ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చు. ఈవెంట్, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి విక్రయం ఇవ్వబడుతుంది. అయితే, విక్రయం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
10. విజయవంతమైన బిడ్డర్‌దారులు సేల్ మొత్తంలో 25% (చెల్లించిన ఇఎమ్‌డితో సహా) వెంటనే అదే రోజున లేదా అమ్మకం పూర్తయిన తర్వాత తదుపరి పని దినం కంటే ఎక్కువ చెల్లించాలి మరియు సేల్ ధృవీకరించబడిన తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన మొత్తం 75% చెల్లించాలి. విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది.
11. ఇక్కడ నిర్దేశించిన కాలపరిమితిలోపు హోల్‌సేల్ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది.
12. విజయవంతమైన కొనుగోలుదారు రవాణా కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు, అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైనవి చట్టం ప్రకారం వర్తించబడుతుంది.
13. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థ మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి.
14. అధీకృత అధికారికి టెండర్‌ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని వాయిదా వేయడానికి/వాయిదా చేయడానికి/రద్దు చేయడానికి మరియు విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు వాటికి కారణం ఇవ్వడానికి, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి పూర్తి హక్కు ఉంటుంది.

ప్రదేశం: మంగళగిరి, తేది: 11.09.2024 — సం/- అధీకృత అధికారి మెసర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) :1) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి - 522413. **2) శ్రీ సొంఠినేని వెంకటేశ్వరరావు** (మేనేజింగ్ పార్టనర్ & హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు** (పార్టనర్ & హామీదారు), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **4) శ్రీ సొంఠినేని నవీన్ చౌదరి** (పార్టనర్ & హామీదారు), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి** (పార్టనర్ & హామీదారు) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **6) శ్రీమతి గుడె రాజేశ్వరి** (పార్టనర్ & హామీదారు), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి- **7) శ్రీ యార్లగడ్డ అనిల్ కుమార్** (పార్టనర్ & హామీదారు), తండ్రి : దశరథరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **8) శ్రీమతి చింతలపూడి మంగమ్మ** (పార్టనర్ & హామీదారు) భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-03-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 10-06-2020** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-03-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి నెం. 1 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, అశ్విని థియేటర్ దగ్గర, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 520/బి1 వద్ద 1544.28 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 542/2008) **మొత్తం ఆస్తికి హద్దులు : ఐటమ్ నెం. 1 : 1344.72 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** క్రోసూరు వెంకట సుబ్బారావు గారి ఇంటి ఆస్తి- 117.6 అ॥, **దక్షిణం :** 103 అ॥ బజారు, **పడమర :** 2వ మరియు 3వ ఐటమ్ కి చెందిన ఆస్తులు, **ఉత్తరం :** 103 అ॥ బెల్లంకొండ డొంక. **ఐటమ్ నెం. 2 : 190.22 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన 107 అ॥ ఆస్తి, **దక్షిణం :** 16 అ॥ బజారు, **పడమర :** 107 అ॥ బజారు, **ఉత్తరం :** ఐటమ్ నెం. 3కి చెందిన 16 అ॥ ఆస్తి. **ఐటమ్ నెం. 3 : 9.33 చ॥గ॥ల ఖాళీ స్థలమునకు హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన 10.6 అ॥ ఆస్తి, **దక్షిణం :** ఐటమ్ నెం. 2కి చెందిన 16 అ॥ ఆస్తి, **పడమర :** హద్దులు లేవు. **ఉత్తరం :** 18 అ॥ బెల్లంకొండ డొంక

ఆస్తి నెం. 2 : శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, తండ్రి : పేరయ్య మరియు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు, తండ్రి : పేరయ్య గార్ల పేరిట పిడుగురాళ్ళ, గంగ మహల్ ఏరియా, పిడుగురాళ్ళ రెవిన్యూ గ్రామం, సర్వే నెం. 416/ఎ వద్ద 253.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (సేల్ డీడ్ నెం. 3083/2012) **మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు :** మున్సిపల్ బజారు, **దక్షిణం :** బెల్లంకొండ రమణమ్మ గారి ఇంటి ఆస్తి, **పడమర :** గంగ మహల్ ఆస్తి, **ఉత్తరం :** గవర్నమెంట్ బజారు.

తేది : 09-09-2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ దుట్టా స్పిన్నింగ్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : శ్రీ గొట్టిముక్కల రామకృష్ణ, 513/1, మగాళ్ళు గ్రామం, నందిగామ మండలం, కృష్ణా జిల్లా. **పార్టనర్స్ & హామీదారులు : 2) గొట్టిముక్కల రామకృష్ణ,** తండ్రి : హరిబాబు, ప్లాట్ నెం. 634, వసంతనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. **3) శ్రీమతి గొట్టిముక్కల లలిత,** భర్త : జి. రామకృష్ణ, ప్లాట్ నెం. 634, వసంతనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. **4) శ్రీ కె. వెంకట లీలకృష్ణ,** తండ్రి : వీరన్న, డి.నెం. 1-85, రామాలయం వీధి, పరిమల గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534166. **5) శ్రీ బందారు సాంబశివరావు,** తండ్రి : రాఘవయ్య, డి.నెం. 11-1-329/1(9), రామాటాకీస్ లైన్, మాచర్ల, పల్నాడు - 522426. **6) శ్రీ పోలంపల్లి రవికుమార్,** తండ్రి పెంటయ్య, ఫ్లాట్ నెం. 101, భార్గవ్ రెసిడెన్సీ, ఎలిండ్ సొసైటీ, హైదరాబాద్ - 500019. **హామీదారులు : 7) శ్రీ వి. రామమోహనరావు,** తండ్రి : లేటు వి. అప్పారావు, ఫ్లాట్ నెం. 102, ఆకృతి రెసిడెన్సీ, సీజి కాలనీ, సనత్‌నగర్, హైదరాబాద్ - 500018. **8) శ్రీమతి అజ్మీరా జ్యోతి,** భర్త : రాజు, డి.నెం. 3-94/1, కారంపూడి తండా, భూపతిపేట, గూడూరు మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ - 504001. **9) శ్రీ గొట్టిముక్కల కిషోర్ బాబు,** తండ్రి : హరిబాబు, ఫ్లాట్ నెం. 502, 5వ బ్లాక్, శ్రీల టవర్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072. **10) శ్రీ కొమ్మినేని రవి,** తండ్రి : సత్యనారాయణ, 7-19-160/20ఎ, లైన్ ఆఫ్ లక్ష్మీ వెంగమాంబ బార్ ప్రక్కన, శారద ఆర్చ్ సెంటర్ వసంతరాయపురం, గుంటూరు, ఎపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ దుట్టాస్ స్పిన్నింగ్ మిల్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-07-2018** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 22-10-2018** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-07-2018** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి నెం. 6 : కృష్ణా జిల్లా, నందిగామ మండలం, మగాళ్ళు గ్రామ పంచాయితీ లిమిట్స్, మగాళ్ళు గ్రామం, ఆర్.ఎస్.నెం. 513/1 వద్ద ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి. రామకృష్ణ గారి మెస్సర్స్ దుట్టాస్ స్పిన్నింగ్ మిల్స్ కి చెందిన ఫ్యాక్టరీ బిల్డింగ్‌లోని ప్లాంట్ మరియు మెషినరీ.

ఆస్తి నెం. 9 : శ్రీ కిలపర్తి వెంకట లీలాకృష్ణ గారి పేరిట ఎ.పి. పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, గంధం జోన్స్ స్కూల్ దగ్గర, రామచంద్రరావుపేట, డోర్ నెం. 11-30-16/1 వద్ద 329 చ॥గ॥లు (డీడ్ మరియు నికరంగా) 290.77 చ॥గ॥లు (ప్లాన్ ప్రకారం) విస్తీర్ణంలోని నివాస ఇంటి ఆస్తి, **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** ఆకుల నాగమణి గారి గోడ హద్దు, **పడమర :** కొప్పినీడి నాగేశ్వరరావు నుండి ఇతరులకు విక్రయించిన ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు. డాక్యుమెంట్ నెం. 530/2014, తేది : 18-06-2014, కోఆర్డినేట్స్ : అక్షాంశాలు, 16.80444ఎన్. రేఖాంశాలు : 81.524744ఇ.

ఆస్తి నెం. 12 : తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, కోదాడ టౌన్, నయానగర్, అనురాగ్ లేడీస్ హాస్టల్ రోడ్డు, టి.ఆర్.ఎస్. భవన్ ప్రక్కన, దగ్గరి డోర్ నెం. 3-113-1-ఎబి, ఆర్.ఎస్.నెం. 170 వద్ద 3339.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** కొండపల్లి మురళీధరరావు గారి భూమి, **దక్షిణం :** డొంక దారి (దారి), **పడమర :** మదగోని కాశయ్య గారి భూమి, **ఉత్తరం :** వాగు (కాలువ) డాక్యుమెంట్ నెం. 2848/2011, తేది : 21-03-2011, ఎస్.ఆర్.ఓ. కోదాడ, కో-ఆర్డినేట్స్ : 17.002185, 79.968561

తేది : 09-09-2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) 1) మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ మరియు హామీదారు శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు, సర్వే నెం. 665/1బి, 668/1, అద్దంకి - నార్కెట్‌పల్లి ఇంటర్‌స్టేట్ హైవే ప్రక్కనే, కామేపల్లి (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా.ఎపి. **2) శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు** (మేనేజింగ్ పార్టనర్) తండ్రి : పీరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు** (పార్టనర్), తండ్రి : పీరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **4) శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి** (పార్టనర్) తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి** (పార్టనర్) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా,ఎపి. **6) శ్రీమతి గుడె రాజేశ్వరి** (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **7) శ్రీమతి యార్లగడ్డ శ్రీదేవి** (పార్టనర్), భర్త : యార్లగడ్డ అనిల్‌కుమార్, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **8) శ్రీ రవి జితేంద్రదత్** (పార్టనర్) తండ్రి : రవి భగత్ దత్తు, డి.నెం. 11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఎపి. **9) శ్రీ రావి భగత్ దత్,** తండ్రి : ఆర్. హైమారావు, డి.నెం. 11-3-53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఎపి. **10) శ్రీ యార్లగడ్డ అనిల్‌కుమార్,** తండ్రి : దశరథరామయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **11) శ్రీమతి చింతలపూడి మంగమ్మ,** భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **12) మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్,** సర్వే నెం. 788/1, 817/1, 812-2, 816/1, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఎపి. **13) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్,** సర్వే నెం. 787, బిఎస్ఎల్ మైక్రోవేవ్ సిస్టమ్ ఎదురుగా, పిడుగురాళ్ళ, కారంపూడి రోడ్డు, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఎపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ మరియు మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021, 02-09-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 13-03-2022, 05-02-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021, 02-09-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి : ఆస్తి నెం. - 1 : శ్రీ రావి జితేంద్రదత్ గారి పేరిట గుంటూరు జిల్లా - 522201, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 27-14-12/1, డి.నెం. 501/1 వద్ద ప్లాట్ నెం. 44కి చెందిన 902.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 45కి చెందిన స్థలము - 103 అ॥, **దక్షిణం :** 80 అ॥ వెడల్పు రోడ్డు - 40 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 42, 43కి చెందిన స్థలము - 100 అ॥ **ఉత్తరం :** రావి ప్రవాస్‌దత్ మరియు భగత్‌దత్ మరియు ఇతరుల స్థలము - 80 అ॥.

ఆస్తి నెం. 2 : ఐటమ్ నెం. 1 : ఎ.పి., గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం. 665/1బి, డి.నెం. 665/1, & 668 వద్ద ఎకరా 2.85 సెంట్ల విస్తీర్ణంలోని రూరల్ ఇండస్ట్రియల్ భూమి మరియు [illegible]

[illegible]

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

కృష్ణా జిల్లా - 521245, కంకిపాడు మండలం, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, నెప్పల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సమీప డోర్ నెం. 2-21, అసిస్ట్ నెం. 112, డి.నెం. 2-87 వద్ద 512.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు అందలి గల ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్. **ఆస్తికి హద్దులు : తూర్పు :** దేవినేని చంద్రావతమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర :** కనకమేడల సీతారామయ్య మరియు ఇతరులకు చెందిన కాంపౌండ్ వాల్, **ఉత్తరం :** జిల్లా పరిషత్ రోడ్డు, **దక్షిణం :** షెడ్యూల్డ్ ఆస్తికి చెందిన జాయింట్ బజారు.

తేది : 09-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ శ్రీపాద ప్రింటర్స్, ప్రొప్రయిటర్ : **శ్రీమతి సుభాషిణి నందెపు,** భర్త : బెంజిమన్, డోర్ నెం. 16-25-7, బ్లాక్ నెం. 28, గాంధీనగర్, దుర్గావాణి వీధి, విజయవాడ - 520003. **2) శ్రీ నందెపు బెంజిమన్,** డోర్ నెం. 42-62-11, బ్లాక్ నెం. 9, ప్లాట్ నెం. 202, అజిత్‌సింగ్ నగర్, లూనా సెంటర్, విజయవాడ - 520015. **3) శ్రీమతి సుభాషిణి నందెపు,** డోర్ నెం. 42-62-11, బ్లాక్ నెం. 9, ప్లాట్ నెం. 202, అజిత్‌సింగ్ నగర్, లూనా సెంటర్, విజయవాడ - 520018.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ నందెపు బెంజిమన్ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 26-08-2018** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 01-11-2019** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 26-08-2018** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

విజయవాడ - 520015, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, అజిత్‌సింగ్ నగర్, లూనా సెంటర్, మున్సిపల్ వార్డు నెం. 21సి, డోర్ నెం. 42-62-11, బ్లాక్ నెం. 9, అసిస్మెంట్ నెం. 18737/9/4 (పాత), 134173 (కొత్త), ప్లాట్ నెం. 202, ఆర్.ఎస్.నెం. 17 వద్ద మొత్తం 133.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. (88.89 చ॥గ॥లు + 44.44 చ॥గ॥లు). **ప్లాట్‌కి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 205, **దక్షిణం :** ప్లాట్ నెం. 203, **పడమర :** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం :** పొట్లపాటి మార్తమ్మ గారి ఆస్తి.

తేది : 09-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వరద నియంత్రణలో సర్కారు విఫలం

- బ్యారేజీ వద్దకు వచ్చిన బోట్లు టిడిపి వారివే
- గుంటూరు జైలులో మాజీ ఎంపి నందిగం సురేష్‌కు జగన్ పరామర్శ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల నియంత్రణలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ వైఫల్యాల నుంచి బయటపడేందుకు వైసిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర కార్యాలయంపై దాడి కేసులో అరెస్టు అయిన మాజీ ఎంపి నందిగం సురేష్‌ను బుధవారం గుంటూరు జిల్లా జైలులో జగన్ ములాఖత్ అయ్యారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... విజయవాడ, గుంటూరులలో వరదల వల్ల 60 మంది మృతి చెందారని, ఇందుకు చంద్రబాబే కారణమని, ఆయనపై కేసు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. వాతావరణశాఖ ముందుగానే హెచ్చరికలు చేసినా పట్టించుకోలేదని, తన ఇల్లు మునిగిన తరువాత చంద్రబాబుకు వరద గుర్తుకు వచ్చిందన్నారు. టిడిపి నేతల బోట్లు వచ్చి బ్యారేజీకి ఢీకొడితే వైసిపి నేతలంటూ తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. టిడిపి ఎన్‌ఆర్‌ఐ కమిటీ అధ్యక్షుల కోమటి జయరాం తమ్ముడు కోమటి రామ్మోహనరావు, టిడిపి నాయకుడు ఉషాద్రికి 2019కి ముందే బోట్లను ఉపయోగించుకునేందుకు అనుమతి ఇచ్చారన్నారు. టిడిపి కార్యాలయంపై మూడేళ్ల క్రితం దాడి ఘటనపై అప్పట్లోనే తమ ప్రభుత్వం దర్యాప్తు చేసిందని, తాజాగా 41ఎ కింద నోటీసులు ఇచ్చి కేసు దర్యాప్తు ముగించిందన్నారు. తనను వ్యక్తిగతంగా అసభ్య పదాలతో దూషించిన టిడిపి నాయకుడు పట్టాభి వైఖరిని నిరసనగా తమ పార్టీ కార్యకర్తలు టిడిపి కార్యాలయం వద్ద ధర్నాకు వెళితే ఆ పార్టీ కార్యకర్తలు దాడి చేశారని, వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని విమర్శించారు.

15 వరకు అమెజాన్ వార్షికోత్సవ సేల్

బెంగళూరు : తమ 7వ వార్షిక సేల్‌ను ప్రారంభించామని అమెజాన్ బిజినెస్ తెలిపింది. సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఈ సేల్‌లో వినియోగదారులు 70 శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చని తెలిపింది. 30 రోజుల వడ్డీరహితమైన క్రెడిట్ ఆప్షన్‌తో పాటు రూ.9999 క్యాష్‌బాక్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది. స్మార్ట్ వాచీలు, హోమ్, కిచెన్ ఉపకరణాలు, ల్యాప్‌టాప్స్, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటి కెమేరాలు, స్మార్ట్ టివిలు తదితర ఉత్పత్తులపై రాయితీలు లభిస్తాయని అమెజాన్ బిజినెస్ డైరెక్టర్ సుచిత్ సుభాస్ తెలిపారు.

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SRVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RP No.316 of 2020 in OA No.74 of 2019
Bank of Baroda, Guntur Main Branch, Guntur
Versus
M/s Lakshmi Narasimha Traders & Others

To
(CDR 1) **M/s Lakshmi Narasimha Traders, Rep by Prop: Smt Nelakurthi Venkata Ratnam,** SC No.105091, C/o Rama Rao Cotton Ginning Mill, Behind Parameshwara Weigh Bridge, Etukuru Road, Guntur-522003
(CD 2) **Smt Nelakurthi Venkata Ratnam, W/o Nelakurthi Malakonda Rayudu,** D.No.24-19-96, Workers Colony, Nallacheruvu, Guntur Bazaar, Guntur-522003
(CD 3) **Sri Paladugu Nageswara Rao, S/o Pichaiah,** Flat No.203, Lily North Block, Brundavan Enclave, Etukuru Road, Guntur-522003

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/74/2019** an amount of **Rs.26,74,496.98 Ps (Rupees Twenty Six Lakhs Seventy Four Thousand Four Hundred Ninety Six and Paisa Ninety Eight Only)** along with pendentellite and future interest @ 13.55% **p.a.** with monthly rests w.e.f.29/05/2019 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **04/11/2024 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will be liable to pay :
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that maybe taken for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal on this date:08-07-2024)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) శ్రీమతి మేరీ అనిత అరుగుల, భర్త : శ్రీ శిరీష్ జాషువా ఈడ, ఎఫ్.నెం. జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, ఆల్ఫా టవర్స్, డి.నెం. 1-47/14, పోస్టాఫీస్ దగ్గర, రామాలయం వీధి, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా - 521180. **2) శ్రీ శిరీష్ జాషువా ఈడ,** తండ్రి : జాషువా, ఎఫ్.నెం. జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, ఆల్ఫా టవర్స్, డి.నెం. 1-47/14, పోస్టాఫీస్ దగ్గర, రామాలయం వీధి, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా - 521180. **3) శ్రీమతి మేరీ అనిత అరుగుల,** భర్త : శ్రీ శిరీష జాషువా ఈడ, డోర్ నెం. 31-38-172/14, రసాలమ్మ కాలనీ, రాజీవ్ నగర్, గాజువాక, దువ్వాడ, విశాఖపట్నం-530046. **4) శ్రీ శిరీష్ జాషువా ఈడ,** తండ్రి : జాషువా, డోర్ నెం. 31-38-172/14, రసాలమ్మ కాలనీ, రాజీవ్ నగర్, గాజువాక, దువ్వాడ, విశాఖపట్నం-530046. **5) శ్రీమతి మేరీ అనిత అరుగుల,** భర్త : శ్రీ శిరీష్ జాషువా ఈడ, 79000, ఓల్డ్ మాడిసన్ పీకే, 9002 మాడిసన్, అలబామ 35758, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా. **6) శ్రీ శిరీష్ జాషువా ఈడ,** తండ్రి : జాషువా, 79000, ఓల్డ్ మాడిసన్ పీకే, 9002 మాడిసన్, అలబామ 35758, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా. **7) శ్రీమతి మేరీ అనిత అరుగుల,** భర్త : శ్రీ శిరీష్ జాషువా ఈడ, 9-70, శాంతి సదన్, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533251. **8) శ్రీ శిరీష్ జాషువా ఈడ,** తండ్రి : జాషువా, 9-70, శాంతి సదన్, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్- 533251. **9) శ్రీ నల్లాడి మరియదాసు,** తండ్రి : ఆంజనేయులు, డోర్ నెం. 51-1-19, ఇ.ఎస్.ఐ. రోడ్డు, పోస్టాఫీస్ ఎదురు, గుణదల, విజయవాడ అర్బన్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 520004

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి మేరీ అనిత అరుగుల గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 17-11-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 03-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఎ : కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం మరియు పంచాయితీ, డోర్ నెం. 1-47/14, ఆర్.ఎస్.నెం. 503/1, వద్ద మొత్తం 675.388 చ॥గ॥లు (ఐటమ్ నెం. 1 : 371.388 చ॥గ॥లు + ఐటమ్ నెం. 2 : 304.00 చ॥గ॥లు) అందలి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా భూమి 20.976 చ॥గ॥లు భూమి. **హద్దులు : ఐటమ్ నెం. 1 : 371.388 చ॥గ॥లు : తూర్పు :** 2వ ఐటమ్ కి చెందిన ఆస్తి, **దక్షిణం :** రాజవీధి, **పడమర :** పుల్లగూర తిరుపతమ్మ గారి ఆస్తి, **ఉత్తరం :** పుల్లగూర లక్ష్మయ్య గారి ఆస్తి, **ఐటమ్ నెం. 2 : 304.00 చ॥గ॥లు : తూర్పు :** బుద్ధి ప్రకాశరావు మరియు పుల్లగూర నాగేశ్వరరావు గార్ల ఆస్తి, **దక్షిణం :** రాజవీధి, **పడమర :** 1వ ఐటమ్ కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** పుల్లగూర లక్ష్మయ్య గారి ఆస్తి,
షెడ్యూల్-బి : పైన తెలిపిన షెడ్యూల్-ఎ కి చెందిన ఆస్తి నందు నిర్మించిన 'ఆల్ఫా టవర్స్' నందు ఫ్లింత్ ఏరియా 950.00 చ॥గ॥లు కామన్ ఏరియాతో కలిపి మరియు బాల్కని మరియు పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు తో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1 మరియు దానికి చెందిన కామన్ యుటిలిటీస్ అయిన వాటర్, డ్రైనేజీ, పాసేజ్స్ మరియు మెట్లు. **హద్దులు : తూర్పు :** పార్కింగ్ ఏరియా, **దక్షిణం :** 20 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. జి-2.

తేది : 09-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నథింగ్ సర్వీస్ సెంటర్ నెట్‌వర్క్ విస్తరణ

న్యూఢిల్లీ : లండన్‌కు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ బ్రాండ్ నథింగ్ భారత్‌లో తన సర్వీసు సెంటర్ నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు ప్రకటించింది. తమ పెరుగుతున్న వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా ప్రస్తుత పండుగ సీజన్‌కు ముందు సర్వీసు సేవలను కూడా పెంచాలని యోచించామని పేర్కొంది. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో హైదరాబాద్, చెన్నైలలో రెండు కొత్త సెంటర్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. అదనంగా ఐదు మల్టీబ్రాండ్ సేవా కేంద్రాల్లోనూ తమ సర్వీసులను పొందవచ్చని పేర్కొంది. త్వరలోనే మరిన్ని రాబోతున్నాయని నథింగ్ ఇండియా మార్కెటింగ్ హెడ్ ప్రణయ్ రాయ్ తెలిపారు.

పెంపుడు జంతువుల ఫుడ్ కేటగిరిలోకి గ్రోవెల్ గ్రూపు

- కార్నివెల్ బ్రాండ్‌తో ప్రవేశం
- ఎనిమిది శాతం మార్కెట్ వాటాపై దృష్టి

ప్రజాశక్తి - హైదరాబాద్

ఆక్వాకల్చర్ ఫీడ్, సీఫుడ్ ప్రాసెసింగ్‌లోని గ్రోవెల్ గ్రూపు కొత్తగా కార్నివల్ బ్రాండ్ పేరుతో పెంపుడు జంతువుల అహారోత్పత్తుల రంగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో గ్రోవెల్ ప్రమోటర్ ఎంఎస్ఆర్ కార్తీక్, గ్రోవెల్ పెట్ న్యూట్రిషన్ బిజినెస్ హెడ్ జెఎస్ రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. తమ సంస్థ సహజమైన, సూపర్‌ఫుడ్ పదార్థాలతో కూడిన ప్రీమియం పెంపుడు జంతువుల ఆహారాన్ని అందిస్తుందన్నారు. "కార్నివెల్"ను ప్రారంభించడంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న పెంపుడు జంతువుల ఆహార రంగంలో వ్యూహాత్మకంగా విస్తరించనున్నామన్నారు. ప్రస్తుతం భారత్‌లో ఈ మార్కెట్ విలువ రూ.3,500 కోట్లుగా ఉందని.. 2028 కల్లా రూ.8,300 కోట్లకు చేరొచ్చని అంచనా వేశారు. కాగా 2030 నాటికి కనీసం 8 శాతం మార్కెట్ వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ తొలి ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని సింగరాయకొండలో ఏర్పాటు చేశామన్నారు. పెంపుడు జంతువులకు తాము ప్రత్యేకంగా శాఖహార ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు.

25లక్షల ఆరోగ్య బీమా.. మహిళలకు వడ్డీలేని రుణం

- జమ్ముకాశ్మీర్‌లో కాంగ్రెస్-ఎన్‌సి హామీ

శ్రీనగర్: జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ - నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) కూటమి తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపధ్యంలో ఓటర్లను ఆకట్టుకొనేందుకు పలు హామీలు గుప్పిస్తోంది. కాంగ్రెస్-ఎన్‌సి కూటమి అధికారంలోకి వస్తే జమ్ముకాశ్మీర్‌లో ప్రతి కుటుంబానికి రూ.25లక్షల వరకు ఆరోగ్యబీమా పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హామీ ఇచ్చారు. అనంత్‌నాగ్‌లో ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో కాశ్మీరీ పండితుల శరణార్థులకు పునరావాసం కల్పిస్తామన్న హామీని నెరవేరుస్తామన్నారు. కుటుంబ పెద్దగా ఉన్న మహిళకు నెలకు రూ.3వేలు చొప్పున ఇవ్వడంతో పాటు స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న మహిళలకు రూ.5లక్షల వరకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. లక్ష ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామన్న ఖర్గే.. కుటుంబంలోని ప్రతి సభ్యుడికీ 11 కిలోల చొప్పున రేషన్ బియ్యం ఇస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో బిజెపి విఫలమైందని ఖర్గే విమర్శించారు. బిజెపి చెప్పే మాటలకు, చేతలకు పొంతన ఉండదని అన్నారు. బిజెపి ఎంత ప్రయత్నించినా తమ కూటమిని బలహీనపర్చలేదన్నారు. కాశ్మీర్‌లో యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి హామీపై స్పందించిన ఖర్గే.. అది కేవలం బూటకపు హామీయేనన్నారు. దేశంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని.. కానీ పదేళ్లు గడిచినా అది కార్యరూపం దాల్చలేదని మండి పడ్డారు.

ఈ సమావేశంలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా, కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు. జమ్ముకాశ్మీర్‌లో సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

ప్రకటన నెం.83/2024
భారత ప్రభుత్వం
పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డ్ దిగువ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

జ్యూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (JCI)
లో
మేనేజింగ్ డైరెక్టర్

దరఖాస్తుదారులు దరఖాస్తును సమర్పించడానికి
చివరి తేదీ: **04 అక్టోబర్, 2024**న 15:00 గంటలలోపు

నోడల్ అధికారులు దరఖాస్తులను PESBకి ఫార్వార్డ్ చేయడానికి
చివరి తేదీ: **14 అక్టోబర్ 2024**న 15:00 గంటల లోపు

వివరాల కోసం వెబ్‌సైట్:
https://pesb.gov.in కి లాగిన్ అవ్వండి.

CBC 41122/12/0015/2425

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) శ్రీమతి నెలకుదిటి నిర్మల, భర్త : శంకరరావు, డోర్ నెం. 6-95, ఉమా శంకర్ నగర్, 1వ లైన్, కామయ్యతోపు, కానూరు, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. - 520007. **2) శ్రీ నెలకుదిటి శంకరరావు,** తండ్రి : తిరుమలయ్య, డోర్ నెం. 6-95, ఉమా శంకర్ నగర్, 1వ లైన్, కామయ్యతోపు, కానూరు, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. - 520007. **3) శ్రీమతి నెలకుదిటి నిర్మల,** భర్త : శంకరరావు, డోర్ నెం. 2-105, ఫ్లాట్ నెం. 505, ఎ-బ్లాక్, జెపి ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, అభినవ్ ఎన్‌క్లేవ్ వెనుక, బల్లెంవారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108. **4) శ్రీ నెలకుదిటి శంకరరావు,** తండ్రి : తిరుమలయ్య, డోర్ నెం. 2-105, ఫ్లాట్ నెం. 505, ఎ-బ్లాక్, జెపి ట్విన్స్ అపార్ట్‌మెంట్స్, అభినవ్ ఎన్‌క్లేవ్ వెనుక, బల్లెంవారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108. **5) శ్రీమతి నెలకుదిటి నిర్మల,** భర్త : శంకరరావు, డోర్ నెం. 54-16-3/8ఎ, సన్‌ఆర్చిడ్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 44, 4వ క్రాస్ రోడ్డు, రోడ్డు నెం. 3, లయోలా గార్డెన్స్, విజయవాడ, కృష్ణ - 520008. **6) శ్రీ నెలకుదిటి శంకరరావు,** తండ్రి : తిరుమలయ్య, డోర్ నెం. 54-16-3/8ఎ, సన్‌ఆర్చిడ్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 44, 4వ క్రాస్ రోడ్డు, రోడ్డు నెం. 3, లయోలా గార్డెన్స్, విజయవాడ, కృష్ణ - 520008.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి నెలకుదిటి నిర్మల గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 13-03-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఎ : విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 126/14 వద్ద మొత్తం 1573.87 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా భూమి 20.17 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** అభినవ ఎన్‌క్లేవ్ కి చెందిన ఆస్తి, **దక్షిణం :** శివకోటి వెంకట రమణ గారి ఆస్తి కొంత వరకు, పెరుగు వెంకటేశ్వరరావు గారికి చెందిన ఆస్తి కొంత వరకు మరియు ఉత్తరం మరియు పడమర వైపు త్రికోణపు ఆకారంలోని ఆస్తి, **పడమర :** దావులూరి సుదర్శనరావు మరియు ఇతరులకు చెందిన పాసేజ్, **ఉత్తరం :** తుమ్మల రాంబాబు గారి ఆస్తి.
షెడ్యూల్-బి : పైన తెలిపిన షెడ్యూల్-ఎ కి చెందిన ఆస్తి నందు నిర్మించిన 'జెపి ట్విన్స్ అపార్ట్‌మెంట్స్' నందు ఫ్లింత్ ఏరియా 925.00 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి మరియు బాల్కనీ మరియు పార్కింగ్ ఏరియా 22 చ॥అ॥లు తో బ్లాక్ -ఎ నందు ఫ్లాట్ నెం. 505కి చెందిన ఫ్లాట్ మరియు దానికి చెందిన కామన్ యుటిలిటీస్ అయిన వాటర్, డ్రైనేజీ, పాసేజ్స్ మరియు మెట్లు. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** లిఫ్ట్ మరియు శూన్యాకాశము, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 09-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SRVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RP No.320 of 2020 in OA No.575 of 2019
Bank of Baroda, Guntur Main Branch, Guntur
Versus
M/s Hyma Cotton Traders & another

To
(CD 1) **M/s Hyma Cotton Traders, Rep by its Prop: Sri Pamala Suprabhatah Reddy, S/o Rajagopala Reddy,** D.No.449-C, Pulladigunta Panchayath, Kornepadu Village, Vatticherukuru Mandal, Guntur District
(CD 2) **Smt Pamala Hymavathi, W/o Sri Pamala Suprabhata Reddy,** Flat No.204, Mayuri Nandana Apartments, Udhyoga Nagar, Gujjanagundla, Chandramouli Nagar, Guntur.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/575/2019** an amount of **Rs.12,60,148/- (Rupees Twelve Lakhs Sixty Thousand One Hundred Forty Eight Only)** along with pendentellite and future interest @ 12.90% **p.a.** with monthly rests w.e.f. 07/06/2019 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **16/12/2024 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid, you will be liable to pay :
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that maybe taken for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal on this date:15-06-2024)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా : 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవెన్యూ కాలనీ, వార్డు నెం.51, విద్యుత్ భవన్ ఎదురుగా, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు - 518 002. www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహా-రుణగ్రహీతలు మరియు హామీదారులు, హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్/లోన్‌ను పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద డిమాండ్‌నోటీసు పంపబడినదిఅయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం అందులోని విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహా-రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత / సహా-రుణగ్రహీత / హామీదారు పేరు / LAN /LAN మొత్తం	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	1) శ్రీ కొమెర వీరబ్రహ్మం తండ్రి కొమెర కోటేశ్వర రావు ....రుణగ్రహీత, 2) శ్రీమతి కొమెర రేణుక భర్త కొమెర వీరబ్రహ్మం .....సహ-రుణగ్రహీత. **ఇరువురి నివాసం :** ఇ.నెం. 3-172, విజయనగరం కాలని, మార్టూరు (గ్రా) & (మం) బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పిన్ కోడ్-523 301. LAN- AP/ONG/ONGL/A0000000159	05-07-2024	**27.07.2024 & 24.07.2024** నాటికి **రూ. 9,24,324/-** (రూపాయలు తొమ్మిది లక్షల ఇరవైనాలుగు వేల మూడువందల ఇరవై నాలుగు మాత్రమే)
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించిసెక్యూర్డు అసెట్ వివరణ : బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్.డి, మార్టూరు ఎస్.డి, మార్టూరు మండలం, మార్టూరు గ్రామం మరియు పంచాయితీ, మార్టూరు గ్రామం సర్వే నెం.758/1యు, డోర్ నెం : 3-172 దగ్గర, ఆస్తికి సరిహద్దులు: తూర్పు: కొమెర పెద్ద ఆంజనేయులు ఇల్లు, పడమర : సిమెంట్ బజార్, ఉత్తరం : కొమెర హనుమంత రావు ఇల్లు, దక్షిణం : సిమెంట్ బజార్. ఈ సరిహద్దులలోపు ఆర్‌సిసి బిల్డింగ్ నిర్మాణంలో 363 చ.గ.లు లేదా 303.468 చ.మీ.ల విస్తీర్ణం సైటు. రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం : 2926/2023, తేదీ : 19/06/2023 ఎస్‌ఆర్‌ఓ మార్టూరు.		

పై పేర్కొన్న రుణగ్రహీతలను సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60రోజుల్లోపు బాకీపడిన మొత్తాలను చెల్లించమని కోరుతున్నారు, విఫలం చెందితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది : 12.09.2024, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సరికొత్తగా పుట్టినరోజు

'నాన్నా వచ్చేవారం నా పుట్టిన రోజును డిఫరెంట్‌గా చేసుకోవాలనుకుంటున్నా' అన్నాడు ఆరో తరగతి చదువుతున్న ధీరజ్ వాళ్ళ నాన్నతో. సరే అలాగేరా.. అన్నాడు తండ్రి గంగాధర్. 'మరేంలేదు నాన్నా మొన్న నా ఫ్రెండ్ సుధీర్ తన పుట్టిన రోజునాడు మన పట్టణంలో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్లి పాత మేగజైన్స్, పండ్లు, బిస్కెట్లు, కొన్ని దుస్తులు తీసుకెళ్లి అక్కడి తాతలు, అవ్వలకి ఇచ్చాడు. వారెంతో సంబరపడ్డారట. అందుకే నా పుట్టినరోజును ఇంట్లో ఆర్భాటంగా కాకుండా వృద్ధాశ్రమం, అనాథాశ్రమంలో పెద్దలు, అనాథల సమక్షంలో జరుపుకోవాలను కుంటున్నాను' చిరునవ్వుతో చెప్పాడు ధీరజ్. 'అబ్బాయ్.. ఇది చాలామంచి ఆలోచన. వెరీగుడ్' అంటూ నీ ఇష్టప్రకారమే చేద్దామని గంగాధర్ చెప్పాడు. అనుకున్న పుట్టినతేదీ రోజు రానే వచ్చింది.

ధీరజ్‌ని మార్కెట్‌కు తీసుకెళ్లి తను కోరిన బిస్కెట్లు, తినుబండారాలు, చాక్లెట్లు, పెన్నులు, పుస్తకాలు వంటివి కొనుగోలు చేశాడు గంగాధర్. కథల పుస్తకాలు, పెన్నులు, రంగు పెన్సిళ్లు కొని ఇచ్చారు. తండ్రీకొడుకులిద్దరూ మొదట అనాథ ఆశ్రమానికి వెళ్లారు. అక్కడి పిల్లలకు కథల పుస్తకాలు, పెన్నులు, రంగు రంగుల పెన్సిళ్ళు, చాక్లెట్లు ఇచ్చారు. అక్కడి నిర్వాహకులు మొదటగా ధీరజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయించారు. ఆ తర్వాత ఒక్కొక్క పిల్లవాడికి బహుమతులు ఇస్తుండగా వారంతా ఎంచక్కా 'హ్యాపీ బర్త్ డే' అంటూ అభినందనలు తెలియజేశారు. అక్కడి పిల్లలంతా ధీరజ్‌ని ఎంతో ఆప్యాయంగా 'ఫ్రెండ్ ధీరజ్' అంటూ వరుసగా చేతులు కలిపారు. గంటకుపైగా అక్కడి స్నేహితులతో సరదాగా, ఉత్సాహంగా గడిపారు. అక్కడే ఇంకా మరికొందరు చిన్నపిల్లలు కూడా ఉన్నారు. అయితే అక్కడ వారి చేతుల్లో విరిగిన, రంగు వెలిసిన బొమ్మలు ఉన్నాయి. వాటితోనే పిల్లలు ఆడుకుంటున్నారు. ఇది గమనించిన గంగాధర్, ధీరజ్ మనస్సులో నిరుత్సాహం ఏర్పడింది. ఈ పిల్లలకు కూడా ఆడుకోవటానికి ఏదో కొన్ని వస్తువులపైనా సమకూర్చాలని భావించారు. ఆ తర్వాత వృద్ధాశ్రమానికి వెళ్లి అక్కడి అవ్వా తాతలకు రొట్టెలు, స్వీట్లు, అల్పాహారాన్ని పంచారు. నువ్వు చల్లంగా ఉండాలి బాబూ అంటూ వృద్ధులు దీవించారు. ఇంట్లో ఆడుకొని వదిలేసిన కొన్ని బొమ్మలు, అపార్టుమెంట్లలో తమకు తెలిసిన వారి వద్ద నిరుపయోగంగా ఉన్న కొన్ని ఆట వస్తువులను సేకరించి రెండురోజులు తర్వాత తీసుకెళ్లి అనాధాశ్రమంలో ఇవ్వగా పిల్లలు ఎంతో సంతోషించారు. బయటకు వచ్చేటప్పుడు కొడుకు ముఖంలో ఉన్న సంతోషాన్ని చూసిన తండ్రి చాలా సంబరపడిపోయారు.

–కంచనపల్లి వెంకట కృష్ణారావు,
హైదరాబాద్, చరవాణి : 93486 11445



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ

టి.ఎస్.ఎస్. ఆదిత్యవర్ధన్
4వ తరగతి
ఎంపిపి స్కూలు, తిరువలి

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వరదల సమయంలో ఈ ఆహారం మేలు

రాష్ట్రంలో చాలాచోట్ల వరదలు వచ్చాయి... దాదాపు అన్ని ప్రాంతాల్లో తరచూ వర్షాలు కురుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆహార పదార్థాలు అపరిశుభ్రతకు గురయ్యే అవకాశం ఎక్కువ. అందువల్ల జ్వరాలూ, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మామూలు రోజుల్లో మాదిరిగా ఈ కాలంలో సాధ్యమైనంత వరకూ పచ్చి కూరగాయ ముక్కలు నేరుగా తినటం మంచిది కాదు. తేలికగా జీర్ణమయ్యే చిలకడ దుంప, చేమదుంప, సొరకాయ, బీరకాయ వంటి కూరల్లో కారం తగ్గించి తింటే ఉపయోగకరం. ఉడికించిన శెనగలు, పల్లీలు, కార్న్ వంటి వాటిని చాట్, కట్‌లెట్లుగా కూడా తయారుచేసి పిల్లలకు పెట్టొచ్చు. సాయంత్రం టీ, కాఫీ వంటి అలవాటు ఉంటే దానిలో ఒక అల్లం ముక్క, ఒక యాలక వేసుకుంటే మంచిది. రోగ నిరోధక శక్తిని పెంచే కమల, బత్తాయి, జామ, రేగు, బొప్పాయి, ఆల్‌బకరా వంటి పండ్లు తినాలి. ప్రతిరోజూ విటమిన్ సి ఉండేలా రెండు రకాల పండ్లు తినాలి. షుగర్, మైదా, బేకరీ ఫుడ్, స్ట్రీట్‌ఫుడ్స్ వంటివి ఇమ్యూనిటీని తగ్గిస్తాయి. తేలికగా జీర్ణమయ్యే ఆహారాలైన కిచిడీ, రైస్ అండ్ దాల్, టమాటా రసం వంటివి ఎక్కువగా వినియోగించటం మేలు. పసుపు, అల్లం, వెల్లుల్లి వంటివి తినే పదార్థాల్లో ఎక్కువగా వాడాలి.

వంటింటి దినుసుల్లోనూ పోషకాలు

వంటింట్లో మనకు అందుబాటులో ఉంటే పదార్థాలు, దినుసులు, సరుకులను సరిగ్గా వినియోగించుకుంటే మన ఆరోగ్యాన్ని ఎంచక్కా కాపాడుకోవచ్చు. నిత్యం మనం వాడుకునే ఆహార పదార్థాలు, వాటి పోషక విలువలు గురించి తెలుసుకుంటే ఔరా! అనకుండా ఉండలేం.

అల్లం : నోటిలో చేరిన ప్రమాదకర బ్యాక్టీరియాలను సంహరించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తంలోని కొలెస్ట్రాల్ నియంత్రణలో మెరుగైన పాత్ర వహించేలా కాలేయాన్ని తయారుచేస్తుంది. కీళ్ల నొప్పుల నియంత్రణకు దోహదపడుతుంది. నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. రక్తనాళాలు గడ్డకట్టనీయకుండా చూస్తుంది.

పసుపు : వ్యాధి నిరోధక శక్తిని పెంచటంలో ఎంతో ఉపయోగపడుతుంది. శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయటమే కాకుండా కఫం, వాతం వంటి రోగాలను నయం చేసే గుణాలున్నాయి. ఆర్గానిక్ పసుపులో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలుంటాయి. పాలల్లో చిటికెడు పసుపు వేసుకుని తాగాలి. ఆర్గానిక్ పసుపును నెయ్యి లేదా గానుగ నుంచి తీసిన కొబ్బరినూనెలో కలిపి పరగడుపున తీసుకుంటే ఎంతో మేలు. చిటికెడు మిరియాలు లేదా ఉసిరిపొడి కూడా కలిపి తీసుకోవచ్చు. తద్వారా

ఇమ్యూనిటీ బూస్ట్‌గా అవుతుంది.

వాము : ఇది యాంటీ మైక్రోబయాల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీగా పనిచేస్తుంది. సాధారణ జలుబు, దగ్గు, గ్యాస్, ఉబ్బసం వంటి వాటి నిరోధానికి దోహదపడుతుంది. పెద్దవాళ్లయితే ఒకటి, రెండు స్పూన్ల వాము తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటిని తాగాలి. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన ప్లేమ్ బయటకు వచ్చి ఉపశమనాన్ని ఇస్తుంది. ఆవిరి పట్టేటప్పుడు వాము కూడా వేసి పట్టొచ్చు. దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే పిల్లలకు కూడా ఈ ఆవిరి పట్టించొచ్చు. తేనెలో వాము పొడిని కలిపి కూడా ఇవ్వొచ్చు. యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలతో పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయి.

ఆవాలు : జీర్ణ వ్యవస్థను వృద్ధి చేస్తాయి. పంటినొప్పి వంటి సమస్యలు ఉన్నప్పుడు గోరువెచ్చటి నీటిలో ఆవాలు వేసి కొంత సేపు తర్వాత ఆ నీటిని పుక్కిలిస్తే నొప్పి తగ్గుతుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఆవాల ముద్ద, కర్పూరం కలిపి నొప్పిగా ఉన్న చోట్ల రాస్తే తగ్గుతుంది. రక్తపోటు, కొవ్వును తగ్గించే గుణం కూడా ఉంది.

మెంతులు : ఇవి తినడానికి రుచికరంగా లేకపోయినా ఆరోగ్యానికి చాలా బాగా పనిచేస్తాయి. మజ్జిగలో ఒక స్పూన్ మెంతులు రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే పరగడుపున తాగితే ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ తగ్గుతుంది. పొట్ట ఉబ్బరం, మలబద్ధకం వంటివి ఉంటే కేవలం అర టీ స్పూన్ మెంతులను నానబెట్టుకుని తినొచ్చు. లేదా మెంతి పప్పు, చపాతీల రూపంలో తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. మధుమేహ నియంత్రణలో కూడా దోహదపడుతుంది.

ధనియాలు : ఇవి జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తాయి. ధనియాల కషాయం తాగితే మంచి నిద్ర వస్తుంది. మెత్తగా నూరి తల మీద పేస్టులా పెట్టుకుంటే తలనొప్పి, వేడి తగ్గుతాయి.

జీలకర్ర : జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. కడుపుబ్బరం, అజీర్తి వంటి వాటికి ఇది తింటే ఉపశమనం కలుగుతుంది. జీలకర్రలో నిమ్మరసం కలిపి ఉదయం, సాయంత్రం వేళల్లో తింటే తలతిరగటం, కడుపులో వేడి వంటి పైత్యరోగాలు తగ్గుతాయి.

పోషక విలువలున్న ఆహారమంటే...

వంటింట్లో ఉండే తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, మూలికల వరకూ అన్నింటిలో వివిధ రకాల పోషకాలు లభిస్తాయి. బియ్యం, గోధుమలు, జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, అరికెలు వంటి వాటిల్లో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. బఠాణీలు, మినుములు, పెసలు, కందులు, శనగలు, బొబ్బర్లు, ఉలవలు మొదలైనవి కండరాల పెరుగుదలకు, రోగ నిరోధకశక్తిని పెంపొందించటానికి దోహదపడతాయి.

ఈ జాగ్రత్తలు పాటించండి

- కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటినే తాగాలి
- ఆహార పదార్థాలపైన, తాగే నీటిపైన మూతలు ఉంచాలి
- ఆహారాన్ని వండటం, వడ్డించటానికి ముందు మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపర్చుకోవాలి
- కూరగాయలు, పండ్లు మంచినీటితో కడిగిన తర్వాతే వినియోగించాలి శుద్ధిచేసిన నీరు తాగటానికి, వండటానికి వినియోగించాలి
- అతిసార లక్షణాలుంటే ఇంటివద్ద లభించే ద్రవ పదార్థాలు తీసుకోవాలి. సమీపంలో ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కేంద్రాల వద్ద సూచనలు, వైద్యాన్ని పొందాలి.
- పాము, తేలు మొదలైన విష పురుగులు కుట్టినప్పుడు ఆలస్యం చేయకుండా డాక్టరు లేదా 108ని సంప్రదించాలి.

ఇవి చేయొద్దు

- వండిన ఆహారాన్ని నిల్వవుంచి మరుసటి రోజు తినరాదు
- బయట అంగళ్లలోని ఈగలు వాలిన ఆహార పదార్థాలను తినరాదు
- బహిరంగ మలవిసర్జన చేయరాదు
- కుళ్లిన పండ్లు, చెడిపోయిన మాంసం, చేపలు తినరాదు
- ఇంటిలోపల బయట, వారంపైబడి ఉన్న నీటి నిల్వలను తొలగించాలి
- కాల్వలలో చెత్తాచెదారాన్ని వేయరాదు.

–డాక్టర్ సుష్మ గుమ్మా
పిహెచ్‌డి హోలిస్టిక్ న్యూట్రీషన్ (యుఎస్)

'దేవర'తో 'సత్యం సుందరం' సై !

జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ నటించిన చిత్రం 'దేవర'. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. అదేరోజు తమిళ హీరో కార్తీ, అరవిందస్వామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సత్యం సుందరం' కూడా అదేరోజు విడుదలకు సిద్ధమైంది. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. కార్తీ, అరవింద్‌స్వామి, రాజ్‌కిరణ్, శ్రీదివ్య వంటి ప్రధాన తారాగణం నటించిన చిత్రం 'మెయ్యళగన్'. హీరో సూర్య, జ్యోతిక దంపతులు తమ సొంత నిర్మాణ సంస్థ 2 డి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఈ సినిమాను నిర్మించారు. ప్రేమ్‌కుమార్ దర్శకుడు. తెలుగులో ఈ సినిమాను 'సత్యం సుందరం' పేరుతో విడుదల చేస్తున్నారు. తంజావూరు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఇందులో కార్తీ పల్లెటూరి యువకుడిగా, అరవింద్ స్వామి నగరవాసిగా చూపించారు. వారిద్దరి మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా.

మలైకా అరోరా తండ్రి ఆత్మహత్య

బాలీవుడ్ నటి మలైకా అరోరా తండ్రి అనిల్ అరోరా ముంబైలోని తన నివాసంలో ఆరో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేపట్టారు. అనిల్ అరోరా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తనుండే ఇంట్లోనే ఆయన వైద్య సేవలు పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన భవనం మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మలైకా అరోరాకు 11 ఏళ్ల వయస్సు ఉన్నప్పుడే ఆమె తల్లిదండ్రులు విడాకులు తీసుకున్నారని సమాచారం. మలైకాకు ఒక సోదరి కూడా ఉంది. విడాకుల అనంతరం వారిద్దరూ తన తల్లి సోదరి అమృత వద్దే పెరిగారు. అనిల్ అరోరా మర్చంట్ నావీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు.

'విశ్వం' నుంచి ఫస్ట్ సాంగ్ రిలీజ్

హీరోగా గోపీచంద్, హీరోయిన్‌గా కావ్యథాపర్ కలిసి నటించిన చిత్రం 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన 'మొరాకన్ మగువా' అంటూ సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను మేకర్లు విడుదల చేశారు. దసరాకు విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద రజనీకాంత్ వేట్టైయాన్‌తో పోటీపడనుంది. అక్టోబర్ 11న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్లు ప్రకటించారు. జిషు సేన్ గుప్తా, నరేష్, సునీల్, ప్రగతి, కిక్ శ్యామ్, వెన్నెల కిశోర్ కీలకపాత్రలు పోషించారు.

'లబ్బర్ బంతు'లో గ్రామీణ యువకుడిగా నటించా : హరీష్ కళ్యాణ్

'లబ్బర్‌బంతు' సినిమాలో గ్రామీణ యువకుడిగా, క్రీడా నేపథ్యంలో నటించాలన్న రెండు కోర్కెలు ఒకేసారి తీరాయని హీరో హరీష్ కళ్యాణ్ చెప్పారు. కథా రచయిత తమిళరసన్ పచ్చముత్తు దర్శకుడిగా పరిచయమవుతూ రూపొందించిన చిత్రంలో హరీష్ కళ్యాణ్, అట్టకత్తి దినేష్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా హరీష్ కళ్యాణ్ మాట్లాడుతూ 'స్టోరీ వినగానే ఈ ప్రాజెక్టులోకి అడుగుపెట్టిన తొలి నటుడిని నేనే. ఇప్పటివరకూ నగరవాసిగానే నటించా. ఒక క్రీడా నేపథ్యం ఉన్న చిత్రం, గ్రామీణ యువకుడిగా నటించాలన్న కోరిక ఎప్పటి నుంచో ఉంది. ఈ కథలో ఈ రెండూ ఉన్నాయి. అందుకే మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పేశాను. కథ సాగే గ్రామం, అక్కడి ప్రజలు, క్రికెట్ పైత్యంతో వీధుల్లో తిరిగే ఒక యువకుడు, స్టోరీని దర్శకుడు నరేట్ చేసిన విధానం ఇలా ప్రతి అంశం ఎంతగానో ఆకట్టుకుంటుంది. క్రికెట్ నేపథ్యంలో ఈ స్క్రిప్టు కొనసాగినప్పటికీ దాని చుట్టూ తిరిగే ఇతర పాత్రలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. అందుకే క్రికెట్ నేపథ్యంలో గతంలో వచ్చిన చిత్రాలకు ఇది పూర్తి భిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుంది' అని వివరించారు.

ఓటీటీలోనూ 'సర్వైవర్' ట్రెండింగ్

రజత్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో రూపొందించిన చిత్రం 'సర్వైవర్'. ఎన్నో ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డులను అందుకుని చిత్రపరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్నారాయన. కేన్స్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ ట్రైలర్, బెస్ట్ యాక్షన్ ఫిల్మ్ అవార్డులను ఈ చిత్రం అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, జియో సినిమాలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రానికి రచయిత, దర్శకుడు, ఎడిటర్ కూడా రజత్ రజనీకాంతే.

రాజ్ కుమార్ పాల్ హ్యాట్రిక్

- ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో భారత్

హాంగ్జౌ(చైనా): ఆసియా హాకీ ఛాంపియన్‌ట్రోఫీలో భారత్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసుకొని సెమీస్‌కు చేరింది. బుధవారం మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో యువ స్ట్రయికర్ రాజ్‌కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్‌తో మెరిసాడు. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ చైనా వేదికగా జరుగుతున్న హీరో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. బుధవారం మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 8-1గోల్స్ తేడాతో ఘన విజయం సాధించి వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో చైనాను 3-0 తేడాతో మట్టికరిపించిన భారత్.. రెండో మ్యాచ్‌లో జపాన్‌ను 5-1 తేడాతో చిత్తు చేసింది. తాజాగా మలేసియాపై ఘన విజయంతో సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. ఆరు జట్ల మధ్య జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీలో టాప్-4లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. 16న సెమీస్, 17న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

రాజ్ కుమార్ హ్యాట్రిక్

మలేసియాతో మ్యాచ్‌లో రాజ్ కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్ సాధించాడు. 3, 25, 33వ నిమిషాల్లో రాజ్ కుమార్ గోల్స్ చేశాడు. భారత్ తరఫున రాజ్ కుమార్‌తో పాటు అరైజీత్ సింగ్ హుండల్ 6, 39 నిమిషంలో, జుగ్‌రాజ్ సింగ్ 7వ నిమిషంలో, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 22వ నిమిషంలో, ఉత్తమ్ సింగ్ 40వ నిమిషంలో గోల్స్ కొట్టారు. మలేసియా సాధించిన ఏకైక గోల్‌ను అకీ ముల్లా అనువర్ 34వ నిమిషంలో సాధించాడు. ఈ టోర్నీలో భారత్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో కొరియా, పాకిస్తాన్‌లతో తలపడనుంది. భారత్ 12న కొరియాతో, 14న పాకిస్తాన్‌తో తలపడనుంది.

మూడేళ్ల తర్వాత టాప్-5లోకి రోహిత్

ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. ఐసిసి బుధవారం వెల్లడించిన టెస్ట్ ర్యాంకింగ్స్ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ 751 రేటింగ్ పాయింట్లతో 5వ స్థానంలో నిలిచాడు. దీంతో సెప్టెంబర్ 2021 తర్వాత తొలిసారి రోహిత్ టాప్-5కు ఎగబాకాడు. ఇక విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ కూడా తమ తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. జైస్వాల్ 740పాయింట్లతో 6వ స్థానంలో, కోహ్లి 737పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచారు. ఇంగ్లండ్-శ్రీలంక జట్ల మధ్య టెస్ట్ సిరీస్ ముగియడంతో ఐసిసి ర్యాంకింగ్స్‌ను వెల్లడించింది. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే, శ్రీలంకతో జరిగిన మూడో, చివరి టెస్ట్‌లో రెండుసార్లు విఫలం కావడంతో రేటింగ్ తగ్గింది. రూట్ 922 పాయింట్ల నుంచి 899 పాయింట్లకు పడిపోయినా అగ్రస్థానంలోనే ఉన్నాడు. ఇక న్యూజిలాండ్ ఆటగాళ్లు కేన్ విలియమ్సన్(859), డారిల్ మిచేల్(768) పాయింట్లతో రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. స్టీవ్ స్మిత్(ఆస్ట్రేలియా) 757పాయింట్లతో 4వ స్థానంలో నిలువగా.. ఐదో స్థానంలో రోహిత్ ఉన్నాడు. టాప్ 10లో పాకిస్తాన్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్(720) తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

అనంతపురం వేదికగా నేటినుంచి దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ పోటీలు

అనంతపురం: దులీప్ ట్రోఫీ రెండోరౌండ్ పోటీలు జరగనున్నాయి. తొలి రౌండ్ మ్యాచుల్లో ఇండియా-డిపై ఇండియా-సి జట్టు విజయం సాధించింది. అనంతపురం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని ఇండియా-సి జట్టు నాలుగు వికెట్ల తేడాతో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని ఇండియా-డిపై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లు అనంతపురం, బెంగళూరు వేదికగా జరిగాయి. గురువారం నుంచి జరిగే రెండో లీగ్ రెండు మ్యాచ్‌లు అనంతపురం వేదికగానే జరగనున్నాయి. ఇండియా-ఎ, ఇండియా-డి జట్ల మధ్య జరిగే ఒక మ్యాచ్ అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్టేడియంలో, ఇండియా-సి, ఇండియా-బి జట్ల మధ్య జరిగే రెండో మ్యాచ్ ఎసిఎ ఎడిసిఎ గ్రౌండ్‌లో జరగనుంది. ఇండియా-ఎ జట్టుకు మయాంక్ అగర్వాల్, ఇండియా-డి జట్టుకు శ్రేయస్ అయ్యర్, ఇండియా-బి జట్టుకు అభిమన్యు ఈశ్వరన్, ఇండియా-సి జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టుకు భారత జట్టును బిసిసిఐ ప్రకటించడంతో కేఎల్ రాహుల్, రిషబ్ పంత్‌తోపాటు ఆకాశ్ దీప్, యశ్ దయాల్ దులీప్ ట్రోఫీలో ఆడడం లేదు.

ఆఫ్ఘన్, కివీస్ టెస్ట్ మూడోరోజు ఆట వర్షార్పణం

నోయిడా: న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ మూడోరోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయ్యింది. తొలి రెండు రోజుల ఆట వర్షం కారణంగా పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా.. బుధవారం జరగాల్సిన మూడో రోజు కూడా ఆట సజావుగా సాగలేదు. నోయిడాలో జరగాల్సిన ఈ మ్యాచ్‌ను రాత్రి వర్షం కురవడంతో మూడోరోజు ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మైదానంలోని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల.. గ్రేటర్ నోయిడా మైదానంలో తడి ఆరడం ఆలస్యమైనట్లు సమాచారం. ఈ నెల 9 నుంచి 13 మధ్య నోయిడాలోని షాహీద్ విజయ్ సింగ్ పతీక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా ఈ టెస్టు జరగాల్సి ఉంది. మైదానంలో సరిపోని కవర్లు లేకపోవడంతో.. గ్రౌండ్‌ను కప్పేందుకు కనీసం కవర్లు కూడా లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. అరుణ్ జైట్లీ స్టేడియం నుంచి క్యూరేటర్‌ను తీసుకొచ్చినా.. ఏ ఫలితం దక్కలేదు. దీంతో తొలి రెండు రోజులు ఒక్క బంతి పడకుండానే ఆట రద్దు అయ్యింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68